
రష్యా విప్లవం
భారత స్వాతంత్ర్య సంగ్రామం
రూ.॥160/- పేజీలు:195



నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★


వామపక్షాలు ఒక్కటవ్వాలి బిజెపి రాష్ట్రాల్లో గిరిజనులకు రక్షణ ఏదీ?

37 విమానాశ్రయాలలో ఇమ్మిగ్రేషన్ కేంద్రాల నియామకం 05


సంపుటి 28, సంచిక: 75 | గురువారం | 4-09-2025 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 వెల రూ. 5.00


# ఇందిరమ్మ ఇళ్లులేని ఊరేలేదు





- ఏటా ప్రభుత్వం రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేస్తోంది
- పేదల సొంతింటి కల నెరవేరుతోంది
- రూ.లక్ష కోట్లు దోచుకున్న కెసిఆర్ పేదలను విస్మరించారు
- బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పండుగ వాతావరణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం/చంద్రుగొండ

'ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. ఇందిరమ్మ గృహ ప్రవేశాలతో పేదల ఆత్మగౌరవ పండుగ జరిగింది' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లులేని ఊరేలేదని, ప్రతీ ఏటా ప్రభుత్వం రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేస్తోందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తే కొత్తగూడెం నియోజకవర్గానికి మాత్రం అదనంగా మరో వెయ్యి ఇళ్లను స్థానిక ఎమ్మెల్యే తీసుకున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన ఈ జిల్లా చాలా చైతన్యవంతమైందని, అందుకే ఈ జిల్లాలోనే అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల పరిధిలోని బెండాలపాడు గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు పండుగ వాతావరణంలో జరగగా ఈ సందర్భంగా సిఎం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ఆవిష్కరించి గిరిజనుల ఇందిరమ్మ ఇళ్ల రిబ్బన్ కత్తిరించి గ్రహంలోనికి ప్రవేశించారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ తదితరులతో పాటు నేలపై కూర్చుని ఓ ఇంట్లోని బాలునికి మిఠాయి తినిపించిన ఆయన అల్పాహారాన్ని స్వీకరించారు. అనంతరం దామరచర్లలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తరువాయి 2లో



# బిఆర్ఎస్ చెత్తపార్టీ

- ఆ నాయకుల వెనుక నేనెందుకుంటా
- కెసిఆర్ దోచుకున్న సొమ్ములో వాటా కోసం కుటుంబ సభ్యులు గొడవ

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్

'బిఆర్ఎస్ చెత్త పార్టీ. ఆ పార్టీ నేతలు చెత్తగాళ్లని గుర్తించి తెలంగాణ ప్రజలు ఛీ కొట్టినా ఇంకా బుద్ధి రాలేదు. అలాంటి నేతల వెనుక నేనున్నానని అంటున్నారు. ఈ చెత్తగాళ్ళ వెనుక నేనెందుకు ఉంటాను' అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణలో కెసిఆర్ దోచుకున్న సొమ్ములో వాటా కోసం కుటుంబ సభ్యులు గొడవ పడుతున్నారని, వీరందరూ కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారని విమర్శించారు. దోచుకున్న సొమ్ములో వాటాలు కుదరక రోడ్డుపై పడ్డారని, తరువాయి 2లో



## సిబిఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు?

ప్రజాపక్షం/హైదరాబాద్

సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐకి అప్పగించే ఆలోచనలో ప్రభుత్వం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు న్యాయ నిపుణుల అభిప్రాయలు తీసుకునే పనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారని తెలిసింది.ఫోన్ ట్యాపింగ్ కేసును విచారిస్తున్న సిట్ అధికారుల దర్యాప్తుపై తనకు నమ్మకం లేదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గతంలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును సిబిఐకి అప్పగించాలని బండి సంజయ్‌తో పాటు బిఆర్ఎస్ నేతలు మాజీ ఐపిఎస్ అధికారి ప్రవీణ్‌కుమార్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పలుమార్లు డిమాండ్ చేశారు. వీటన్నిటి పరిణాలను నేపథ్యంలో కేసును సిబిఐకి అప్పగించాలనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కాళేశ్వరం కుంభకోణంపై విచారణ జరపాలంటూ తెలంగాణ ప్రభుత్వం సిబిఐకి లేఖ రాసిన విషయం తెలిసిందే. త్వరలో ఫోన్ ట్యాపింగ్‌పై కూడా సిబిఐకి లేఖ రాసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది.



పిఎం ధన్–ధాన్య కృషి యోజనలో

# ఆ 6 జిల్లాలు చేర్చండి

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌కు రాష్ట్ర మంత్రి తుమ్మల విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన ప్రధాన మంత్రి ధన్–ధాన్యకృషి యోజన(పిఎండిడివకెవై)లో జాబితాలో రాష్ట్రంలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను చేర్చాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసి రాష్ట్ర రైతుల సమస్యలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం రూ.24 వేల కోట్ల వార్షిక వ్యయంతో, 6ఏళ్ల పాటు అమలు చేయబోతున్న ప్రధాన్ మంత్రి ధన్‌ధాన్య కృషి యోజనలో 36 కేంద్ర పథకాల సమన్వయంతో పాటు రాష్ట్ర పథకాలతో అనుసంధానం అవుతూ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని వినియోగించుకోవడం ద్వారా తక్కువ పనితీరు చూపుతున్న జిల్లాలకు విస్తృతంగా లాభం చేకూరుస్తుందని ప్రశంసించారు. ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యీకరణ, నీటిపారుదల, నిల్వ, విలువవృద్ధి వంటి అంశాల్లో ఇది ఒక చారిత్రాత్మక పథకమని మంత్రి పేర్కొన్నారు.

**ఆయిల్ పామ్ రైతుల రక్షణ – దిగుమతి సుంకం పునరుద్ధరణ**

నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ పామ్ ( ఎన్‌ఎంఇఒపి) అమలు క్రమంలో తరువాయి 2లో

ఉత్తర భారత వరద ముంపును

## జాతీయ విపత్తుగా ప్రకటించాలి

పంజాబ్‌కు ప్రత్యేక వరద ప్యాకేజీ ఇవ్వాలి : సిపిఐ, సిపిఐ (ఎంఎల్) డిమాండ్

**న్యూఢిల్లీ:** ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు, వరదలతో జమ్మూకశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాలు ముంపునకు గురయ్యాయి. దీంతో ఉత్తరాది పరిస్థితిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిపిఐ, సిపిఐ(ఎంఎల్) బుధవారం వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశాయి. నాలుగు దశాబ్దాల్లో చూడని విధంగా పంజాబ్ రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తడంపై ఆందోళన వ్యక్తం చేశాయి. తక్షణమే ఆ రాష్ట్రాన్ని ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాయి. సమగ్ర వరద సహాయ ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశాయి. రాష్ట్రంలో 40కుపైగా మరణాలు సంభవించాయని, 1400 గ్రామాలు నీట మునిగాయని, 1.5 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని, పశువులు చనిపోయాయని, ఇళ్లు ధ్వంసమయ్యాయని, కీలక మౌలిక వసతులు దెబ్బ తిని లక్షలాది మంది ఇబ్బంది పడుతున్నారని తరువాయి 12లో



## కాళేశ్వరం అతిపెద్ద స్కాం

ప్రాజెక్టులో అవినీతి జరిగిందని కవిత కూడా ఒప్పుకున్నారు

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

ప్రజాపక్షం/కరీంనగర్

ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టాక బుధవారం మొదటి సారి కరీంనగర్‌కు వచ్చిన రామచంద్ర రావుకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కరీంనగర్ లో నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పోలింగ్ బూత్ అధ్యక్షకార్యదర్శుల సమావేశంలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని కెసిఆర్ కూతురు కవిత కూడా అంగీకరించిందన్నారు. కాళేశ్వరం తరువాయి 2లో

## కెసిఆర్ విడిచిన బాణం కవిత

టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్



కవిత కెసిఆర్ విడిచిన బాణం అనే సందేహం కలుగుతుందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కవిత కొన్ని కఠోర సత్యాలు అబద్ధాలు మాట్లాడారని అన్నారు. ప్రజలని మభ్యపెట్టేందుకు కెసిఆర్ కుటుంబంలో కొత్త నాటకం ప్రారంభమైందన్నారు. కవిత రాజీనామా చేయడం శుభ పరిణామం గా భావిస్తాం అని తెలిపారు. కవిత భాగస్వామ్యం లేకుండా అవినీతి జరిగిందా అని ఎద్దేవా చేశారు. కవిత రాజీనామా ఐదేళ్ల ముందు చేసుంటే ప్రజలు తరువాయి 2లో

హరీశ్‌రావు, సంతోష్‌తో

## నాన్నా.. జాగ్రత్త



మాజీ సిఎం కెసిఆర్‌కు కల్వకుంట్ల కవిత హెచ్చరిక

బిఆర్ఎస్‌లో కొందరు నాపై కక్షగట్టారంటూ ఆవేదన

ఆరడుగుల బుల్లెట్ గాయపరిచిందని మీడియా సమావేశంలో హరీశ్‌రావుపై ఆరోపణలు

బిఆర్ఎస్‌కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా

ప్రజాపక్షం/హైదరాబాద్

''మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపి సంతోష్‌రావులతో జాగ్రత్త నాన్నా... నీ బిడ్డగా చెబుతున్నాను'' అంటూ తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర రావుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బిఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేయడంపై హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె స్పందించారు. పార్టీ లోని కొందరు తనపై కక్ష గట్టారని, పార్టీ కోసం తను చేసిన సేవలను నాయకత్వం పునరాలోంచించాలని, తను మాట్లాడుతున్నది పార్టీకి వ్యతిరేకంగా కాదన్నారు. 'సామాజిక తెలంగాణ కోసం కట్టుబడి ఉన్నా.. అది తప్పా..? నేను ఏం తప్పుగా మాట్లాడాను.. సామాజిక తెలంగాణ అంటే బిఆర్ఎస్ వ్యతిరేకం ఎలా అవుతుంది..' అని కవిత ప్రశ్నించారు. నా ప్రాణం పోయినా కెసిఆర్‌కు అన్యాయం జరగనివ్వను అంటూ కవిత భావోద్వేగానికి గురయ్యారు. ఎన్నో జన్మల పుణ్యముంటే కెసిఆర్‌కు కూతురిగా పుట్టానని, ఆయనను, పార్టీని నేనెందుకు ఇబ్బంది పెట్టాలనుకుంటానని కవిత ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా లేకున్నా, తాను ఒకేలా ఉన్నానని, అధికారంలో ఉన్నా తరువాయి 2లో

## తక్షణమే ప్రత్యేక ప్యాకేజీ

కేంద్రానికి రాహుల్‌గాంధీ డిమాండ్



**న్యూఢిల్లీ :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున వరదలు పోటెత్తడం, కొండచరియలు విరిగిపడడంతో విధ్వంసం జరిగింది. ఈ నేపథ్యంలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బుధవారం ప్రధాని నరేంద్ర మోదీని పంజాబ్, జమ్ము కశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లకు ప్రత్యేక సహాయ ప్యాకేజీని వెంటనే ప్రకటించాలని డిమాడ్ చేశారు. సహాయ, పునరావాస కార్యకలాపాలను వేగవంతం చేయాలని కోరారు. వరదలు పంజాబ్‌లో భారీ విధ్వంసం సృష్టించాయని, జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందన్నారు. ఇటువంటి క్లిష్ట సమయాల్లో ప్రధాని శ్రద్ధ వహించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ తక్షణ సహాయం చాలా అవసరమన్నారు. వేలాది కుటుంబాలు తమ ఇళ్ళు, ప్రాణాలను, ప్రియమైన వారిని కాపాడుకోవడానికి పోరాడుతున్నాయని తరువాయి 2లో

జిఎస్‌టి కొత్త స్లాబ్ రేట్లు

# 22 నుంచి అమలులోకి

- 5, 18 శాతం రెండు స్లాబులే కొనసాగింపు
- జిఎస్‌టి కౌన్సిల్ ఆమోదం
- అన్నిరకాల వ్యక్తిగత బీమాకు మినహాయింపు
- ఎరువులుసహా నిత్యావసర వస్తులపై 5 శాతం జిఎస్‌టి
- హానికరమైన,విలాస వస్తువులపై 40 శాతం వసూలు

**న్యూఢిల్లీ:** వస్తుసేవలపన్నుల్లో రెండు అంచెల విధానానికి జిఎస్‌టి కౌన్సిల్ 56వ సమావేశం ఆమోదం తెలియజేసింది. ఈ మేరకు వస్తుసేవలను 5 శాతం, 18 శాతంగా మాత్రమే విభజించి పన్నులు వసూలు చేస్తారు. పాత విధానంలో ఉన్న 12 శాతం, 28 శాతం శ్లాబులు రద్దవుతాయి. ఈనెల 22 వ తేదీ నుండి ఈ రెండంచెల విధానం అమలులోకి వస్తుంది. ఎరువులు, వ్యవసాయ పరికరాలపై ఇకమీదట తరువాయి 12లో



## అధిక టారిఫ్‌లతో భారత్ మమ్మల్ని చంపుతోంది

- ప్రపంచంలో మనుషులకంటే సుంకాలే నయం!
- ట్రంప్ విమర్శలదాడి



**న్యూఢిల్లీ/వాషింగ్టన్:** అధిక టారిఫ్‌లు వసూలు చేయడం ద్వారా అమెరికాను భారత్ చంపుకు తింటోందని, తాము మాత్రం ఇప్పటివరకూ తెలివి తక్కువవాళ్ళలాగా ఉండిపోయి వారి నుంచి ఎక్కువ సుంకాలు వసూలు చేయలేదని డోనాల్డ్ ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు. వాణిజ్యం, సుంకాలపై భారత్‌కు ఇటీవల ట్రంప్ పాలనా యంత్రాంగంతో ఉద్రిక్తతలు పెరిగాయి. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వెళ్ళగానే ట్రంప్ సహా వివిధ స్థాయిలో మంత్రులు, ఉన్నతాధికారులు ఈ విషయంలో భారత్‌పై ఆరోపణలు ఉద్ధృతం చేశారు. తాజాగా తరువాయి 12లో



అధునాతన ఆయుధాలతో చైనా పరేడ్ 02



ఉత్తరాదిపై వరుణుడి కన్నెర్ర! 05


చలో చండీఘడ్
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)
25వ కాంగ్రెస్
21–25 సెప్టెంబర్, 2025
చండీఘడ్ (పంజాబ్)


(సిపిఐ ప్రధాన కార్యదర్శులు – 6వ పేజీలో)



# ప్రపంచం
WORLD NEWS

## పాకిస్థాన్‌లో బాంబుదాడులు
### మూడుచోట్ల 25 మంది మృతి

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లో బుధవారం మూడుచోట్ల బాంబుదాడులు జరిగాయి. ఈ దాడుల్లో మొత్తం 25 మంది మరణించారు. నైరుతీపాకిస్థాన్ బలూచిస్థాన్ రాష్ట్రం క్వెట్టా నగరంలో బలూచిస్థాన్ నేషనల్ రాజకీయపార్టీ చేస్తున్న ర్యాలీపై ఆత్మాహుతి బాంబుదాడి జరిగింది. ఈ దాడిలో 14 మంది మరణించారు. స్టేడియం సమీపంలో ఉన్న ఒక పార్కింగ్ ప్రదేశం వద్ద జరిగిన ఈ దాడుల్లో అనేకమంది గాయపడ్డారు.అదేవిధంగా ఇరాన్‌తో ఉన్న సరిహద్దులవద్ద బలూచిస్థాన్‌లో జరిగిన మరో బాంబుదాడిలో ఐదురుగురు సైనికులు మరణించారు. గడచిన 11 సంవత్సరాలుగా చైనా నిర్మిస్తున్న బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టుద్వారా అన్ని ప్రయోజనాలు బయటవారికే సమకూరుతున్నాయని బలూచిస్థాన్ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.

## కెసిఆర్ విడిచిన బాణం కవిత
(మొదటి పేజీ తరువాయి)

అంగీకరించేవారని అన్నారు. వాటాల పంపకాల్లో తేడా వల్లనే కవిత కొట్లాట ప్రారంభమైందన్నారు. సంతోష్ రావు, హరీష్ రావు వెనక ఉండాల్సిన ఖర్మ మాకేంటి? అని ప్రశ్నించారు. దోచుకొని దాచుకొని నీతి వ్యాఖ్యలు కవిత మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సిఎం రేవంత్ పై అభాండాలు వేయడం సబబు కాదన్నారు.

**బంగారం కొన్నారు–వి.హన్మంత్‌రావు:** కాళేశ్వరం ప్రాజెక్టు సొమ్ముతో బంగారం కొన్నారని కవిత అంటున్నారని మాజీ ఎంపి వి.హన్మంతరావు అన్నారు. బంగారం ఎక్కడ ఉందో కవిత చెప్పితే, దానిపై కూడా సిబిఐ విచారణ చేయమని సిఎం రేవంత్ రెడ్డిని అడుగుతా అని అన్నారు. వాళ్ళ కుటుంబ పంచాయితీకి సిఎం రేవంత్ రెడ్డికి ఏంటి సంబంధం అని ప్రశ్నించారు.

## ప్రత్యేక ప్యాకేజీ
(మొదటి పేజీ తరువాయి)

బుధవారం రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ రాష్ట్రాలకు, ముఖ్యంగా రైతులకు ప్రత్యేక సహాయ ప్యాకేజీని వెంటనే ప్రకటించాలని రాహుల్‌గాంధీ మోదీకి విజ్ఞప్తి చేశారు. వరద ప్రభావిత రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీ కోసం తన డిమాండ్‌ను పునరుద్ఘాటిస్తూ ఆయన ఒక వీడియో ప్రకటనను కూడా విడుదల చేశారు. 'ప్రజలు తమ కుటుంబాలను కాపాడుకోవడానికి కష్టపడటం బాధాకరం. మోదీ జీ, ప్రజలను రక్షించడం ప్రభుత్వ బాధ్యత. ఈ ప్రజల రక్షణ కోసం వెంటనే ప్రత్యేక సహాయ ప్యాకేజీని సిద్ధం చేయండి' అని గాంధీ తన వీడియో సందేశంలో అన్నారు. గత కొన్ని వారాలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ఉత్తర భారతదేశాన్ని దుఃఖాన్ని నింపాయి. వరుస మేఘా విస్ఫోటనాలు, వరదలతో అతలాకుతలం అయ్యాయి. ఇప్పుడిక నదులు పలు ప్రాంతాలను ముంచెత్తాయి. రైలు, రోడ్డు ట్రాఫిక్ స్తంభించిపోయింది. పాఠశాలలను మూసివేశారు. 1988 తర్వాత అత్యంత దారుణమైన వరదలతో పోరాడుతున్న పంజాబ్‌లో, సట్లెజ్, బియాస్, రావి నదులు, కాలానుగుణ వాగులు వాటి ఎగువ భారీ వర్షాల కారణంగా ఉప్పొంగిపోవడంతో పరిస్థితి ప్రమాదకరంగానే ఉంది. పన్నెండు జిల్లాలు వరదల బారిన పడ్డాయి. ఇప్పటికే 29 మంది ప్రాణాలను కోల్పోయారు. 2.56 లక్షలకు పైగా ప్రజలను ప్రభావితం చేశాయి. హిమాలయ రాష్ట్రాలలో ఉత్తరాఖండ్ మంగళవారం మరోసారి అతలాకుతలమైంది. వివిధ ప్రాంతాలు భారీ వర్షాలతో జలమయమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడంతో మంగళవారం ఇద్దరు మహిళలు మరణించారు. 1,000 కి పైగా రోడ్లు మూసుకుపోయాయి. కాంగ్రా, మండి, సిర్మౌర్, కిన్నౌర్ జిల్లాలకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరిక చేస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. సిమ్లాలో, కోచింగ్ సెంటర్లు, నర్సింగ్ ఇన్‌స్టిట్యూట్‌లతో సహా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను మూసివేయాలని ఆదేశించారు. రాష్ట్ర రాజధానిలో గత కొన్ని రోజులుగా నిరంతర వర్షాలు కురుస్తున్నాయి. అనేక చోట్ల కొండచరియలు విరిగిపడే అవకాశం ఎక్కువగా ఉంది.

## కాళేశ్వరం అతిపెద్ద స్కాం
(మొదటి పేజీ తరువాయి)

విచారణలో కాంగ్రెస్ పార్టీ డబుల్ గేమ్ ఆడుతుందన్నారు. అసెంబ్లీలో సిబిఐ విచారణ చేయాలని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. హైకోర్టులో మాత్రం సరైన వాదనలు విన్పించకుండా బిఆర్ఎస్‌కు రిలీఫ్ వచ్చేలా చేశారన్నారు. బిఆర్ఎస్ చేసిన స్కాంల విచారణలో జాప్యం చేస్తూ దోషులు తప్పించుకునేలా చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై నివేదిక వచ్చినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఈ అంశంతో పాటు ఫోన్ ట్యాపింగ్, ఈఫార్మూలా, గొర్రెల స్కాం కేసులను సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ పేరెత్తితే గ్రామాల్లో జనం అసహ్యించుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఆ పార్టీతో కుమ్మక్కై వత్తాసు పలుకుతున్నారని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిపిస్తానని అందుకు బాధ్యత నాదేనని అన్నారు.

**బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అన్నదమ్ముల్లాంటివి: ఎన్ రామచంద్ర రావు**

బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు అన్నదమ్ముల్లాంటివని, అవినీతికి కవల పిల్లలని సమావేశంలో మాట్లాడిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు అన్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆ పార్టీకి చెందిన కుటుంబ సభ్యులే, ఎమ్మెల్సీలే బయట పెడుతున్నారని, అవినీతి సొమ్మును పంచుకోవడంలో విభేదాలు తలెత్తడంతో ఈ విషయాలు చెబుతున్నారని అన్నారు. గత పదకొండేళ్లలో మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సుమారు రూ.12 లక్షల కోట్ల నిధులు ఇచ్చిందని అన్నారు. తెలంగాణాలో అవినీతి రహిత,అభివృద్దితో కూడిన ప్రభుత్వం రావాలని, సాధించుకున్న తెలంగాణాలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది కేవలం బిజెపి ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొంరయ్య, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్లు డి. శంకర్, సునీల్ రావు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, సిరిసిల్ల అధ్యక్షుడు గోపి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లులేని ఊరేలేదు
(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షతన జరిగిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని భద్రాచలంలో గత ఏడాది మార్చి 11న ప్రారంభించామని, ఇప్పుడు ఆ పథకం కింద నిర్మిచింన ఇళ్లల్లో రాష్ట్ర ప్రభుత్వం తరుపున గృహప్రవేశాలు నిర్వహించామని చెప్పారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని, అందుకే అధికారంలోనికి పచ్చిన అనతి కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు సిఎం తెలిపారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ పేదలను విస్మరించి ఆ పార్టీ పెద్ద కెసిఆర్ లక్ష కోట్ల ఆస్తులను పోగేశాడని, ఇప్పుడు దోచుకున్న ఆస్తులను పంచుకునేందుకు రచ్చకెక్కుతూ తమపై బురద జల్లుతున్నారన్నారు. పదేళ్లపాటు ప్రజలకు మాయమాటలు చెప్పి కాలం వెల్లదీశారని, రేషన్ కార్డులు, పేదల ఇళ్లు ఇవ్వలేదని, కెసిఆర్ దత్తతు తీసుకున్న గ్రామంలోనే ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్‌ది మాటలు ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు, ప్రజలకు మేలు చేసేందుకు ఎందాకైనా పోతామని చెప్పారు. గత పాలకులు బర్లు, గొర్లు ఇచ్చి ఎక్కడి వారిని అక్కడే ఉంచిందని, కానీ తలరాతాలు మార్చేది చదువొక్కటే అని, తెలంగాణ బిడ్డలు చదువుకునేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోబోతోందని, డాక్టరు, ఇంజనీర్లు, కలెక్టర్లుగా ఎదిగి ప్రపంచ దేశాల్లో తెలంగాణ బిడ్డలు మెరవాలని అన్నారు. ఇందుకోసం ప్రతీ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను అన్ని రకాల హంగులతో ఏర్పాటు చేయబోతున్నట్లు స్పష్టం ప్రకటించారు.

**జిల్లాలో సమస్యలు పరిష్కరించండి : కూనంనేని**

జిల్లాలో పలు సమస్యలు, ప్రజా అవసరాలు ఉన్నాయని, వాటిని తీర్చాలని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గిరిజనుల పోడు భూములకు పట్టాలివ్వాలని, సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు నీరందించాలని, పాల్వంచ కేంద్రంగా 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఇంటిగ్రేటెడ్ స్కూల్, విమానాశ్రయం వంటివి ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు మేలు జరుగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టిలో ఆలోచిస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం గృహనిర్మాణ, రెవెన్యూ, సమచారా శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీహరి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎంఎల్ఏ జారే ఆదినారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపి పోరిక బలరామ్ నాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, డా. తెల్లం వెంకట్రావు, రామ్ దాస్ నాయక్, మట్టా రాగమయి, వివిధ సంస్థలు చైర్మన్‌లు మువ్వా విజయ్ బాబు, పసుపులేటి వీరబాబు, హౌసింగ్ ఎండి గౌతమ్, భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్, ఎస్‌పి రోహిత్ రాజ్, ఏఎస్‌పి విక్రాంతి సింగ్ కుమార్, డిఎస్‌పి రెహమాన్‌తో పాటు కాంగ్రెస్, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానాలు తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ ఫాసిజంపై విజయం 80వ వార్షికోత్సవం
# అధునాతన ఆయుధాలతో చైనా పరేడ్
### జలాంతర్గ డ్రోన్లతో సైన్యం కవాతు
### పుతిన్,కిమ్ సహా 26 దేశాల నాయకులు హాజరు



**బీజింగ్ :** ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సైన్యం ఉన్న చైనాదేశం మొట్టమొదటిసారి తన మహా యుద్ధపాటవ సామర్థ్యాన్ని, అత్యాధునిక ఆయుధాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించింది. 21 శతాబ్దంలో రోబోలు సహా అత్యాధునిక యుద్ధరీతి ఆయుధాల అతిపెద్ద సైనిక ప్రదర్శనగా ఇది చరిత్రలో నిలిచింది. జపాన్ ఫాసిజంపై యుద్ధ విజయం సాధించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని బీజింగ్‌లో బుధవారం ఉదయం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన వేడుకలలో ప్రపంచవ్యాప్తంగా ప్రయాణం చేయగల డిఎఫ్–5సి వ్యూహాత్మక అణుక్షిపణులను మొదటిసారి ఈ సైనిక పరేడ్‌లో చైనా పీపుల్స్ ఆర్మీ ప్రదర్శించింది. ఈ క్షిపణి దాదాపు 20,000 కి.మీ పైగా దూరం ప్రయాణం చేయగలదు. లేజర్ వెపన్స్, ఖండాంతర అణుక్షిపణులు, 15 వేల కి.మీ దూరం ప్రయాణించగల క్షిపణులు, 60 అడుగులు పొడవుగల ఎజెఎక్స్–002 మానవరహిత జలాంర్గత డ్రోన్లు, సిజె–11 స్టీల్త్ డ్రోన్ మానవరహిత యుద్ధ విమానాలు, ఎల్‌వై–1 లేజర్ వెపన్స్, హెచ్‌జెడ్–155 ఎనిమిది చక్రాల క్షిపణి ట్రక్కులు, వైజె–15 క్షిపణులు, వైజె–17 వైజె–19, వైజె–20 హైపర్ సోనిక్ క్షిపణులు, జులాంగ్–3 జలాంతర్గాములు, డాంగ్‌ఫెంగ్–61, డాంగ్‌ఫెంగ్–31 భూతలంమీద నుండి ప్రయోగించే ఖండాంతర క్షిపణులు, యుద్ధసామాగ్రిని యుద్ధ కేంద్రాలకు తరలించగల రోబో యంత్రాలు, అత్యాధునిక యుద్ధ విమానాలను పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ప్రదర్శించింది. అత్యంత శక్తిమంతమైన జె–35 యుద్ధ విమానాలు, కెజె–600 ఎర్లీవార్లింగ్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను మొదటిసారి ఈ పరేడ్‌లో ప్రదర్శించారు.

తొలుత ఆగస్టు 31,సెప్టెంబరు ఒకటో తేదీలలో షాంఘై సహకార సంస్థ 25 వ వార్షికోత్సవ వేడుకల్లో ఆసియా అగ్రదేశాల నాయకులను ఒక్కచోట చేర్చి తన దౌత్యసామర్థ్యాన్ని ప్రదర్శించిన జిన్‌పింగ్, దాని కొనసాగింపుగా ఈ వార్షికోత్సవ వేడుకలలో అమెరికాను మించినస్థాయిలో తమకున్న అపారమైన సైనికసామర్థ్యాన్ని ప్రదర్శించి డోనాల్డ్ ట్రంప్‌కు పరోక్షంగా ఒక స్పష్టమైన సందేశాన్ని పంపించారు. మహోన్నతమైన తమ దేశం ఎవరి బెదిరింపులకు భయపడేదిలేదని మరోసారి ఈ రూపేణా స్పష్టం చేసింది. బిబిసి వార్తా సంస్థ ఇవే వ్యాఖ్యలను ప్రముఖంగా ప్రచారం చేసింది. ఈ వేడుకలలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సతీమణి పెంగ్ లియువాన్, కిమ్ జోంగ్ కుమార్తె ప్రముఖంగా కనిపించారు.

చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సైనికవందనం స్వీకరించి మిత్రదేశాల నాయకులతో కలిసి పరేడ్‌ను వీక్షించారు. ఈ వేడుకలకు రెండు పశ్చిందేశాలకు చెందిన నాయకులు మాత్రమే హాజరయ్యారు. ఈ వేడుకలకు ముందుగానే రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా సర్వాధినేత కిమ్ జోంగ్ ఉన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్, అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్హామ్ అలియేవ్ లతో కలిసి జిన్‌పింగ్ బాహాటంగా పక్కపక్కనే వేదిఇక పంచుకుని నిలబడి ఐక్యత ప్రదర్శించి పశ్చిమదేశాలను ఆత్మరక్షణలో పడేశారు. ఈ వార్షికోత్సవాలు వీక్షించడానికి 50,000 మంది పైగా ప్రజలు తరలివచ్చారు. భారతదేశం తరపున చైనాలో దౌత్యవేత్త ప్రదీప్‌కుమార్ రావత్, పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, ఆ దేశ సర్వసైన్యాధిపతి ఆసిఫ్ మునీర్‌తోపాటు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియంతో, మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు, నేపాల్ ప్రధానమంత్రి కె.పి.శర్మ ఓలి సహా 26 దేశాల నాయకులు, ఆ దేశాలకు చెందిన కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అమెరికా, యూరోపియన్ యూనియన్ సహా జపాన్,దక్షిణకొరియా దేశాధినేతలు, వారి ప్రతినిధులు ఈ 80వ వార్షికోత్సవ వేడుకలకు దూరంగా ఉన్నారు. ఈ వేడుకలకు ప్రపంచ నాయకులు దూరంగా ఉండాలని జపాన్ చేసిన విజ్ఞప్తిపట్ల చైనా ప్రభుత్వం తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.

తన–మన అనే భేదం లేకుండా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాదాపు అన్ని దేశాలపై ఇష్టానుసారంగా వాణిజ్య సుంకాల భారాలు విధిస్తూ, తిరిగి అమెరికా సామ్రాజ్యవాదాధిపత్యాన్ని ప్రదర్శించేందుకు కయ్యానికి కాలుదువ్వుతున్నప్పటికీ, వాణిజ్యంలో పరస్పర ప్రయోజనాలు ఉండాలని, దేశాలకు పరస్పర సమాన గౌరవ మర్యాదలు ఉండాలని, ఆధిపత్య ధోరణి ప్రదర్శించకూడదని అమెరికా ప్రతినిధులతో జరిగిన చర్చల్లో ఇప్పటివరకూ చైనా ప్రభుత్వ ప్రతినిధులు అనేకసార్లు చెలేబుతూ వచ్చారు. ప్రపంచదేశాలకు భిన్నంగా లొంగిపోకుండా అమెరికాపై ప్రతీకార సుంకాలను చైనా విధించింది. ట్రంప్ సుంకాలకారణంగా బ్రెజిల్,భారత్‌దేశాలే ప్రధానంగా నష్టపోయాయి.

**సమానత్వం పాటిస్తేనే దేశాలమధ్య సామరస్యం : జిన్‌పింగ్ పిలుపు**

ఈ 80వ వార్షికోత్సవం విదేశీ దురాక్రమణలపై చైనా తొలి సంపూర్ణ విజయమని, ఈ వేడుకలు ఆధునిక ప్రపంచంలో అందుకు ఒక చిహ్నామని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తన ప్రసంగంలో చెప్పారు. ప్రపంచశాంతి సాధనకోసం చైనా సైనికులు గొప్ప త్యాగాలు చేశారని నివాళులు అర్పించారు. జపాన్ దురాక్రమణను కమ్యూనిస్టుపారీ పాలకులు తిప్పికొట్టారన్నారు. దేశాలమధ్య సమానత్వం, సమాన గౌరవం పాటించినప్పుడే సామరస్య వెల్లివిరుస్తుందని జిన్‌పింగ్ హితబోధ చేశారు. పరస్పర మద్దతు, ఉమ్మడి భద్రత ఉన్నప్పుడే రక్షణ ఉంటుందని, అప్పుడే యుద్ధాల వెనుక ఉన్న మూలకారణాలను పెకలించడం సాధ్యపరుతుందన్నారు. ఇలాంటి చర్యలద్వారానే చారిత్రక విషాదాలు మళ్ళీమళ్ళీ రాకుండా నివారించగలమన్నారు. ఈనాడు మానవ సమాజం శాంతిఇ,యుద్ధం మధ్య నలిగిపోతోందని, చర్చలా–యుద్ధమా? అనే విషయాన్ని తేల్చుకోలేకపోతోందన్నారు. చైనా ప్రజలు చాలా నిక్కచ్చిగా చరిత్రలో మానవ ప్రగతివైపే నిలబడ్డారని, ఇప్పటికీ చైనా ప్రజలు అదే వైఖరి కొనసాగిస్తున్నారన్నారు. శాంతిమార్గంలో మానవాళి భవితవ్యంకోసం కలిసి పనిచేయడానికి చైనా కట్టుబడి ఉందని చెప్పారు.

**పశ్చిమ దేశాల్లో ఆందోళన**

చైనా ఆయుధపాటవ ప్రదర్శన నిపుణులకు ఆశ్చర్యం కలిగించింది. పశ్చిమ దేశాలకు తీవ్ర ఆందోళన కలిగించింది. ఆ దేశాలను ఆలోచనలో పడేసింది. లేజర్ వెపన్స్, షూట్‌డౌన్ క్షిపణులు, వేల కిలోమీటర్లుప్రయాణించగల క్షిపణులు, మానవ రహిత జలాంతర్గాములు పెంటగాన్ రక్షణవర్గాలను లోతైన విశ్లేషణలో ముంచెత్తుతున్నాయి. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ అత్యాధునిక ఆయుధ పాటవం కొన్ని విషయాలలో అమెరికాను కూడా దాటేసి వారి అంచనాలను మించిపోయిందని విశ్లేషకులు చెబుతున్నారు. అమెరికా తర్వాత ప్రపంచంలో ఈ ఏడాది రక్షణరంగంపై భారీమొత్తంలో నిధులు ఖర్చు చేసింది. ఈ ఏడాది చైనా రక్షణరంగంకోసం 250 బిలియన్ డాలర్లు ఖర్చుచేసింది.

## ఆ 6 జిల్లాలు చేర్చండి
(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ చేసిన కృషిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి జెపినడ్డాకు వివరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 1.06 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశంలోనే అత్యధిక విస్తీర్ణం తెలంగాణదేనని తెలిపారు. దాదాపు 72 వేల మంది రైతులు ఈ పంటపై ఆధారపడుతున్నారని, ఇటీవల క్రూడ్ పామ్ ఆయిల్ (సిపిఓ) పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 27.5 శాతం నుంచి 16.5 శాతానికి కి తగ్గించడం రైతులకు తీవ్ర సమస్యగా మారిందనితెలిపారు. ఆయిల్ పామ్ గెలల టన్నుకు కనీస మద్దతు ధర రూ.25000 వచ్చేలా 2018లో ఉన్నట్లుగా 44శాతం దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించేలా చొరవ తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై విధిస్తున్న 12 శాతం జిఎస్‌టిని పూర్తిగా మినహాయించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై 12 శాతం జిఎస్‌టి విధించడం రైతులపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారిందన్నారు. ముఖ్యం గా చిన్న, సన్న రైతులు ఆధునిక పరికరాలను కొనుగోలుకు గాను ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు12 శాతం జిఎస్‌టిని మినయించేలా చొరవ చూపించాలని మంత్రి గారు లేఖ ద్వారా కోరారు.

**ఎరువుల సబ్సిడీ పెంపుపై విజ్ఞప్తి**

యూరియా తరహాలోనే ఫాస్ఫేటిక్ , పొటాషియం (పిఅండ్ కె) ఎరువులపై సబ్సిడీని పెంచాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. పెంపు అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రస్తుతం పోషక ఆధారితసబ్సిడి (ఎన్‌బిఎస్) విధానం వల్ల యూరియాపై ఎక్కువ సబ్సిడీ ఉన్నందున, రైతులు దానిని విస్తృతంగా వినియోగిస్తున్నారని, ఫలితంగా భూమిలో నత్రజని అధికమై, ఫాస్పరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాల వినియోగం తగ్గిపోతుందని ఆయన వివరించారు. దీనివల్ల నేలలో పోషక సమతుల్యత దెబ్బతింటోందని, పంట దిగుబడులు కూడా దీర్ఘకాలంలో పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా, 4:2:1 నత్రజని, ఫాస్పరస్, పొటాషియం సిఫార్సు నిష్పత్తి పూర్తిగా నశించి 201819లో 6.6:2.6:1కి పడిపోయిందని, ఇది రైతులకు , దేశ ఆహార భద్రతకు ప్రమాదకరమని గుర్తు చేశారు. తక్కువ ధరలో యూరియా లభించగా, అంతర్జాతీయ ధరల ప్రభావంతో ఫాస్పరస్, పొటాషియం ఎరువులు ఖరీదుగా మారుతున్నాయని తెలిపారు.

పాస్పరస్ , పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ సెక్రటరి రఘునందన్ రావు , రెసిడెంట్ కమిషన్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

## పాకిస్థాన్ పంజాబ్ రాష్ట్రానికి వరద బెడద
### 2,500 గ్రామాలు నీట మునక
### 3.65 లక్షలమంది ప్రజలు సహా లక్షలాది పశువుల తరలింపు



**ఇస్లామాబాద్:** సట్లెజ్ నదిపై నిర్మించిన డ్యామ్ నుండి వరద నీటిని భారీగా దిగువకు విడుదల చేస్తున్నట్లు హెచ్చరిక చేసిన తర్వాత పంజాబ్ ప్రాంతానికి తీవ్రమైన వరద ప్రమాదం ముందుకు వచ్చింది. నదులన్నీ ప్రమాదస్థాయిని దాటి రికార్డు స్థాయిలో ఉద్ధృతంగా ప్రవహిస్తూ ఉండటంతో చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఆ దేశంలోని పంజాబ్ రాష్ట్రానికి వరదనీరు కారణంగా అతిపెద్ద ప్రమాదం వాటిల్లింది. అనేక రోజులుగా పంజాబ్ రాష్ట్రాన్ని తీవ్ర వర్షప్రభావం వెంటాడుతోంది. ఒక్క పంజాబ్ రాష్ట్రంలోనే వరదలకారణంగా లక్షలమంది నిరాశ్రలయ్యారని ప్రభుత్వ అధికారులు చెప్పినట్లు అల్‌జజీరా పేర్కొంది. దాదాపు 2,500 గ్రామాలు మోకాలుదాటిన నీట మునిగాయి. అనేక ఇళ్ళు దెబ్బతిన్నాయి. ప్రధానంగా 30 లక్షలమంది ప్రజలు నివసించే ముల్తాన్ నగరానికి పెద్ద ప్రమాదం వాటిల్లింది. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది.

## బిఆర్ఎస్ చెత్తపార్టీ
(మొదటి పేజీ తరువాయి)

ఇలాంటి చెత్త నాయకుల వెనుక తానున్నానని అంటున్నారని, హరీష్‌రావు, సంతోష్‌రావు వెంట ఎందుకు ఉంటానని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎప్పుడూ తెలంగాణ ప్రజల వెంటే ఉంటారన్నారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలం వేముల గ్రామ పంచాయితీ పరిధిలో ఏర్పాటు చేసిన ఎస్‌జిడి కార్నింగ్ ఫార్మా స్యూటికల్ గ్లాస్ ట్యూబింగ్ జాయింట్ వెంచర్ ఫర్నేస్ లైటింగ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ నాయకుడని కెసిఆర్‌ను పాలమూరు నుంచి పార్లమెంట్‌కు పంపిస్తే ఇక్కడి ప్రాంతానికి ఆయన చేసింది శూన్యమని విమర్శించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కెసిఆర్ పాలమూరులోని నెట్టెం పాడు, భీమా, పాలమూరు, రంగారెడ్డి, నారాయణ పేట, కొడంగల్ ఎత్తిపోతల పథకాలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రంలో ఎడ్యుకేషన్, ఇరిగేషన్ నాశనమయ్యాయని విమర్శించారు. కెసిఆర్ చేసిన పాపం ఊరికే పోదని తొందరలోనే బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమన్నారు.

**పాలమూరు అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలి**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో విద్య, వైద్య రంగాలతో పాటు సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యం ఇస్తూ వలసల పాలమూరు జిల్లాను అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలని రేవంత్‌రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో మహబూబ్‌నగర్ జిల్లా నూతన పరిశ్రమలకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలకు మహబూబ్‌నగర్ జిల్లా వేదిక కాబోతుందన్నారు.

ఒకప్పుడు పాలమూరు జిల్లా వలసలకు మారుపేరని, నాటి పాలకులు పేదరికం, వలసలు, సమస్యలను చూపించడానికి ప్రపంచ నాయకులను పాలమూరు జిల్లాను చూపించడానికి తీసుకువచ్చేదన్నారు. భవిష్యత్తులో మన అభివృద్ధిని, పరిశ్రమలను యూనివర్సిటీలను, సాగునీటి ప్రాజెక్టు లను చూపించేందుకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు వచ్చేలా జిల్లాను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన పాలమూరు రంగారెడ్డి, జురాల, నెట్టెంపాడు వంటి ఏ ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. పాలమూరు జిల్లా నుంచి ఇంజనీర్లు, డాక్టర్లే కాదు, ఐఎఎస్‌లు ఐపిఎస్‌లుగా ఎదిగి రాష్ట్రానికే కాదు దేశానికి సేవలందించేలా ఎదగాలనీ తెలిపారు. పాలమూరు ప్రాజెక్టులకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు అందించి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. ఉదండా పూర్ ప్రాజెక్టును పూర్తి చేయాలని మేం ప్రయత్నిస్తుంటే. ప్రతిపక్షాలు గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారనీ దుయ్యబట్టారు. ఏ ప్రాజెక్టులు కట్టాలన్నా, పరిశ్రమలు నెకొల్పాలన్నా భూమి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవర కద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు బిడ్డ అయిన ఎ. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నందుకు ఉమ్మడి పాలమూరు జిల్లాకు సంవత్సరానికి 20 వేల కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి నెరవేరుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల శాసన సభ్యులు అనిరుధ్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, నారాయణపేట శాసన సభ్యులు పర్ణిక రెడ్డి, షాద్ నాగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి, ఎస్. జి.డి టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ సర్జిత్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## నాన్నా.. జాగ్రత్త
(మొదటి పేజీ తరువాయి)

తనను ప్రతిపక్ష ఎంపిలాగానే చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరడుగుల బుల్లెట్టే (హరీశ్‌రావు) తనను గాయపరిచిందని, వీళ్లే ఇతర రాష్ట్రాలకు వెళ్తారు.. కుట్రలు చేస్తారని ఆమె ఆరోపించారు. వీరి వల్లే విజయశాంతి, మైనంపల్లి, ఈటల సహా ఎంతో మంది పార్టీని వీడారని, ఉప ఎన్నికల్లో ఈటలను హరీశ్‌రావే దగ్గరుండి గెలిపించారని,ఈ విషయాలను కెటిఆర్ గుర్తించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయ్యారని అన్నారు. వాళ్ళిద్దరూ ఒకే విమానంలో ప్రయాణించారని, సిఎం రేవంత్ రెడ్డి కాళ్లు హరీశ్‌రావు పట్టుకున్నాకే ఈ కుట్రలు మొదలయ్యాయని ఆరోపించారు. సంతోష్ రావు, హరీశ్ రావు గ్యాంగ్ లతో బిఆర్ఎస్ కు ఇబ్బంది ఉందని కవిత వెల్లడించారు. తనపై అక్రమ కేసులు పెట్టి తీహార్ జైల్లో ఐదున్నర నెలలు పెట్టారని, బయటకు రాగానే, పది నెలల వ్యవధిలో 42 నియోజక వర్గాల్లో పర్యటించి. రాష్ట్రంలో ఏ మూల సమస్య ఉన్నా స్పందించానని తెలిపారు.

**రేపు కెటిఆర్‌కు కూడా తప్పదు : కవిత**

తనపై పార్టీలో కుట్రలు జరుగుతుంటే కార్యనిర్వహాక అధ్యక్షులుగా కెటిఆర్ ఏం చేశారంటూ కవిత ప్రశ్నించారు. ఒక చెల్లిని, మహిళా ఎంఎల్‌సిని తనపై కుట్రలు జరుగుతున్నాయంటూ గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి మరీ చెప్పానని గుర్తు చేశారు. కార్యనిర్వహాక అధ్యక్షులుగా కెటిఆర్ ఏం జరిగిందని తనకు కనీసం ఫోన్ కూడా చేయరా అన్నా అని ప్రశ్నించారు. తను మీడియా సమావేశం పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా అని అన్నారు. పైగా మహిళా నేతలు తనపై ప్రెస్ మీట్ పెట్టారని, తాను కోరుకున్నది కూడా అదేనని కవిత వెల్లడించారు. కొందరు తమ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలనుకుంటున్నారని, అందుకే తనను పార్టీ నుంచి బయట గెంటివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు పార్టీని హస్తగతం చేసుకోవాలని కుట్రలు చేస్తున్నారని, రేపు కెటిఆర్‌కు ఇదే జరుగబోనుందన్నారు.

**హరీశ్ రావు, సంతోష్‌రావులే టార్గెట్‌గా విమర్శలు..**

కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల కుంభకోణం జరిగిందంటున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కెసిఆర్‌ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని, మరీ హరీశ్ రావుపై ఎందుకు మాట్లాడడం లేదని కవిత ప్రశ్నించారు. కెసిఆర్‌పై సిబిఐ విచారణ వచ్చిందంటే.. అందుకు కారణం హరీశ్ రావు, సంతోష్ రావేనని ఆరోపించారు. మొదటి నుంచి కూడా కెసిఆర్‌తో హరీశ్‌రావు లేడని, ఆయన టిడిపి నుంచి బయటకు వచ్చే సమయంలో కూడా.. ఎందుకు ఈ నిర్ణయం అంటూ హరీశ్ రావు ప్రశ్నించారన్నారు. హరీశ్‌రావు ట్రబుల్ షూటర్ కాదు.. డబుల్ షూటర్.. కెసిఆర్‌కు హరీశ్ రావు కట్టప్ప లాంటి వారన్నారు.

**ఎంఎల్‌సికి, బిఆర్ఎస్‌కు కవిత రాజీనామా**

తన శాసనమండలి సభ్యత్వానికి, బిఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఇందుకు సంబంధించిన రెండు లేఖలను ఆమె బుధవారం తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చూపించారు. అనంతరం తన రాజీనామా పత్రాన్ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కార్యాలయంలో ఆయన ఓఎస్‌డికి జాగృతి నేతలు అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి చైర్మన్‌కు ఫోన్ చేసి కవిత విజ్ఞప్తి చేవారు.

ఆమె నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2020 ఉప ఎన్నిక సందర్భంగా తొలిసారిగా మండలి నుంచి ఎన్నుకోబడగా, తిరిగి 2022లో ఆమె ఎన్నికయ్యారు. ఆమె పదవీ కాలం మరో మూడు సంవత్సరాలు ఉండగానే రాజీనామా సమర్పించారు.

బిఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి చేసిన రాజీనామా లేఖను తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డికి తెలంగాణ జాగృతి నాయకులు అందజేశారు.




# జనరల్
STATE & REGIONAL NEWS

## ఇద్దరు జిఎస్‌టి అధికారుల అరెస్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిల్లు క్లియర్ చేసేందుకు బాధితుడి నుంచి లంచం డబ్బులు తీసుకుంటుండగా సిబిఐ అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. రిటైర్డ్ జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ ఎస్.ఎం.విజయ్‌కుమార్‌కు పే పారిటీకి సంబంధించిన బిల్లులు రూ.14.45 లక్షలు రావాల్సి ఉంది. ఈ మేరకు విజయ్‌కుమార్ జిఎస్‌టి కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ డి.ప్రకాష్‌రావుతో పాటు సీనియర్ అసిస్టెంట్ అధికారి సుదర్శన్‌లను కలిశాడు. బిల్లు క్లియర్ చేసేందుకు ఆ ఇద్దరు అధికారులు విజయ్‌కుమార్‌ను రూ.30 వేలు లంచం డిమాండ్ చేశారు. చివరకు రూ.25 లక్షలు తీసుకునేందుకు అంగీకరించారు. ఈ మేరకు విజయ్‌కుమార్ సిబిఐ అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఈ క్రమంలోనే బుధవారం విజయ్‌కుమార్ నుంచి రూ.25 వేలు లంచం తీసుకుంటున్న ప్రకాష్‌రావుతో పాటు సుదర్శన్‌లను సిబిఐ అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సిబిఐ ఎసిబి డిఐజి కె.శివసుబ్రమణి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మిడ్ డే మీల్స్ మెనూ అమలు వివరాలివ్వండి

### రాష్ట్రానికి హైకోర్టు ఆదేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రభుత్వ, గురుకుల, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు పెట్టే ఆహార నాణ్యతాప్రమాణాల అమలు గురించి వివరించాలని ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆహార మెనూ వివరాలు, వాటి అమలు తీరుపై కౌంటర్ వేయాలంది. జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం పాఠశాలల్లో విద్యార్థులకు ఆహారం ఉండటం లేదని, సౌకర్యాల లేమితో విద్యార్థులు ఇబ్బందులకు గురౌతున్నారంటూ అఖిల్ శ్రీగురుతేజ పిల్ వేశారు. దీనిని చీఫ్ జస్టిస్ పీకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన బెంచ్ విచారించింది. ఒక పాఠశాలలో కలుషిత ఆహారం కారణంగా వందకుపైగా బాలికలు ఆస్పత్రిపాలయ్యారని చెప్పారు. పాఠశాల స్థాయిలో ఉన్న కమిటీల పర్యవేక్షణలో తనిఖీలు, ఆహార పరిశీలన చేశాక ఫొటోలు తీసి అధికార వెబ్‌లో పోస్టు చేయాలనే నిబంధనలను కాగితాలకే పరిమితం అయ్యాయని చెప్పారు. వాస్తవానికి నిబంధనలు అమలు కావడం లేదన్నారు. విచారణను 19వ తేదీకి వాయిదా వేసింది.


ఫారం - 7

(చట్టం-30/2013 లోని సెక్షన్ 19(1) లోని సబ్ రూల్ (1) రూల్ 25 ప్రకారం)

**తెలంగాణ ప్రభుత్వం**
**రెవిన్యూ (భూసేకరణ) శాఖ**

కలెక్టర్/సంయుక్త కలెక్టర్/ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ)/ ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ)

రూఢీ ప్రకటన

గెజిట్ నెం. 65/2025/ . తేది: 30.08.2025

జిల్లా కలెక్టర్ యదాద్రి భువనగిరి
ఫైల్ నెం.G/2502/2025 తేది: 22.08.2025

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (L.A)
యదాద్రి భువనగిరి ఫైల్ నెం. A/12/2025, తేది: 20.08.2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాఘవపూర్ గ్రామములో విస్తీర్ణం **ఎ.14.16 గుంటల** భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమై యున్నదని నిర్ణయించినారు.
కావున యాదాద్రి భువనగిరి జిల్లాలో బీబీనగర్ మండలం రాఘవపూర్ గ్రామములో విస్తీర్ణం **ఎ.14.16 గుంటల** భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైనందున ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం (డిక్లరేషన్) జారీచేయనైనది.

**జిల్లా: యాదాద్రి భువనగిరి మండలం: బీబీనగర్ గ్రామం: రాఘవపూర్**

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు / కట్టడములు |
|---|---|---|---|---|
| 42 ఖుష్కీ / పట్టా 0.18 | కంభం మధవీలత రెడ్డి భర్త శశిధర్ రెడ్డి | కంభం మధవీలత రెడ్డి భర్త శశిధర్ | 0.18 | తాటి చెట్టు (01), శీతాఫలం (13), రేగు చెట్లు (02), నెమలి నార (06), శిష్యు చెట్లు (07), |
| | కంభం నరేంద్రనాథ్ రెడ్డి తండ్రి కె.వి. నారాయణరెడ్డి | కంభం నరేంద్రనాథ్ రెడ్డి తండ్రి కె.వి నారాయణరెడ్డి | | |
| | పి. సత్యనారాయణ రెడ్డి తండ్రి సోమశేఖర్ రెడ్డి | పి. సత్యనారాయణ రెడ్డి తండ్రి సోమశేఖర్ రెడ్డి | | |
| | అవదుల రాఘవనంద రాజు తండ్రి రామలింగం | అవదుల రాఘవనంద రాజు తండ్రి రామలింగం | | |
| | చిలుకూరి మంజుల భర్త మధుసూదన్ రెడ్డి | చిలుకూరి మంజుల భర్త మధుసూదన్ రెడ్డి | | |
| | గడిల సాయి ప్రణయ్ రెడ్డి తండ్రి ప్రభాకర్ రెడ్డి | గడిల సాయి ప్రణయ్ రెడ్డి తండ్రి ప్రభాకర్ రెడ్డి | | |
| | కంభం సునీత రెడ్డి భర్త కె.వి.నారాయణ రెడ్డి | కంభం సునీత రెడ్డి భర్త కె.వి.నారాయణ రెడ్డి | | |
| | మంతెన జయలక్ష్మి భర్త రాజశేకర్ | మంతెన జయలక్ష్మి భర్త రాజశేకర్ | | |
| | గాలికుంట బస్వా రెడ్డి తండ్రి గాలికుంట | గాలికుంట బస్వా రెడ్డి తండ్రి గాలికుంట | | |
| 43 ఖుష్కీ / పట్టా 0.05 | గోల్డెన్ ఫారెస్ట్ | గోల్డెన్ ఫారెస్ట్ | 0.05 | నెమలి నార చెట్లు (04), శిష్యు (02) |
| 44 ఖుష్కీ / పట్టా 0.12 | గోల్డెన్ ఫారెస్ట్ | గోల్డెన్ ఫారెస్ట్ | 0.12 | వేప (13), నెమలి నార (01), శీతాఫలం (01), రేగు చెట్లు (19), సుబాబు (01) టేకు చెట్లు (02) |
| 49 ఖుష్కీ / పట్టా 0.05 | గోల్డెన్ ఫారెస్ట్ | గోల్డెన్ ఫారెస్ట్ | 0.05 | |
| | బిట్ల వీరారెడ్డి తండ్రి సీతారాం రెడ్డి | బిట్ల వీరారెడ్డి తండ్రి సీతారాం రెడ్డి | | |
| | మంద్ర రాఘవులు తండ్రి నర్సయ్య | మంద్ర రాఘవులు తండ్రి నర్సయ్య | | |
| | మంద్ర వెంకటలక్ష్మి తండ్రి రాఘవులు | మంద్ర వెంకటలక్ష్మి తండ్రి రాఘవులు | | |
| 51 ఖుష్కీ / పట్టా 0.08 | పల్లా రంగారెడ్డి తండ్రి లక్ష్మి నరసింహారెడ్డి | పల్లా రంగారెడ్డి తండ్రి లక్ష్మి నరసింహారెడ్డి | 0.08 | రేగు చెట్లు (03) |
| | పల్లా జనార్ధన్ రెడ్డి తండ్రి లక్ష్మి నరసింహారెడ్డి | పల్లా జనార్ధన్ రెడ్డి తండ్రి లక్ష్మి నరసింహారెడ్డి | | |
| | పల్లా బాల్ రెడ్డి తండ్రి రంగా రెడ్డి | పల్లా బాల్ రెడ్డి తండ్రి రంగా రెడ్డి | | |
| | ఇటికల వాణి భర్త నాగిరెడ్డి | ఇటికల వాణి భర్త నాగిరెడ్డి | | |
| | కొత్త కాపు సుజాత భర్త శ్రీనివాస్ రెడ్డి | కొత్త కాపు సుజాత భర్త శ్రీనివాస్ రెడ్డి | | |
| 52 ఖుష్కీ / పట్టా 0.18 | ఎ. రంగరాజు తండ్రి భీమరాజు | ఎ. రంగరాజు తండ్రి భీమరాజు | 0.18 | నల్లంగి (23), శీతాఫలం (01), రేగు చెట్లు (12), టేకు చెట్లు (680), ఉడుగు చెట్లు (04) |
| | యం.సత్యనారాయణ రాజు తండ్రి పెద్ద బంగారు | యం.సత్యనారాయణ రాజు తండ్రి పెద్ద బంగారు | | |
| 54 ఖుష్కీ / పట్టా 0.08 | బుయ్య రాజలింగం తండ్రి రామయ్య | బుయ్య రాజలింగం తండ్రి రామయ్య | 0.08 | దిల్సినమ్ (01), వేప (04), |
| | యస్. గణేష్ రావు తండ్రి అంజయ్య | యస్. గణేష్ రావు తండ్రి అంజయ్య | | |
| | యస్. అర్చన భర్త గణేష్ రావు | యస్. అర్చన భర్త గణేష్ రావు | | |
| | టి.కె. విజయ భాస్కర్ తండ్రి దేవేంద్రం | టి.కె. విజయ భాస్కర్ తండ్రి దేవేంద్రం | | |
| | సాంబ ప్రేమానంద్ తండ్రి సదానంద్ | సాంబ ప్రేమానంద్ తండ్రి సదానంద్ | | |
| | పి.ఆర్ రోడ్డు | పి.ఆర్ రోడ్డు | | |
| 55 ఖుష్కీ / పట్టా 0.0550 | పల్లా జనార్ధన్ రెడ్డి తండ్రి లక్ష్మి నర్సింహా రెడ్డి | పల్లా జనార్ధన్ రెడ్డి తండ్రి లక్ష్మి నర్సింహా రెడ్డి | 0.0550 | పెద్ద మావి (01), తాటి చెట్లు (01) |
| 56 ఖుష్కీ / పట్టా 0.17 | సాయి అగ్రి ఫామ్స్ | సాయి అగ్రి ఫామ్స్ | 0.17 | తాటో చెట్టు (01) |
| | పల్లా బాల్ రెడ్డి తండ్రి లక్ష్మి నర్సింహా రెడ్డి | పల్లా బాల్ రెడ్డి తండ్రి లక్ష్మి నర్సింహా రెడ్డి | | |
| 64 ఖుష్కీ / పట్టా 0.38 | నోముల బాల్ రెడ్డి తండ్రి సత్తి రెడ్డి | ఎస్టేట్ ఎల్లో స్టోన్ ఎడ్యుకేషన్ సొసైటీ పివిటి లిమిటెడ్ | 0.38 | మోదుగ చెట్లు (02), టేకు చెట్లు (356), దిల్సినమ్(01) |
| | నోముల బలరాం రెడ్డి తండ్రి సత్తి రెడ్డి | | | |
| 65 ఖుష్కీ / పట్టా 0.03 | మాగ్నిమ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ (జి. మధుసూదన్ రెడ్డి) | ఎస్టేట్ ఎల్లో స్టోన్ ఎడ్యుకేషన్ సొసైటీ పి.వి టి లిమిటెడ్ | 0.03 | కడీలు (26), ఐరన్ గెట్(01) కాంపౌండ్ వాల్ (102 మీ.), మామిడి (01) |
| 523 ఖుష్కీ / పట్టా 0.08 | గోల్డెన్ ఫారెస్ట్ | గోల్డెన్ ఫారెస్ట్ | 0.08 | |
| 524 ఖుష్కీ / పట్టా 0.28 | గోల్డెన్ ఫారెస్ట్ | గోల్డెన్ ఫారెస్ట్ | 0.28 | కడీలు (35), ఫెన్సింగ్ వైర్ (01), తాటి చెట్లు (04), శీతాఫలం (10) రేగు (05) |
| | రోహిణి మినరల్స్ పివిటి లిమిటెడ్ (ఎ.తిరుపతి రెడ్డి) | కె.జె.ఎల్ హౌసింగ్ రీసర్ట్ పివిటి లిమిటెడ్ | | |
| | చాకలి భూమయ్య తండ్రి రామయ్య | | | |
| | మడేలు పుల్లయ్య తండ్రి పెంటయ్య | | | |
| 525 ఖుష్కీ / లావుని పట్టా 0.10 | పాములపర్తి పురుషోత్తం తండ్రి రాజయ్య | పాములపర్తి పురుషోత్తం తండ్రి రాజయ్య | 0.10 | |
| | పాములపర్తి కృష్ణ తండ్రి రాజయ్య | పాములపర్తి కృష్ణ తండ్రి రాజయ్య | | |
| | పీవీ శారద భర్త రమణ రావు | పీవీ శారద భర్త రమణ రావు | | |
| | జంగ సూర్య ప్రకాష్ తండ్రి ఎల్లయ్య | జంగ సూర్య ప్రకాష్ తండ్రి ఎల్లయ్య | | |
| | జే వై శ్రీనివాస్ తండ్రి ఎల్లయ్య | జే వై శ్రీనివాస్ తండ్రి ఎల్లయ్య | | |
| | జంగా వేణుగోపాల్ తండ్రి ఎల్లయ్య | జంగా వేణుగోపాల్ తండ్రి ఎల్లయ్య | | |
| 526 ఖుష్కీ / పట్టా 0.09 | గోల్డెన్ ఫారెస్ట్ | గోల్డెన్ ఫారెస్ట్ | 0.09 | |
| 527 ప్రభుత్వ భూమి 0.02 | ప్రభుత్వ భూమి | ప్రభుత్వ భూమి | 0.02 | శీతాఫలం చెట్లు (11) |
| 528 ఖుష్కీ / పట్టా 0.32 | తెల్జూరి మల్లేష్ తండ్రి అచ్చయ్య | తెల్జూరి మల్లేష్ తండ్రి అచ్చయ్య | 0.32 | శీతాఫలం చెట్లు (03) తాటి చెట్టు (01) |
| | తెల్జూరి బిక్షపతి తండ్రి అచ్చయ్య | తెల్జూరి బిక్షపతి తండ్రి అచ్చయ్య | | |
| | తెల్జూరి ఆంజనేయులు తండ్రి అచ్చయ్య | తెల్జూరి ఆంజనేయులు తండ్రి అచ్చయ్య | | |
| | తెల్జూరి మల్లేష్ తండ్రి వీరయ్య | తెల్జూరి మల్లేష్ తండ్రి వీరయ్య | | |
| | తెల్జూరి కిషన్ తండ్రి భద్రయ్య | తెల్జూరి కిషన్ తండ్రి భద్రయ్య | | |
| | తెల్జూరి వీర మల్లయ్య తండ్రి ఎల్లయ్య | తెల్చూరి వీర మల్లయ్య తండ్రి ఎల్లయ్య | | |
| | తెల్జూరి ధర్మయ్య తండ్రి వీరయ్య | తెల్చూరి ధర్మయ్య తండ్రి వీరయ్య | | |
| | తెల్జూరి శ్రీను తండ్రి రాములు | తెల్చూరి శ్రీను తండ్రి రాములు | | |
| | గజ్జి సుభద్ర భర్త ఆంజనేయులు | గజ్జి సుభద్ర భర్త ఆంజనేయులు | | |
| | కొమ్ము మంజుల భర్త లింగస్వామి | కొమ్ము మంజుల భర్త లింగస్వామి | | |
| | కొమ్ము లావణ్య భర్త మల్లేశం | కొమ్ము లావణ్య భర్త మల్లేశం | | |
| | చీమల జ్యోతి భర్త మల్లేశం | చీమల జ్యోతి భర్త మల్లేశం | | |
| | కొత్తపల్లి నాగచందర్ తండ్రి సత్యనారాయణ | కొత్తపల్లి నాగచందర్ తండ్రి సత్యనారాయణ | | |
| 538 ఖుష్కీ / లావుని పట్టా 2.24 | గొలనుకొండ రమేష్ తండ్రి లక్ష్మ య్య | గొలనుకొండ రమేష్ తండ్రి లక్ష్మ య్య | 2.24 | తాటి చెట్టు (01) |
| | మేకల ఆగయ్య తండ్రి శంకరయ్య | మేకల ఆగయ్య తండ్రి శంకరయ్య | | |
| | మేకల కిష్టయ్య తండ్రి శంకరయ్య | మేకల కిష్టయ్య తండ్రి శంకరయ్య | | |
| | బెజవాడ యాదయ్య తండ్రి రాములు | బెజవాడ యాదయ్య తండ్రి రాములు | | |
| | బెజవాడ కిష్టయ్య తండ్రి రాములు | బెజవాడ కిష్టయ్య తండ్రి రాములు | | |
| | బెజవాడ బాలామణి భర్త సుధాకర్ | బెజవాడ బాలామణి భర్త సుధాకర్ | | |
| | ఖాజా మొహినుద్దీన్ | ఖాజా మొహినుద్దీన్ | | |
| | షేక్ జహంగీర్ పాషా తండ్రి షేక్ మహబూబ్ అలీ | షేక్ జహంగీర్ పాషా తండ్రి షేక్ మహబూబ్ అలీ | | |
| | షేక్ మగ్బుల్ పాషా తండ్రి షేక్ మహబూబ్ అలీ | షేక్ మగ్బుల్ పాషా తండ్రి షేక్ మహబూబ్ అలీ | | |
| | షేక్ మునీర్ పాషా తండ్రి షేక్ మహబూబ్ అలీ | షేక్ మునీర్ పాషా తండ్రి షేక్ మహబూబ్ అలీ | | |
| | గౌసియా బేగం భర్త షేక్ మహబూబ్ అలీ | గౌసియా బేగం భర్త షేక్ మహబూబ్ అలీ | | |
| | మేకల లక్ష్మ మ్మ భర్త బాలయ్య | మేకల లక్ష్మ మ్మ భర్త బాలయ్య | | |
| | గుంటిమీది అశోక్ తండ్రి సత్తయ్య | గుంటిమీది అశోక్ తండ్రి సత్తయ్య | | |
| | గుంటిమీది మహేందర్ తండ్రి సత్తయ్య | గుంటిమీది మహేందర్ తండ్రి సత్తయ్య | | |
| | గుంటిమీది నర్సింగ్ రావు తండ్రి సత్తయ్య | గుంటిమీది నర్సింగ్ రావు తండ్రి సత్తయ్య | | |
| | గుంటిమీది సంతోష్ తండ్రి సత్తయ్య | గుంటిమీది సంతోష్ తండ్రి సత్తయ్య | | |
| | గుంటిమీది సహదేవ్ తండ్రి సత్తయ్య | గుంటిమీది సహదేవ్ తండ్రి సత్తయ్య | | |
| | అంబటి బుచ్చయ్య తండ్రి ముత్తయ్య | అంబటి బుచ్చయ్య తండ్రి ముత్తయ్య | | |
| | అంబటి యాదమ్మ భర్త బుచ్చయ్య | అంబటి యాదమ్మ భర్త బుచ్చయ్య | | |
| | అంబటి శ్రీనివాస్ తండ్రి బుచ్చయ్య | అంబటి శ్రీనివాస్ తండ్రి బుచ్చయ్య | | |
| | జంగ సంతోష్ తండ్రి ప్రభాకర్ | జంగ సంతోష్ తండ్రి ప్రభాకర్ | | |
| | చిత్రాల బస్వయ్య తండ్రి స్వామి | చిత్రాల బస్వయ్య తండ్రి స్వామి | | |
| | లింగాల బాలకిషన్ తండ్రి సాంబయ్య | లింగాల బాలకిషన్ తండ్రి సాంబయ్య | | |
| | లింగాల లక్ష్మి నారాయణ తండ్రి సాంబయ్య | లింగాల లక్ష్మి నారాయణ తండ్రి సాంబయ్య | | |
| | రక్షాని రామయ్య తండ్రి పెంటయ్య | రక్షాని రామయ్య తండ్రి పెంటయ్య | | |
| | చిత్రాల బస్వయ్య తండ్రి ఆగయ్య | చిత్రాల బస్వయ్య తండ్రి ఆగయ్య | | |
| | చిత్రాల యాదగిరి తండ్రి ఆగయ్య | చిత్రాల యాదగిరి తండ్రి ఆగయ్య | | |
| | చిత్రాల యాదగిరి తండ్రి నర్సింహా | చిత్రాల యాదగిరి తండ్రి నర్సింహా | | |
| | చిత్రాల మల్లేష్ తండ్రి నర్సింహా | చిత్రాల మల్లేష్ తండ్రి నర్సింహా | | |
| | చిత్రాల బస్వలింగం తండ్రి నర్సింహా | చిత్రాల బస్వలింగం తండ్రి నర్సింహా | | |
| | కాపర్తి రమేష్ | కాపర్తి రమేష్ | | |
| | లింగాల దయానంద్ తండ్రి అంజయ్య | లింగాల దయానంద్ తండ్రి అంజయ్య | | |
| | బిజిలి శ్రవణ్ కుమార్ తండ్రి యాదగిరి | బిజిలి శ్రవణ్ కుమార్ తండ్రి యాదగిరి | | |
| | లింగాల లక్ష్మి నారాయణ తండ్రి అంజయ్య | లింగాల లక్ష్మి నారాయణ తండ్రి అంజయ్య | | |
| | ఎలిగే స్వప్న భర్త శ్రీను | ఎలిగే స్వప్న భర్త శ్రీను | | |
| | గొలనుకొండ నర్సింహా తండ్రి లక్ష్మ య్య | గొలనుకొండ నర్సింహా తండ్రి లక్ష్మ య్య | | |
| | అంబటి బస్వాయ్య తండ్రి బాలయ్య | అంబటి బస్వాయ్య తండ్రి బాలయ్య | | |
| | కొమ్ము రామయ్య తండ్రి గోపయ్య | కొమ్ము రామయ్య తండ్రి గోపయ్య | | |
| | గుంటిమీది చంద్రయ్య తండ్రి నర్సయ్య | గుంటిమీది చంద్రయ్య తండ్రి నర్సయ్య | | |
| | మేకల బాలయ్య తండ్రి శంకరయ్య | మేకల బాలయ్య తండ్రి శంకరయ్య | | |
| | బెజవాడ యాదమ్మ భర్త రాములు | బెజవాడ యాదమ్మ భర్త రాములు | | |
| 538 ఖుష్కీ / పట్టా | పులిపలుపుల సుధాకర్ తండ్రి రామాచారి | పులిపలుపుల సుధాకర్ తండ్రి రామాచారి | | రేగు చెట్లు (01), శీతాఫలము చెట్లు (13), కొబ్బరి చెట్లు (15), మామిడి (05), ఫెన్సింగ్ పోల్స్ (140), ఐరన్ గేట్లు (02) ఫెన్సింగ్ పోల్స్ (155), ఐరన్ గెట్ (01), వైర్ మేష్ (01) |
| | మట్ట ఆంజనేయులు తండ్రి సత్తయ్య | మట్ట ఆంజనేయులు తండ్రి సత్తయ్య | | |
| 540 ఖుష్కీ / పట్టా 1.18 | అల్వ బసవ రెడ్డి తండ్రి వీరారెడ్డి | అల్వ బసవ రెడ్డి తండ్రి వీరారెడ్డి | 1.18 | వేప (01), మోదుగ (04), శిష్యు (03), నెమలి నార (01). నల్లంగి (01), శీతాఫలం (12) |
| | అల్వ యాదమ్మ భర్త రామ్‌రెడ్డి | అల్వ యాదమ్మ భర్త రామ్‌రెడ్డి | | |
| | అల్వ శ్రీకాంత్ రెడ్డి తండ్రి రాం రెడ్డి | అల్వ శ్రీకాంత్ రెడ్డి తండ్రి రాం రెడ్డి | | |
| | అల్వ లింగా రెడ్డి తండ్రి రాంరెడ్డి | అల్వ లింగా రెడ్డి తండ్రి రాంరెడ్డి | | |
| | అల్వ బల్వంత రెడ్డి తండ్రి రాం రెడ్డి | అల్వ బల్వంత రెడ్డి తండ్రి రాం రెడ్డి | | |
| | అల్వ కిష్టారెడ్డి తండ్రి వీరారెడ్డి | అల్వ కిష్టారెడ్డి తండ్రి వీరారెడ్డి | | |
| | అల్వ అంజిరెడ్డి తండ్రి వీరారెడ్డి | అల్వ అంజిరెడ్డి తండ్రి వీరారెడ్డి | | |
| 541 ఖుష్కీ / పట్టా 0.32 | తెల్జూరి బిక్షపతి తండ్రి అచ్చయ్య | తెల్జూరి బిక్షపతి తండ్రి అచ్చయ్య | 0.32 | |
| | తెల్జూరి ఆంజనేయులు తండ్రి అచ్చయ్య | తెల్జూరి ఆంజనేయులు తండ్రి అచ్చయ్య | | |
| 542 ఖుష్కీ / పట్టా 1.15 | ఎం కావ్య తండ్రి నరేంద్రనాథ్ రెడ్డి | ఎం కావ్య తండ్రి నరేంద్రనాథ్ రెడ్డి | 1.15 | బోర్ వెల్ (01), ఫెన్సింగ్ కడీలు (11), శీతాఫలము (04) |
| | చిర్రబోయిన నీలా భర్త కృష్ణ యాదవ్ | చిర్రబోయిన నీలా భర్త కృష్ణ యాదవ్ | | |
| | ఎం వి నరేంద్రనాథ్ రెడ్డి తండ్రి చంద్రశేఖర్ | హౌస్ సైట్స్ | | |
| | చిర్రబోయిన నీల భర్త కృష్ణ యాదవ్ | | | |
| | మురళీమోహన్ రెడ్డి భర్త రాంరెడ్డి | | | |
| | పొట్టేళ్ళ శ్యామ్ కుమార్ తండ్రి సత్యనారాయణ | | | |
| | కసిరెడ్డి రమాదేవి తండ్రి నరసింహా రెడ్డి | తెల్జూరి అచ్చయ్య తండ్రి ధర్మయ్య | | |
| 545 ఖుష్కీ/ పట్టా 0.32 | బి. మురళీ మోహన్ రెడ్డి తండ్రి రాంరెడ్డి | హౌస్ సైట్స్ | 0.32 | మోదుగ చెట్లు (03) |
| | యం. వి. నరేంద్రనాథ్ రెడ్డి తండ్రి చంద్రశేకర్ రెడ్డి | హౌస్ సైట్స్ | | |
| 546 ఖుష్కీ/ పట్టా 0.13 | ఎం కావ్య తండ్రి నరేంద్రనాథ్ రెడ్డి | ఎం కావ్య తండ్రి నరేంద్రనాథ్ రెడ్డి | 0.13 | |
| 548 ఖుష్కీ / పట్టా 0.34 | ఎం కీర్తి భర్త శశిధర్ రెడ్డి | హౌస్ సైట్స్ | 0.34 | పాలకుడి చెట్లు (01), మోదుగ (05), శీతాఫలం (07), తాటి(01) |
| 588 ఖుష్కీ / పట్టా 0.1950 | నోముల రాంరెడ్డి తండ్రి ఎల్లారెడ్డి | నోముల రాంరెడ్డి తండ్రి ఎల్లారెడ్డి | 0.1950 | తాటి చెట్లు (09), ఈత చెట్లు (01) |
| | పోరెడ్డి రామ్ సుభాష్ రెడ్డి తండ్రి సుధాకర్‌రెడ్డి | పోరెడ్డి రామ్ సుభాష్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి | | |
| 589 ఖుష్కీ / పట్టా 0.02 | గోల్డెన్ ఫారెస్ట్ | గోల్డెన్ ఫారెస్ట్ | 0.02 | శీతాఫలం చెట్లు (09) రేగు చెట్లు (05) తాటి చెట్టు (01), నెమలి వార (04), రావి చెట్టు (01), మర్రి చెట్టు (01) |
| | మంతెన జయలక్ష్మి భర్త రాజశేఖర్ | మంతెన జయలక్ష్మి భర్త రాజశేఖర్ | | |
| | కె సత్యనారాయణ రాజు తండ్రి రాజామ్ రాజు | కె సత్యనారాయణ రాజు తండ్రి రాజామ్ రాజు | | |
| | అవదుల రాఘవందన రాజు తండ్రి రామలింగం | అవదులు రాఘవందన రాజు తండ్రి రామలింగం | | |
| | రోహిణి మినరల్స్ పివిటి లిమిటెడ్ | రోహిణి మినరల్స్ పివిటి లిమిటెడ్ | | |
| | అంకం భవాని భర్త కృష్ణస్వామి | అంకం భవాని భర్త కృష్ణస్వామి | | |
| | | మొత్తం : | 14.16 | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునారావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళనందు చూసుకొనవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి

DIPR RO NO. 560/LA/PP/Advt/Pub/2025-26


# 'ఎఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్'గా తెలంగాణ

### జాగర్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభించిన ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణను 'ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్'గా మార్చడమే తమ ప్రభుత్వ సంకల్పమని, ఆ దిశగా పకడ్బందీ కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైటెక్ సిటీలో అమెరికాకు చెందిన ప్రముఖ ఎంటర్‌ప్రైజ్ ప్రొక్యూర్‌మెంట్, సప్లయర్ కొలాబరేషన్ సంస్థ జాగర్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి)ను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'ఒక్క టెక్నాలజీనే కాకుండా అన్ని రంగాలకు చెందిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారింది. ఈ జాబితాలో జాగర్ కూడా చేరడంతో తెలంగాణ బ్రాండ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది. కొత్తగా ప్రారంభమైన ఈ జీసీసీ ద్వారా కొత్తగా 180 మందికి ఉపాధి లభిస్తుంది. రాబోయే రోజుల్లో ఆ సంఖ్య 500కు చేరుతుంది' అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'జాగర్ ఏఐ ప్లాట్ ఫాం, ఏఐ ఆధారిత ప్రొక్యూర్‌మెంట్ పరిష్కారాల అభివృద్ధికి ఈ జీసీసీ ఒక వ్యూహాత్మక కేంద్రంగా పనిచేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా తయారీ, విద్య, ఎఫ్ఎంసీజీ, రిటైల్ తదితర రంగాలకు సాఫ్ట్‌వేర్, క్లౌడ్ ఆపరేషన్ సేవలను అందిస్తుంది' అని తెలిపారు. 'జీసీసీల ఏర్పాటుకు తెలంగాణ అనుకూలం. దేశంలోనే ఎక్కడా లేని విధంగా గతేడాదిలో 70 జీసీసీలు హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది 100 జీసీసీలను కొత్తగా ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని చెప్పారు. 'ఏఐ రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు ప్రత్యేకంగా ఏఐ సిటీని అభివృద్ధి చేయనున్నాం. ప్రపంచానికి ఏఐ నిపుణులను అందించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ యూనివర్సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేయబోతున్నాం' అని చెప్పారు. కార్యక్రమంలో జాగర్ సీఈఓ ఆండ్రూ రోస్కో, చీఫ్ డిజిటల్ & ఏఐ ఆఫీసర్ – డెవలప్‌మెంట్ గోపీనాథ్ పోలవరపు, చీఫ్ కస్టమర్ ఆఫీసర్ ట్రాయ్ మేయర్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కుటుంబంలో విభేదాలు ఓ పెద్ద డ్రామా

### పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దోచుకున్న సొమ్మును పంచుకోవడంలో వచ్చిన విభేదాల కారణంగానే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను సస్పెండ్ చేశారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. తెలంగాణ జాతిపితగా చెప్పుకునే కెసిఆర్ తన సొంత కుటుంబ సమస్యలను కూడా పరిష్కరించుకోలేని బలహీనమైన పరిస్థితుల్లో ఉన్నారని ఎద్దేవా చేశారు. సచివాలయంలో మీడియాతో మంత్రి చిట్ చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ అంతా ఒక పెద్ద రాజకీయ కుటుంబ డ్రామాగా ఆమే అభివర్ణించారు. గతంలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని కవిత విమర్శించినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోని బిఆర్ఎస్, హరీశ్‌రావు, సంతోష్‌రావులపై ఆరోపణలు చేయగానే సస్పెండ్ చేసిందని ఆమె గుర్తు చేశారు. కెసిఆర్ కుటుంబంపై అవినీతి మచ్చ పడగానే కవితను సస్పెండ్ చేశారన్నారు. రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో హరీశ్ రావు పనిచేస్తున్నారని కవిత మాట్లాడటం రాజకీయ అజ్ఞానానికి నిదర్శనమని మంత్రి సీతక్క విమర్శించారు. 2018 ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని ఓడగొట్టడానికి హరీశ్ రావు కొడంగల్‌లో వందల కోట్లు ఖర్చు చేశారని ఆమె గుర్తు చేశారు. నిజంగా రేవంత్ రెడ్డి హరీశ్‌ను కాపాడాలనుకుంటే, కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎందుకు విచారణకు ఆదేశిస్తారని కవితను మంత్రి ప్రశ్నించారు. కాళేశ్వరం అవినీతిలో హరీష్ రావుది పెద్ద చేయి అని, అందుకే ఆ ప్రాజెక్టుపై సిబిఐ విచారణకు అప్పగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కాళేశ్వరంలో వేల కోట్ల అవినీతి జరిగిందని కవితే అంగీకరించారన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన వేల కోట్ల అవినీతి బయటపడటంతో కెసిఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు మొదలయ్యాయని మంత్రి సీతక్క అన్నారు. అవినీతి, అక్రమ సంపాదన పంపిణీలో వచ్చిన తేడాల కారణంగానే కుటుంబ సభ్యులు గొడవ పడుతున్నారని ఆమె ఆరోపించారు.

#### కెటిఆర్ ప్రోద్బలం లేకుండా కవిత సస్పెన్షన్ సాధ్యమా ?

కెటిఆర్ ప్రోత్సాహం లేకుండా కవితను సస్పెండ చేయడం అసాధ్యమని సీతక్క అభిప్రాయం వ్యక్తం చేశారు. మొదట కెటిఆర్‌ను టార్గెట్ చేసిన కవిత, ఇప్పుడు హరీశ్ రావు, సంతోష్ రావులను లక్ష్యంగా చేసుకున్నారని ఆమె చెప్పారు. కవిత సస్పెన్షన్ బిఆర్ఎస్ అంతర్గత వ్యవహారమైనప్పటికీ, ఆమెను సస్పెండ్ చేసి సంబరాలు చేసుకోవడం, పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టడం విడ్డూరమన్నారు.



#### కవిత దిష్టిబొమ్మ దహనం దురదృష్టకరం

కెసిఆర్ కుటుంబ సభ్యులను ఎవరూ నమ్మరని సీతక్క అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఖతం చేయడానికి ప్రయత్నించి, కాంగ్రెస్ నేతలను చేర్చుకున్నారని ఆమె ఆరోపించారు. పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేస్తే చేశారు కానీ, ఆమె దిష్టిబొమ్మను దగ్ధం చేయడం దురదృష్టకరమని సీతక్క అన్నారు.


# కృత్రిమ మేధలో (ఎఐ) జర్నలిస్టుల నైపుణ్యాల పెంపే లక్ష్యం

### తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి

### ఏజెంటిక్ ఎఐ యుగంలో ఉన్నాం, ఎఐ పరిజ్ఞానం తప్పనిసరి కానీ, ఎఐ వల్ల అనేక ప్రమాదాలూ ఉన్నాయ్


### ఎఐ సాంకేతికతపై లోతైన నైపుణ్యం కలిగిన అంతర్జాతీయ ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి





**ప్రజాపక్షం/హైదరాబాద్:** జర్నలిజం రంగంలో కూడా కృత్రిమ మేధ (ఎఐ)ని విరివిగా ఉపయోగిస్తున్న నేపథ్యంలో ఎఐలో జర్నలిస్టుల నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ, అదిరా డాటా లీడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో కృత్రిమ మేధలో (ఎఐ), టూల్స్, టెక్నిక్స్ వర్క్ షాప్‌ను బుధవారం హైదరాబాద్ నాంపల్లిలోని మీడియా అకాడమి ఆడిటోరియంలో నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల ప్రముఖ దినపత్రికలు, టీవీ ఛానల్స్‌కు చెందిన 100 మందికి పైగా జర్నలిస్టులు ఈ వర్క్ షాప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిజం రంగంలో ఎఐని విస్తృతంగా వినియోగిస్తుండడంతో న్యూస్ రూమ్‌లు పరివర్తన చెందినందున జర్నలిస్టులు కూడా ఎఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజంలో భాగంగా డిజిటల్ మీడియా, సోషల్ మీడియాలో ఎఐని జర్నలిస్టులు వృత్తిలో భాగంగా ఉపయోగించుకుని రిపోర్టింగ్‌లో సులభతరమైన పద్ధతులను పాటించి తక్కువ సమయంలోనే ఎక్కువ అంశాలను పాఠకులకు, వీక్షకులకు అందించవచ్చని తెలిపారు. ఎఐ సాంకేతికతపై లోతైన నైపుణ్యం ఉన్న అంతర్జాతీయ శిక్షకులు ఉడుముల సుధాకర్ రెడ్డిని ఎఐ పట్ల జర్నలిస్టులకు అవగాహన పెంచేందుకు ఆహ్వానించినట్లు తెలిపారు. దేశంలో వివిధ ప్రాంతాలలో ఎఐ శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు ఎఐలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటి ప్రయత్నం అన్నారు. ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టు కూడా నిత్య విద్యార్థిలాగా ఉండాలని, తాను ఇప్పటికీ నిత్యం ఏదో ఒకటి నేర్చుకుంటూ నిత్య విద్యార్థిగానే కొనసాగుతున్నానని తన వృత్తి జీవితం గురించి వివరించారు. ఎఐ శిక్షణలో భాగంగా ఎఐ టూల్స్ ఉపయోగాలు, ప్రమాదాలు, ఎఐ పద్ధతులు, నియమనిబంధనలు, ప్రాథమిక అంశాల గురించి విస్తృతంగా వివరించారు. ఆటోమేషన్‌లో భాగంగా ఎఐ ఏజెంట్స్ వస్తున్నాయని, దీని ద్వారా రానున్నకాలంలో వివిధ రకాల ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన తెలియజేశారు. చాట్ జిపిటి, పెర్ప్లెక్సిటీ, నోట్‌బుక్ ఎల్ ఎం, గూగుల్, జెమిని ఎఐ, మిడ్ జర్నీ, సోరా, విఇఓ3, తదితర టూల్స్‌ను పరిచయం చేసి జర్నలిస్టులు ఎలా ఉపయోగించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఉదాహరణల ద్వారా అవగాహన కలిగించారు. ఎఐ నైతిక నియమాలు తదితర అంశాలకు లోబడి జర్నలిస్టులు బాధ్యతాయుతంగా కృత్రిమ మేధ పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు రూ.50 వేలు అందించాలి



రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో పంట పొలాల పరిశీలన

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పంట నష్టం అందించాలని రాష్ట్ర రైతు సంఘం నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, ఉపాధ్యక్షులు కంజర భూమన్న కోరారు. బుధవారం నవీపేట్ మండలంలో కోస్లీ, మిట్టాపూర్, ఫకీరాబాద్ గ్రామాలలో గోదావరి నది పరివాహక ప్రాంత రైతుల పంట పొలాలను అకాల వరదల కారణంగా 5 వేల ఎకరాలపై నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమన్న, రాష్ట్ర కోశాధికారి నరేంద్రప్రసాద్‌లతో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడికె రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు రామదాసుల ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం నాయకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమన్నలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆగస్టు మాసంలో అకాల వర్షాలతో వాగులు, నదులు పొంగిపొర్లాయని జిల్లాలో అకాల వర్షాల కారణంగా అనేక గ్రామాలలో పంట పొలాలు నీటమునిగాయని, జిల్లా రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో వరదలతో నష్టపోయిన రైతుల పంట పొలాలను పంట నష్టాన్ని పరిశీలించామన్నారు. ఈ సందర్భంగా రైతులు ప్రధానంగా కోస్లీ, మిట్టాపూర్, తాడ్‌బిలోలి, బోర్గాం, నీలా, కందకుర్తి, యాంచ, నందిగాం, బోధన్ మండలంలోని కందుగావ్, బికినీల్లి, హున్సా, మంత్రన్న గ్రామాల్లో గోదావరి పరివాహక ప్రాంత రైతులు నదీ ప్రవాహంతో 5 ఎకరాలు పంట పొలాలు నీట మునిగాయి. ఈ ప్రాంతంలో కౌలు రైతులు ఎక్కువగా ఉండటం జరిగిందన్నారు. రైతు పెట్టుబడులు ఎకరానికి 30 వేలపై పెట్టిన వారు నోటికి వచ్చిన పంట వరదల పాలైనందున ప్రభుత్వం వెంటనే గ్రామస్థాయిలో అధికారులతో సర్వే నిర్వహించి ప్రతి ఎకరానికి 50 వేల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కోస్లీ గ్రామంలో అలీసాగర్ లిఫ్ట్ వద్ద వంతెన నిర్మించాలన్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవటంతో యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా నాయకులు సాయగౌడ్, హుస్సేన్, కోస్లీ గ్రామ రైతులు పాల్గొన్నారు.


**కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా**

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

మున్సిపల్ కమిషనర్, కొంపల్లి మున్సిపాలిటీ, ఎంజిఎఫ్ ఫండ్ 2025-26 కింద కింది అభివృద్ధి పనుల కోసం టెండర్ నోటీసు నెం.261/E1/KMC/2025, తేదీ:03.09.2025 ద్వారా ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ కింద టెండర్‌ను ఆహ్వానించడమైనది. పనుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

1. మొత్తం పనుల సంఖ్య : (7) పనుల సంఖ్య.
2. పనుల మొత్తం విలువ : 32.85 లక్షలు
3. బిడ్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ : 03.09.2025న మ.3.30గం.లకు
4. బిడ్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ ముగింపు తేదీ : 10.09.2025న మ.3.00గం.లకు
5. బిడ్ ప్రారంభ తేదీ : 10.09.2025న మ.3.30గం.లకు
6. కార్యాలయ చిరునామా : మున్సిపల్ కమిషనర్,

సంప్రదించవలసిన కార్యాలయం : కొంపల్లి మున్సిపాలిటీ.
సెల్ నంబర్: 9491388409/9963641985/7997994234.

సం/- కమిషనర్
కొంపల్లి మున్సిపాలిటీ

DIPR R.O. No. : 7549-PP/CL/ADVT/1/2025-26, Date: 03-09-2025



**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
hmda Growing Global
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్.

పబ్లిక్ నోటీసు

ప్రణాళిక విభాగం

ఫైల్ నెం. 000676/HMDA/00122/DWBP/SKP1/2025-ADD.

M/S సుపాధ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి కొల్లూరి బ్రహ్మయ్య మరియు ఇతరులు గతంలో సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం వెలిమెల గ్రామం లో సర్వే నెంబర్లు 122, 123, 148, 150 నుండి 162, 165 నుండి 169, 177 నుండి 183, 186 నుండి 188 వరకు గేటెడ్ కమ్యూనిటీ విల్లాల ప్రాజెక్ట్ కింద గృహనిర్మాణంతో కూడిన డ్రాఫ్ట్ లేఔట్ ఆమోదం కోసం దరఖాస్తు చేసుకుని ఉన్నారు. 173787.21 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాజెక్టును ఫైల్ నెంబర్ TS/005071/SKP/Plg/HMDA/2022 ద్వారా తేదీ 04.01.2023న ఆమోదించబడింది.

M/S సుపాధ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి కొల్లూరి బ్రహ్మయ్య మరియు ఇతరులు తేదీ 06.02.2025 న సమర్పించిన దరఖాస్తు ద్వారా సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం వెలిమెల గ్రామం వద్ద సర్వే నెంబర్లు 117/P, 119/P, 120, 122, 123, 148, 149/P నుండి 169/P, 177 నుంచి 183, 186 నుండి 196/Pలలో 244545.08 చదరపు మీటర్ల పొడిగింపు గ్రౌండ్ +2 అప్పర్ ఫ్లోర్లు, 1 సెల్లార్+ 1 గ్రౌండ్+2 అప్పర్ ఫ్లోర్లు, 2సెల్లార్స్ +1 గ్రౌండ్+ 3 అప్పర్ ఫ్లోర్లు క్లబ్ హౌస్‌తో గేటెడ్ కమ్యూనిటీ కింద గృహనిర్మాణానికి (కాంపౌండ్ వాల్‌తో) సవరించబడిన డ్రాఫ్ట్ లేఔట్ ఆమోదం కోసం దరఖాస్తు చేసుకుని ఉన్నారు.

అందువల్ల, వెలిమెల గ్రామంలో ఉన్న సర్వే నెంబర్లు117/P, 119/P, 120, 122, 123, 148, 149/P, నుండి 162, 165 నుండి 169/P, 177నుంచి 183, 186 నుండి 196/P వరకు ఉన్నటువంటి రివైజ్డ్ డ్రాఫ్ట్ లేఔట్ యొక్క ఫ్లాట్ యజమానులు /కొనుగోలుదారులు/ అగ్రిమెంట్ హోల్డర్లు ఈ నోటీస్ ప్రచురించిన తేదీ నుండి 15 రోజులలోపు వారి నుంచి ఎలాంటి అభ్యంతరాలు /సూచనలు ఉన్నా ఈ కార్యాలయానికి లిఖితపూర్వక ంగా దాఖలుచేయవచ్చు. పైన పేర్కొన్న వ్యవధిలోపు ఎటువంటి అభ్యంతరాలు/ సూచనలు వారి నుంచి అందని పక్షంలో సవరించిన డ్రాఫ్ట్ లేఔట్ ఆమోదం కోసం దరఖాస్తును అభ్యర్థించండి. రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలం వెలిమెల గ్రామం వద్ద ఉన్న సర్వే నెంబర్లు 117/P, 119/P, 120, 122, 123, 148, 149/P నుండి 162, 165 నుండి 169/P, 177 నుంచి 183, 186 నుండి 196/P లలో 244545.08 చదరపు మీటర్ల పొడిగింపు రివైజ్ డ్రాఫ్ట్ లేఔట్ దరఖాస్తు ఆమోదం ఈ కార్యాలయంలో అందుబాటులో ఉన్న మెటీరియల్ పేపర్ల ఆధారంగా పరిగణించబడుతుంది.

సం/- మెట్రోపాలిటన్ కమిషనర్ తరపున
డైరెక్టర్ ప్లానింగ్-II, HMDA.

DIPR R.O. No. : 7609-PP/CL/ADVT/1/2025-26, Date: 03-09-2025



# జనరల్

STATE & REGIONAL NEWS

## విదేశీయులు పారిపోకుండా పాలసీ రూపొందించాలి : కేంద్రాన్ని కోరిన 'సుప్రీం'

**న్యూఢిల్లీ :** మోసం కేసులో నిందితుడుగా ఉన్న ఓ విదేశీయుడు బెయిల్‌పై తప్పించుకుని పరారీలో ఉన్నాడని తెలుసుకున్న అత్యున్నత న్యాయస్థానం ఈ విషయమై స్పందించింది. దేశంలో నేరాలకు పాల్పడుతున్న విదే శీయులు 'న్యాయం నుంచి పారిపోకుండా ఉండేలా' ఒక పాలసీని రూపొం దించాల్సిన అవసరం ఉందని కేంద్రాన్ని కోరింది. నిందితుడు అలెక్స్ డేవిడ్‌కు జార్ఖండ్ హైకోర్టు 2022 మేలో బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వు లు జారీచేసింది. అయితే సుప్రీంకోర్టు ఆ ఉత్తర్వులను గతఏడాది డిసెంబరు 4న పక్కనపెట్టింది. న్యాయమూర్తులు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఆగస్టిన్ జార్జి మాసిహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చినప్పుడు, దేశంలో నేరారోపణ ఎదుర్కొంటున్న నైజీరియా జాతీయుడిని అప్పగించడంపై భారతదేశంనైజీరియా దేశాల మధ్య ఎలాంటి ద్వైపాక్షిక ఒప్పందం ఏదీ జరుగలేదని స్పష్టంచేసింది.

## జస్టిస్ ఘోష్ కమిషన్ రిపోర్టు ఎలా అందింది

### రిటైర్డు ఐఏఎస్ జోషిని అడిగిన హైకోర్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టు మీకు ఎలా అందిందో చెప్పాలని ఇరిగేషన్ శాఖ మాజీ ముఖ్యకార్యదర్శి, రిటైర్డు ఐఏఎస్ అధికారి శైలేంద్ర కుమార్ జోషిని హైకోర్టు ప్రశ్నించింది. దీనిపై 10న జరిగే విచారణలో చెప్పాలంది. జస్టిస్ ఘోష్ కమిషన్ రిపోర్టు అమలును నిలిపివేయాలంటూ జోషి దాఖలు చేసిన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌డివిజన్ బెంచ్ బుధవారం విచారించింది. కమిషన్ కాపీ ఎలా అందిందని హైకోర్టు ప్రశ్నకు పిటిషనర్ లాయర్ స్పందిస్తూ, ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని, ఆన్‌లైన్‌లో రిపోర్టు ఉందని చెప్పారు. దీనిపై హైకోర్టు, అసెంబ్లీలో పెడితే ఎమ్మెల్యేలకే రిపోర్టు అందుతుందని, ఆన్‌లైన్‌లో రిపోర్టు తీసేయాలని గతంలోనే ఆదేశించామని చెప్పింది. ఈ వ్యవహారంపై అఫిడవిట్ దాఖలు చేస్తామని న్యాయవాది అన్నారు. అప్పటివరకు కమిషన్ రిపోర్టు ఆధారంగా చర్యలు తీసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే కేసీఆర్, హరీశ్‌లకు వెసులుబాటు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించిందని, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం ఉందని లేకపోతే పిటిషనర్ ప్రతిష్టకు నష్టం జరుగుతుందని చెప్పారు. కమిషన్ యాక్ట్‌లోని సెక్షన్ 8(బి), 8(సి) కింద నోటీసు ఇవ్వలేదని, సాక్షిగా పిలిచిన కమిషన్ ఏకపక్షంగా ఆరోపణలు చేస్తూ రిపోర్టు ఇచ్చిందన్నారు. విధుల నిర్వహణ సరిగా చేయలేదని కమిషన్ తేల్చడం ఏకపక్షమన్నారు. దీనిపై ప్రభుత్వ స్పందిస్తూ, గతంలో ఆన్‌లైన్‌లో ప్రభుత్వం రూపొందించిన కమిషన్ ఇచ్చిన రిపోర్టును బీఫ్ చేయించినది ఉండేదని, హైకోర్టు ఆర్డర్ తర్వాత దానిని తొలగించామని చెప్పారు. విచారణ ఈనెల 10కి వాయిదా పడింది.




## గిగ్ వర్కర్లకు ఈ-శ్రామ్ నమోదు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** శంషాబాద్‌లోని ఆర్‌జిఐ విమానాశ్రయంలో కార్మిక సంక్షేమం కోసం ఈశ్రామ్ నమోదు శిభిరం నిర్వహించడం శుభపరిణామమని డిటిఎన్‌బిడబ్ల్యూఇడి హైదరాబాద్ ప్రాంతీయ డైరెక్టర్ ఇన్‌చార్జ్ ఎం.ఆర్.దేశ్‌పాండే అన్నారు. ఇక్కడి విమానాశ్రయంలో బుధవారం గిగ్, ప్లాట్ ఫారమ్ కార్మికుల కోసం ఈశ్రామ్ నమోదు శిభిరంను డిటిఎన్‌బిడబ్ల్యూఇడితో కలిసి టిజిపిడబ్ల్యూయు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేశ్‌పాండే మాట్లాడుతూ.. భారతదేశంలోని అత్యంత రద్దీగల విమానాశ్రయాలలో ఒకటైన ఈ విమానాశ్రయంలో ఈశ్రామ్ ద్వారా గిగ్, ప్లాట్‌ఫారమ్ వర్కర్లు భవిష్యత్తుకు రక్షణ కలిగించే ప్రభుత్వ పథకాలతో అనుసంధానమవుతారని అన్నారు.టిజిపిడబ్ల్యూయు వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలాహుద్దీన్ మాట్లాడుతూ.. గిగ్, ప్లాట్‌ఫారమ్ వర్కర్లు ఆర్‌జిఐఎలో ప్రయాణికుల సేవలందిస్తున్నారని, ఈ శిబిరం డ్రైవర్లు , డెలివరీ భాయ్‌ల భద్రత హక్కులను బలోపేతం చేయడానికి ఒక ముందడుగు అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు, యాప్ ఆధారిత గిగ్ వర్కర్లు ఈశ్రామ్ పోర్టల్లో నమోదు చేసుకొని, ముఖ్యమైన సామాజిక భద్రతా ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు, కార్మిక రక్షణలు పొందేలా చేస్తుందన్నారు.

## జర్మనీతో రక్షణ సహకారం బలోపేతం

### భారత్-ఇయు వాణిజ్య ఒప్పందంపై చర్చలు

### విదేశాంగమంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ:** ఉగ్రవాద దాడుల నుంచి తమ ప్రజలను కాపాడుకునేందుకు భారత్‌కు పూర్తి ఆత్మరక్షణ హక్కు ఉందని జర్మనీ స్పష్టం చేసింది. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంలో ఉన్న న్యాయాన్ని తాము అర్థం చేసుకున్నామని తెలిపింది. భారత పర్యటనకు వచ్చిన జర్మనీ విదేశాంగ మంత్రి జోహాన్ వాడెఫుల్‌తో బుధవారం న్యూఢిల్లీలో జరిగిన సమావేశం అనంతరం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ విషయాలను మీడియాకు వెల్లడించారు. జర్మనీ మంత్రి వాడెఫుల్ స్వయంగా భారత్ ఆత్మరక్షణ హక్కు గురించి స్పష్టంగా మాట్లాడారని జైశంకర్ తెలిపారు. గత ఏప్రిల్‌లో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ఆయన గుర్తుచేశారు. ఈ ఆపరేషన్ అనంతరం జూన్‌లో జర్మనీలో పర్యటించిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బందానికి ఘనస్వాగతం లభించిందని చెప్పారు. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని జర్మనీ అర్థం చేసుకోవడాన్ని తాము ఎంతగానో గౌరవిస్తామని జైశంకర్ పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రతా సహకారం కూడా గణనీయంగా పెరిగిందని జైశంకర్ అన్నారు. గతేడాది జరిగిన 'తరంగ్ శక్తి' వైమానిక విన్యాసాల్లో జర్మనీ పాల్గొనడాన్ని, వారి నౌకలు గోవాకు రావడాన్ని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి భాగస్వామ్యాన్ని మరింత విస్తరించాలని ఇరువురం అంగీకరించినట్లు తెలిపారు. గతంలో రక్షణ రంగంలో ఎదురైన ఎగుమతి నియంత్రణ సమస్యలు ప్రస్తుతం పరిష్కారమయ్యాయని, అనుమతులు వేగంగా వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాల్లోని పలు అంశాలపై విస్తతంగా చర్చించినట్లు జైశంకర్ వివరించారు. రాజకీయ, ఆర్థిక సహకారంతో పాటు పరిశోధన, భవిష్యత్ టెక్నాలజీలు, డిజిటల్, సెమీకండక్టర్లు, విద్య, ఇంధనం వంటి రంగాల్లో కలిసి పనిచేయడంపై చర్చలు జరిగాయి. భారత్ యూరోపియన్ యూనియన్ (ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) త్వరగా పూర్తయ్యేలా జర్మనీ చూపుతున్న చొరవను ఆయన అభినందించారు. అంతర్జాతీయంగా ఉక్రెయిన్ సంక్షోభం, పశ్చిమాసియా, ఇండోపసిఫిక్ ప్రాంతాల్లోని పరిస్థితులపై కూడా ఇరువురు నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు.

### బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో

## జెఎంఎం ఏడెనిమిది సీట్లలో పోటీ?

**న్యూఢిల్లీ :** జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) 2025 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా ఐక్య సంఘటనలో భాగంగా పోటీ చేయాలనే ప్రణాళికలను ప్రకటించింది. ప్రతిపక్ష కూటమి అధ్వర్యంలో రాష్ట్రంలోకి తొలిసారి అడుగుపెడుతోంది. ప్రతిపక్ష సంకీర్ణాలలో చేరడానికి అనేక సార్లు ప్రయత్నించినప్పటికీ, గతంలో స్వతంత్రంగా బీహార్ ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీకి ఈ నిర్ణయం ఒక ప్రధాన వ్యూహాత్మక మార్పును సూచిస్తుంది. గతంలో 2005లో రెండు సీట్లు, 2010లో ఒక సీటు గెలుచుకోవడం ద్వారా స్వల్ప లాభాలు సాధించిన పార్టీ, నాలుగు నియోజకవర్గాల్లో పోటీ చేసినప్పటికీ 2020 ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేదు. ప్రారంభంలో కూటమిలో భాగంగా 12 సీట్లు కోరుతూ వచ్చిన జేఎంఎం ఇప్పుడు తన డిమాండ్‌ను ఏడు లేదా ఎనిమిదికి తగ్గించుకుంది. తారాపూర్, కటోరియా, బంకా, పూర్నియా, ధమ్‌దహా, చకై వంటి నియోజకవర్గాలపై దష్టి సారించింది. కూటమిలో ఐక్యతను నిర్ధారించడానికి జేఎంఎం తక్కువ సీట్లతో సరిపెట్టుకోవచ్చని చెబుతున్నారు. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు తేజస్వి యాదవ్, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీల మధ్య పాట్నాలో జరిగిన చర్చల తర్వాత ఈ చర్య తీసుకున్నారు. సీట్ల కేటాయింపుపై హామీలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ''ఈసారి జేఎంఎం బీహార్‌లో ఇండియా ఐక్య సంఘటనలో భాగంగా పోటీ చేస్తుంది. సీట్ల చర్చలు జరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రతిదీ స్పష్టమవుతుంది' అని జేఎంఎం కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బినోద్ పాండే తెలిపారు. సీట్ల పంపకంపై చివరి దఫా చర్చలు వచ్చే వారం జరగవచ్చని అన్నారు.

# జిహెచ్‌ఎంసి ఆదాయం 'డబుల్'

### భవన నిర్మాణ అనుమతుల్లో గణనీయమైన పురోగతి

### 'బిల్డ్ నౌ' అప్లికేషన్‌తో వేగవంతమైన సేవలు

### ఏప్రిల్ - ఆగస్టు వరకు రూ.759.98 కోట్ల ఆదాయం

### గత ఏడాది ఈ సమయంలో రూ. 399.61 కోట్లు ఆదాయం మాత్రమే

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భవన నిర్మాణ అనుమతుల మంజూరు ద్వారా బల్దియాకు ఆర్థిక తోడ్పటును కలిగిస్తోంది. గత ఏడాది కాలంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరం (2025–26) ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లానింగ్) విభాగం ఆదాయంలో 90 శాతం వృద్ధిని సాధించింది. ఈ ఏడాదిలో కేవలం ఏప్రిల్ మాసం నుంచి ఆగస్టు వరకు రూ. 759.98 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది ఇదే కాలంలో (2024–25) రూ. 399.61 కోట్లు ఆదాయం మాత్రమే ఆదాయం వచ్చింది. గత రెండు సంవత్సరాలుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించింది. కొత్త విధానాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) ఆకర్షించడం, ఆఫీస్ స్పేస్‌ల ఆక్యుపెన్సీ పెరగడం, నివాస గృహాల విక్రయాలు పెరగడం వంటివి ఈ వృద్ధికి ప్రధాన కారణాలుగా అధికారులు చెప్పుతున్నారు. దీనికి తోడు, హెచ్ సిటీ ప్రాజెక్టులలో భాగంగా ప్రభుత్వం ప్రతిపాదించిన బహుళ అంతస్తుల ఫ్లై ఓవర్లు, గ్రేడ్ సెపరేటర్లు, అండర్ పాస్‌లు, జంక్షన్‌ల అభివృద్ధి, రోడ్ల విస్తరణ వంటి మౌలిక సదుపాయాల పనులు కూడా రియల్ ఎస్టేట్ రంగానికి మరింత ఊతం ఇచ్చాయి. జిహెచ్‌ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం ఈ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తూ సంస్థ ఆదాయానికి గణనీయంగా తోడ్పడుతోంది. భవన నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్(ఓసి)ల దరఖాస్తులను 'బిల్డ్ నౌ' అనే ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా ప్రక్రియను నిర్వహిస్తున్నారు. వివిధ కేటగిరుల ద్వారా భవన నిర్మాణ అనుమతుల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇందులో ఇన్‌స్టంట్ రిజిస్ట్రేషన్ ద్వారా భవన నిర్మాణ అనుమతులు 194, ఇన్‌స్టంట్ అప్రూవల్ భవన నిర్మాణ అనుమతులు 3240, ఓసి 161, సింగిల్ విండో ద్వారా భవన నిర్మాణ అనుమతులు 955, ఓసిలు 847, మొత్తం భవన నిర్మాణ అనుమతులు 4389, ఓసిలు 1008 జారీ చేశారు. దీంతో ఆదాయం 90 శాతం పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం (2024–2025) ఇదే కాలంలో సేకరించిన రూ. 399.61 కోట్లతో పోలిస్తే ఇది 90 శాతం పెరుగుదలలో పురోగతి సాధించిందని జిహెచ్ ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ వెల్లడించారు.




**'బిల్డ్ నౌ'అప్లికేషన్ విశేషాలు..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత మార్చి 20న 'బిల్డ్ నౌ'అప్లికేషన్ ఈ ఆదాయ వృద్ధికి ప్రధాన కారణం. గతంలో ఉన్న టిజిబిపాస్ అప్లికేషన్ స్థానంలో వచ్చిన ఈ కొత్త వ్యవస్థ పూర్తిగా ఆన్‌లైన్‌లో, అన్ని సేవలను ఒకే ప్లాట్‌ఫామ్‌పై అందిస్తోంది. దీనితో వాయువేగంతో సేవలు అందిస్తున్నారు. నాణ్యత పెరిగాయి. ముఖ్యమంత్రి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఎప్పటికప్పుడు దరఖాస్తుల పరిశీలన, పరిష్కారంపై సమీక్షలు నిర్వహిస్తూ ఉండటం వల్ల పౌరులకు మరింత సానుకూలమైన, సేవా ఆధారిత సేవలు అందుతున్నాయి. ఈ ఆదాయ వృద్ధి గ్రాఫ్ జిహెచ్‌ఎంసి, ప్రభుత్వ అనుకూల, పౌరస్నేహపూర్వక విధానాలను సూచిస్తోంది. ఈ విధానాలు నగర స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధికి దారితీస్తున్నాయని కమిషనర్ వివరించారు.




## బాచుపల్లి ప్లాట్ల ఈ-వేలానికి విశేష స్పందన

### ప్రీ-బిడ్ సమావేశం విజయవంతం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హెచ్‌ఎండిఏ బాచుపల్లిలో ఈనెల 18న జరగనున్న 70 ప్లాట్ల ఈవేలానికి ముందు నిర్వహించిన ప్రీబిడ్ సమావేశానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని అధికారులు తెలిపారు. బుధవారం బాచుపల్లి లేఔట్ ప్రాంగణంలో ఈ సమావేశం జరిగింది. సమావేశంలో ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి వేలంపాట ప్రక్రియను వివరంగా వివరించారు. ఎంఎస్‌టిసి ప్రతినిధులు ఈ వేలంపాట విధానంపై ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే కెపిఎంజి ప్రతినిధులు ఈ ప్రాంతం వ్యూహాత్మక ప్రాముఖ్యత, భవిష్యత్ అభివృద్ధి అవకాశాలపై ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన వారి సందేహాలను హెచ్‌ఎండిఏ, ఎంఎస్‌టిసి అధికారులు నివృత్తి చేశారు. హెచ్‌ఎండిఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్య ప్రసాద్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కె. శ్రీకాంత్ రెడ్డి, ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగాల సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ ప్రీబిడ్ సమావేశం విజయవంతంగా ముగిసింది. ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఈ వేలంపాట బాచుపల్లి ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగానికి కొత్త ఊపునిస్తుందని అధికారులు అంచనగా ఉంది.



## పెండింగ్ బిల్లులు ఇప్పించండి

### గవర్నర్‌కు సర్పంచుల జెఎసి లేఖ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తమ పెండింగ్ బిల్లులు ఇప్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ బుధవారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు లేఖ రాశారు. తమ సమస్యలు విన్నవించుకునేందుకు అవకాశం కల్పించాలని కూడా లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో పెండింగ్ బిల్లుల కారణంగా అనేకమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని, గత 15 నెలలుగా తెలంగాణ రాష్ట్రంలోని 12,769 మంది సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల కాకపోవడం మాకు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఈ బడ్జెట్ సమావేశంలోనే పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరుతున్నామన్నారు. 2019 నుండి 2024 వరకు పదవిలో ఉన్న సర్పంచుల పదవీ కాలం ముగిసిపోయిందని, అయినప్పటికీ ఇప్పటికీ పెండింగ్ బిల్లులు అందలేదు. ఇప్పటికే 10 సంఖ్య మందికి పైగా సర్పంచులు బిల్లుల సమస్య కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. ఇంకా అనేకమంది కుటుంబాలు ప్రమాదంలో ఉన్నాయని ఆ లేఖలో తెలిపారు.

## అంగన్‌వాడీ టీచర్లకు ఆయాలకు రూ.18వేల వేతనాన్ని అమలు చేయాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి మంత్రి సీతక్కకు విజ్ఞప్తి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా టీచర్లకు, ఆయాలకు తక్షణమే రూ.18వేలు వేతనాలు చెల్లించాలని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)కు విజ్ఞప్తి చేశారు. చాడ వెంకటరెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్ అసోషియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షురాలు సాయీశ్వరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి కరుణకుమారి, రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరి సీతామహాలక్ష్మిలతో కూడిన ప్రతినిధుల బృందం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరుతూ బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి సీతక్క కలిసి వినతి పత్రం అందజేశారు.ఎన్నికల హామీ మేరకు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రూ.18వేల వేతనం చెల్లిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అనేక సార్లు ప్రకటించినప్పటికీ ఇప్పటీ అమలు చేయకపోవడం భావ్యం కాదన్నారు.టీచర్ల, ఆయాల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని, పిఎఫ్, ఇయస్ఐ, గ్రాట్యూటీతో పాటు ప్రమాద బీమా టీచర్‌కు, ఆయాకు రూ. 10లక్షలు చెల్లించాలన్నారు.



ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఐ.ఆర్. 5శాతం, పిఆర్‌సి 30శాతం చెల్లిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందని దీనిని అమలు చేయాలని కోరారు. సెంటర్ అద్దెలు, కూరగాయల బిల్లులు అడ్వాన్స్‌గా ఇవ్వడంతోపాటు లబ్దిదారులకు మెనూ చార్జీలు పెంచి నాణ్యమైన సరుకులు సకాలంలో అందించాలని,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, బిఎల్‌ఓ డ్యూటీలు, అదనపు పనులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిఓమేరకు టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు రూ. లక్ష రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను తక్షణమే చెల్లించాని, ఆసరా పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పదోన్నతి పొందిన మినీఅంగన్‌వాడీ టీచర్లకు ఒక సంవత్సరం పాటు సగం జీతం బకాయిలు చెల్లించడంతో పాటు 2023 సెప్టెంబర్ 11వ తేదీ నుండి అక్టోబర్ 4వ తేదీ వరకు 24 రోజులు సమ్మెకాలపు జీతం బకాయి చెల్లిస్తామని ప్రభుత్వం హామీ మేరకు ఈ బకాయిల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్కకు చాడ వెంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఖండాంతరాలకు మేడారం జాతర ఖ్యాతి

### మాస్టర్ ప్లాన్‌పై మంత్రుల సమీక్షా



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలోని బుధవారం మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో జరగ్గా... మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. పలుమార్లు కుంభమేళలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ ను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయబద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ. 150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి... ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళతామన్నారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారుల ను భాగస్వామ్యం చేస్తామన్నారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామన్నారు. సమ్మక్క, సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తుందని మంత్రులు చెప్పారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారి కోసం సకల సౌకర్యాలు కల్పించేందుకు పట్టిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగితే మేడారం జాతర మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం రూ. 236.2 కోట్లతో మాస్టర్ రూపొందించగా అందులో గద్దెల అభివృద్ధికి రూ. 58.2 కోట్లు, గద్దెల వద్ద కళాకృతి పనులకు రూ. 6.8 కోట్లు, జంపన్న వాగు అభివృద్ధి కోసం రూ. రూ39 కోట్లు, భక్తుల అకామిడేషన్ నిమిత్తం రూ. 50 కోట్లు , రోడ్ల అభివృద్ధి నిమిత్తం రూ. 52.5 కోట్లు వెచ్చించినట్లు మంత్రులు తెలిపారు.



## రికార్డు స్థాయిలో దక్షిణ మధ్య రైల్వే ఆదాయం

### ఏప్రిల్-ఆగస్టు వరకు రూ.8,593 కోట్లు


### జెడ్‌ఆర్‌యుసిసి సమావేశంలో వెల్లడించిన చైర్మన్ సంజయ్‌కుమార్


**ప్రజాపక్షం/హైదరాబాద్:** దక్షిణ మధ్య రైల్వే రికార్డు స్థాయిలో ఆదాయం సమకూర్చుకుందని ఈ ఏడాది ఎప్రిల్‌ఆగస్టు వరకు రూ.8,593 కోట్లు వచ్చిందని జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటి (జెడ్‌ఆర్‌యుసిసి) ఛైర్మన్, రైల్వే జిఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ తెలిపారు. సికింద్రాబాద్‌లోని రైల్వే నిలయంలో బుధవారం జెడ్‌ఆర్‌యుసిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్‌ఆర్‌యుసిసి కార్యదర్శి ఉదయనాథ్ కోట్ల, దక్షిణ మధ్య రైల్వే విభాగాల ప్రధాన అధిపతులు, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఈట రాజేందర్, డికె అరుణ, జిఎం హరీష్ బాలయోగి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ..దక్షిణ మధ్య పనితీరులో ఇది మైలు రాయన్నారు. మనుపెన్నడు లేని విధంగా తన అత్యుత్తమ స్థూల ఆదాయాన్ని సాధించామని స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 60.4 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేశామని తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే మీదుగా మొత్తం 6532 రూట్ కిలో మీటర్ లలో 4655 రూట్ కిలో మీటర్ లకు భారతీయ రైల్వేల స్వదేశీ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ – కవచ్ తాజా వెర్షన్ 4.0 మంజూరు అయిందని తెలిపారు. ప్రయాణికులకు మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. కాజీపేట–బల్లార్షా,కాజీపేట–విజయవాడ,విజయవాడ–గూడూరు, జోన్ వ్యాప్తంగా జరుగుతున్న డబ్లింగ్ నూతన రైల్వే లైన్ ప్రాజెక్టులు 78 స్టేషన్లలో సి.సి.టి.వి నిఘా ఏర్పాటు , మరో 453 స్టేషన్లకు ప్రతిపాదనలు జరుగుతున్నాయన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 119 స్టేషన్ల పునరాభివృద్ధి జరుగుతోందన్నారు. పార్లమెంటు సభ్యులు ప్రయాణీకుల సౌకర్యాలు, రైళ్ల స్టాప్ లు , నూతన రైళ్ల పరిచయం, సమయాల్లో మార్పు, వివిధ స్టేషన్లలో కొత్త లైన్లు,ఆర్.యూ. బిలు, ఆర్. ఓ. బి లు, లిఫ్టులు, ఎస్కలేటర్ల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలు, సూచనలను లేవనెత్తారు. ఈ సమస్యల పరిష్కారానికి కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. దక్షిణ మధ్య రైల్వే యొక్క నిరంతర కృషికి మరియు సభ్యుల యొక్క విజ్ఞాపనల పట్ల సానుకూల స్పందనపై జెడ్‌ఆర్ యుసిసి సభ్యులు అభినందించారు.

## పండగల సీజన్‌తో రైల్వే అధికారులు అప్రమత్తం

### అక్టోబరు నుంచి నవంబర్ వరకు అదనపు సర్వీసులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పండగల సీజన్ రావడంతో రైల్వే అధికారులు అప్రమత్తమయ్యారు. రైల్వే ప్రయాణికుల రద్దీని తట్టుకునేందుకు వారి సౌకర్యార్థం అదనపు సర్వీసులు నడిపేందుకు సిద్ధమైంది. రాబోయే దసరా, దీపావళి పండగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. పండగల సమయంలో ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు పలు మార్గాల్లో నడుస్తున్న వారాంతపు ప్రత్యేక రైళ్ల సేవలను నవంబరు నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్‌ఓ ఎ.శ్రీధర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ నిర్ణయంతో పండగలకు సొంత ఊళ్లకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లేవారికి ప్రయాణం సులభతరం కానుంది. తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీకి రాకపోకలు సాగించే ప్రత్యేక రైలు (07637/07638) సేవలను నవంబరు 24 వరకు అందుబాటులో ఉంచనున్నారు. అదేవిధంగా, నరసాపురం నుంచి తిరువణ్ణామలై మధ్య నడిచే ప్రత్యేక రైలు (07219/07220) కూడా అక్టోబరు 5 నుంచి నవంబరు 24 వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. వీటితో పాటు మరికొన్ని ముఖ్యమైన మార్గాల్లో కూడా ప్రత్యేక రైళ్ల సేవలను నవంబరు నెలాఖరు వరకు పొడిగించారు. హైదరాబాదుకన్యాకుమారి (07230/07229), కాచిగూడమధురై (07191/07192), హైదరాబాదు కొల్లాం (07193/07194) ప్రత్యేక రైళ్లు తిరుపతి, రేణిగుంట మీదుగా నవంబరు చివరి వరకు రాకపోకలు సాగిస్తాయని రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.





# జాతీయం

NATIONAL & GENERAL NEWS

## ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మాలో 20 మంది నక్సలైట్లు లొంగుబాటు

**సుక్మా :** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో బుధవారం 20మంది నక్సలైట్లు లొంగిపోయారని, వారిలో 11మంది రూ.33 లక్షల సమిష్టి బహుమతిని కలిగి ఉన్నారని పోలీసులు తెలిపారు. 20మంది నక్సలైట్లలో తొమ్మిది మంది మహిళలు, వీరిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నంబర్ 1 హార్డ్‌కోర్ కేడర్ ఉందని ఒక అధికారి తెలిపారు. 'బోలు' మావోయిస్టు భావజాలం, అమాయక గిరిజనులపై కేడర్లు చేసిన దురాగతాలు, నిషేధిత సంస్థలో పెరుగుతున్న అంతర్గత విభేదాల పట్ల నిరాశ చెందారని పేర్కొంటూ వారు ఇక్కడ సీనియర్ పోలీసు, సిఆర్‌పిఎఫ్ అధికారుల ముందు లొంగిపోయారని పోలీసు సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ తెలిపారు. నిషేధిత మావోయిస్టు సంస్థతో సంబంధం ఉన్న వారందరూ హింసను విరమించుకోవాలని, వారికి భద్రత, గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలని చవాన్ విజ్ఞప్తి చేశారు. వారికి పునరావాస పథకం కింద విద్య, ఉపాధి, స్వావలంబన జీవితం, సౌకర్యాలు అందించబడతాయని ఆయన అన్నారు.

# ఉత్తరాదిని వణికిస్తున్న వర్షాలు, వరదలు



### డ్యామ్ కూలి ముగ్గురు, కొండచరియలు విరిగి ఆరుగురు దుర్మరణం

### ఉప్పొంగుతున్న నదులు

### అనేక ప్రాంతాలు జలమయం





**న్యూఢిల్లీ:** ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు, వరదలు వణికిస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. హిమాచల్‌ప్రదేశ్‌లో అకస్మాత్తుగా కొండ చరియలు విరిగిపడి ఆరుగురు మృతి చెందారు. చత్తీస్‌గఢ్ లోనూ ఆకస్మిక వరదలు కారణంగా నలుగురు మరణించగా, ముగ్గురు గల్లంతయ్యారు. ఇక జమ్మూకశ్మీర్‌లోనూ భారీవర్షాల కారణంగా నదులు పొంగిపొర్లుతున్నాయి. నీటి మట్టాలు పెరగడం వల్ల అనేక ఇళ్లు నీట మునిగాయి. ఢిల్లీలోని యమునా నది ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తుండటంతో సమీపంలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు వరద బాధిత రాష్ట్రాలకు ప్రత్యేక సహాయ ప్యాకేజీని ప్రకటించాలని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కుండపోత వర్షాల కారణంగా హిమాచల్ ప్రదేశ్ మండి జిల్లా సుందర్‌నగర్ పట్టణంలో మంగళవారం కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో రెండు ఇళ్లు పూర్తిగా నేలమట్టమవగా...ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. ఈ సమాచారం అందుకున్న భారత సైన్యం, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న ఒక మహిళ, ఓ బాలికను రక్షించి ఆస్పత్రికి తరలించారు. కానీ చికిత్స పొందుతూ మరణించారు. శిథిలాల కింద ఇంకా కొంతమంది ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సమీపంలోని 15 ఇళ్లను ఖాళీ చేయించినట్లు పోలీసులు తెలిపారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులు ఉన్నారు. వీరిని 35 ఏళ్ల గురుప్రీత్ సింగ్, అతని భార్య భారతి (30), వారి మూడేళ్ల కుమార్తె కిరాత్, శాంతి దేవి (70), సురేందర్ కౌర్ (56)గా గుర్తించారు. ఆరవ బాధితుడు గుర్తు తెలియని వ్యక్తి. సంఘటన జరిగిన సమయంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నాడు. తన వాహనంతో పాటు కొండచరియలు విరిగిపడటంతో శిథిలాల్లో చిక్కుకున్న మరోవ్యక్తి రాహిల్ ఇంకా కనిపించకుండా పోయాడు. అతని ఆచూకీకి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

అలాగే కులు జిల్లాలో అఖారా బజార్ లోపలి నివాస ప్రాంతంలో అర్ధరాత్రి కొండచరియలు విరిగిపడి ఒక ఇల్లు దెబ్బతింది. ఇద్దరు వ్యక్తులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నారు. మండి, కాంగ్రా, సిర్మౌర్, కిన్నౌర్, ఉనా, బిలాస్‌పూర్ జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

మరోవైపు చత్తీస్‌గఢ్ రాష్ట్రం బలరాంపూర్‌లో డ్యామ్ కూలిపోవడంతో ఆకస్మిక వరదలు సంభవించాయి. దీంతో నలుగురు ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు గల్లంతయ్యారు. 1980లో నిర్మించిన ఈ ఆనకట్ట మంగళవారం రాత్రి కూలిపోవడం వల్ల వరద నీరు సమీపంలోని ఇళ్లు, పంటల పొలాల్లోకి ప్రవేశించాయి. మిగిలిన వారి కోసం సహాయ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు.

జమ్మూకశ్మీర్‌లోనూ భారీవర్షాలు కురుస్తున్నాయి. దీంతో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. నదుల నీటి మట్టం కూడా గణనీయంగా పెరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు పలుజిల్లాలకు వదరలు ముంచెత్తాయి. ఈ వర్షాలు కారణంగా కొండ చరియలు, క్లౌడ్ బరస్ట్ సంభవించే ఆవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటిలో నుంచి ఎవరు బయటకు రావొద్దని సూచించారు. ప్రభావిత ప్రాంతాల్లో పాఠశాలకు సెలవు ప్రకటించారు. ప్రస్తుతం పరిస్థితులపై సమీక్షించేందుకు సీఎం ఒమర్ అబ్దుల్లా ఓ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేరారు. తక్షణ సహాయం అందించాలని అధికారులకు ఆదేశించారు. అధికారుల సలహాలను పాటిస్తూ సురక్షితంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

### సురక్షిత ప్రాంతాలకు ప్రజలు

ఢిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలకు బుధవారం కూడా యమునా నది ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తోంది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నది నీటి మట్టం పెరుగుతోంది. సమీపంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సెప్టెంబర్ 7వ తేదీ వరకు మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

### విమాన సర్వీసులు నిలిపివేత

ఈ ప్రతికూల వాతావరణాల కారణంగా లేహ్‌కు వెళ్లే విమాన సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ఢిల్లీ విమానాశ్రయం పేర్కొంది. వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత విమానాలు తిరిగి ప్రారంభయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపింది. మరోవైపు పంజాబ్‌లో కూడా సెప్టెంబర్ 7 వరకు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు.

### పంజాబ్‌లో వరద మరింత తీవ్రం

ప్రకృతి ప్రకోపం కారణంగా పంజాబ్ మొత్తం ప్రభావితమైంది. వరదలు 30 మంది ప్రాణాలను బలిగొనగా, 3.50 లక్షలకు పైగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని భాక్రా ఆనకట్ట పరివాహక ప్రాంతంలో భారీ వర్షం కారణంగా భాక్రా ఆనకట్ట నుంచి భారీ పరిమాణంలో విడుదల చేస్తున్నందున పంజాబ్‌లోని రూప్‌నగర్ జిల్లా యంత్రాంగం బుధవారం సట్లెజ్ నది సమీపంలో నివసించే స్థానికులను అప్రమత్తంగా ఉండాలని కోరింది. ఉదయం భాక్రా ఆనకట్ట గరిష్ఠ సామర్థ్యం 1,680 అడుగులు కాగా, నీటి మట్టం 1,677.84 అడుగులు. ఆనకట్టలో నీటి ప్రవాహం 86,822 క్యూసెక్కులు కాగా, ఔట్‌ఫ్లో 65,042 క్యూసెక్కులు. అలాగే హిమాచల్ ప్రదేశ్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా, ఆనకట్ట, నంగల్ ప్రాంతంలోని గ్రామాల నుండి నీటి విడుదలను 65,000క్యూసెక్కుల నుండి 75,000 క్యూసెక్కులకు పెంచుతున్నట్లు అధికారులు తెలిపారు. రాజ్‌పురా సబ్‌డివిజన్‌లోని ఘగ్గర్ నది పరివాహక ప్రాంతాలలో భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పటియాలా జిల్లా యంత్రాంగం కూడా ఘగ్గర్ నదికి సమీపంలోని గ్రామాల నివాసితులకు హెచ్చరిక జారీ చేసింది. హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్ వాటి పరివాహక ప్రాంతాలలో భారీ వర్షాల తర్వాత ఉప్పొంగిన సట్లెజ్, బియాస్, రావి నదులు, కాలానుగుణ వాగుల కారణంగా పంజాబ్ భారీ వరదలను ఎదుర్కొంటోంది.

### వరద బాధిత ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ : రాహుల్ డిమాండ్

ఇదిలా ఉండగా వరద బాధిత జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ప్రత్యేక సహాయ ప్యాకేజీని ప్రకటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కోరారు. అలాగే సహాయక కార్యకలాపాలను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 'పంజాబ్‌లో వరదలు భారీ విధ్వంసం సృష్టించాయి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోనూ పరిస్థితి కూడా చాలా ఆందోళనకరంగా ఉంది. ఇటువంటి క్లిష్ట సమయాల్లో, ప్రభుత్వం చురుకైన సహాయం చాలా అవసరం. వేలాది కుటుంబాలు తమ ఇళ్లు, ప్రాణాలు కోల్పోయారు. ప్రియమైన వారిని కాపాడుకోవడానికి కష్టపడుతున్నాయి' అని రాహుల్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# వామపక్షాలు ఒక్కటవ్వాలి

### బిజెపి విధానాలతో తిరోగమనంలో రాష్ట్రాలు

### హిందూత్వ అజెండా లౌకిక సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం

### సిపిఐ కార్యదర్శి నారాయణ



**కుంభకోణం/పుదుచ్చేరి:** దేశ ప్రయోజనాల కోసం వామపక్షాలన్నీ ఒక్కటవ్వాలని సిపిఐ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ పిలుపునిచ్చారు. బిజెపి విధానాల కారణంగా దేశంలో అమానవీయ పరిస్థితులు నెలకొంటున్నాయని, సామాజిక అన్యాయం కొనసాగుతోందని విమర్శించారు. దీనిని ప్రతిఘటించడానికే కాకుండా దేశ ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం లౌకికవాదాన్ని బలపర్చుకోవడం కోసం అభిప్రాయ భేదాలను పక్కనపెట్టి చేయి చేయి కలపాలని వాపమక్ష పార్టీలకు నారాయణ పిలుపునిచ్చారు. త్వరలో చండీగఢ్‌లో జరగబోయే సిపిఐ జాతీయ మహాసభల్లో వామపక్ష ఐక్యతపై తీర్మానిస్తామన్నారు. సిపిఐ 24వ తమిళనాడు రాష్ట్ర మహాసభల ప్రారంభ సభలో నారాయణ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ తిరోగమన విధానాలతో దేశానికి, ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసేలా... ఎన్నికైన ప్రభుత్వాలను అస్థిరపరిచేలా, రాష్ట్రాల హక్కులను హరించేలా బిజెపి పాలన సాగుతోందని దుయ్యబట్టారు. ప్రాదేశిక సార్వభౌమత్వాన్ని బలహీనపర్చడం కోసం, ఏకఛత్రాధిపత్యం కోసం బిజెపిరాజకీయంగా కుట్రలు చేస్తోందని నారాయణ విమర్శించారు. తమిళనాడు ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకునేందుకు యత్నిస్తోందని, ప్రజాస్వామిక వ్యవస్థలను బలహీనపరుస్తోందన్నారు. బిజెపి అనుసరించే విభజన విధానాలను తిప్పికొట్టాలని ప్రజాస్వామిక శక్తులకు, తమిళ ప్రజలకు పిలుపునిచ్చారు. బిజెపి హిందూత్వ అజెండా, మతతత్వ ధోరణి భారత లౌకిక వ్యవస్థకు, సమాఖ్య నిర్మాణానికి ప్రమాదకరమని నారాయణ హెచ్చరించారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమన్నారు. ఈ ప్రమాదకర ధోరణులను బలమైన ప్రతిఘటనలు, ప్రజల ఐక్యతతోనే అణచివేయగలమని నొక్కిచెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం, నీతి అయోగ్, సిబిఐ వంటి సంస్థలను తనకు ఏజెంట్లుగా బిజెపి మార్చుకుంటోందని నారాయణ విమర్శించాచారు. కార్పొరేట్లకు అనుకూలంగా పనిచేస్తోందన్నారు. బిజెపి విధానాలను వ్యతిరేకించే తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని తెలిపారు. ఈ రాష్ట్రాలు జీఎస్టీలో రూ.3 లెక్కన కేంద్రానికి అందిస్తుంటే, అందులో సగం వాటానే తిరిగి పొందగలుగుతున్నాయని, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు 60పైసలు సమకూర్చి రూ.3 పొందుతున్నాయని, ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి... పుదుచ్చేరిలో కాంగ్రెస్, బిజెపి కూటమి అధికారంలో ఉన్నప్పటికీ దీనిని డబుల్ ఇంజిన్ సర్కారు అనలేమన్నారు. రాష్ట్ర హోదా వంటి డిమాండ్ల దృష్ట్యా పుదుచ్చేరి ప్రభుత్వం సగం ఇంజిన్ పని చేస్తోందని నారాయణ వ్యాఖ్యానించారు. రాష్ట్ర నలుమూలల నుంచి సిపిఐ సీనియర్ నాయకులు, జిల్లా కార్యదర్శులు, కార్యకర్తలు మహాసభలకు హాజరయ్యారు. ప్రజా వ్యతిరేక బిజెపివిధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

### దేశవ్యాప్తంగా 37విమానాశ్రయాలలో ...

# ఇమ్మిగ్రేషన్ కేంద్రాల నియామకం

### హోంమంత్రిత్వ శాఖ 'గెజిట్ నోటిఫికేషన్' జారీ

### అంతర్జాతీయ ప్రయాణికుల ప్రవేశం, నిష్క్రమణపై కేంద్రం నిశితదృష్టి

**శ్రీనగర్ :** దేశవిదేశాల ప్రయాణికుల రాకపోకలపై కేంద్ర ప్రభుత్వం నిశిత దృష్టి సారించనుంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ ప్రయాణికుల ప్రవేశం, నిష్క్రమణ కోసం 37 విమానాశ్రయాలు, 34 ఓడరేవులు, 37అంతర్జాతీయ ల్యాండ్ క్రాసింగ్ పాయింట్ల వద్ద ఇమ్మిగ్రేషన్ కేంద్రాలను హోం వ్యవహారాల మంత్రిత్వ (ఎంహెచ్‌ఎ) శాఖ నియమించింది. భారతదేశంపాకిస్థాన్, భారతదేశంబంగ్లాదేశ్ సరిహద్దుల వెంబడి ఉన్నటువంటి 6 రైల్వే స్టేషన్లను కూడా హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ ప్రయాణికుల ప్రవేశం, నిష్క్రమణ కోసం ఇమ్మిగ్రేషన్ కేంద్రాలు నియమించబడ్డట్లు వెల్లడించింది. సెప్టెంబరు 1న 'ది ఇమ్మిగ్రేషన్, ఫారినర్స్ లర్డర్2025' నోటిఫై చేయబడిన తర్వాత హోం మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఈ ప్రకటన చేసింది. అహ్మదాబాద్, లక్నో, అమృత్‌సర్, వారణాసి, బగ్‌డోగ్రా, బెంగళూరు, భువనేశ్వర్, రాజా భోజ్ అంతర్జాతీయ విమానాశ్రయం, భోపాల్, కాలికట్(కేరళ), చండీగఢ్, చెన్నై, కొచ్చిన్, కోయంబత్తూరు, డబోలిమ్ (గోవా), ఢిల్లీ, గయ (బిహార్), గువహతి, హైదరాబాద్, ఇండోర్ (మధ్యప్రదేశ్),జైపూర్, కోల్‌కతా విమానాశ్రయాలలో ఇమిగ్రేషన్ కేంద్రాలు నియమించబడ్డాయి. ఇతర విమానాశ్రయాలు కన్నూర్ (కేరళ), మధురై (తమిళనాడు) మంగళూరు, ముంబయి, మనోహర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, మోపా (గోవా), నాగ్‌పూర్, పాట్నా, పోర్ట్ బ్లయిర్, పుణే, శ్రీనగర్, సూరత్, ట్రిచి (తమిళనాడు), తిరువనంతపురం, తిరుపతి, విశాఖపట్టణం, విజయవాడ(ఆంధ్రప్రదేశ్)వద్ద ఇమ్మిగ్రేషన్ కేంద్రాలు గుర్తించబడ్డాయి. ఓడరేవులు అలంగ్ (గుజరాత్), అగటి మరియు మినికోయ్ ఐలాండ్ (లక్షద్వీప్), బెడి బుందర్ (జామ్‌నగర్, గుజరాత్), భావ్‌నగర్ (గుజరాత్), కాలికట్ (కేరళ), చెన్నై, కొచిన్, కడలూరు (చెన్నై), ధమ్రా (ఒడిశా), కాకినాడ (ఆంధ్రప్రదేశ్), కోల్‌కతా, కాండ్లా (గుజరాత్), కృష్ణపట్నం(ఆంధ్రప్రదేశ్) ఉన్నాయి. కాగా ఇతర ఓడరేవులు కట్టుపల్లి (తమిళనాడు), కరీంగంజ్ (అస్సోం), కామరాజర్ (తమిళనాడు), కొల్లం (కేరళ), మాండ్వీ (గుజరాత్), మోర్మగోవా హార్బర్ (గోవా), ముంద్రా (గుజరాత్), ముంబయ్, న్యూ మంగళూరు, నాగపట్టిణం(తమిళనాడు), న్హవ షేవ (మహారాష్ట్ర), పారాదీప్ (ఒడిశా), పోర్‌బందర్ (పోర్ట్ బ్లయిర్, సిల్ఘాట్ (అసోం), ట్యుటికోరన్ (తమిళనాడు), విశాఖపట్నం, వల్లర్‌పాదం, విజింఝం (రెండూ కేరళ రాష్ట్రం) ధుబ్రి, పండు (ఈ రెండూ అసోం రాష్ట్రం) వద్ద ఈ కేంద్రాలు నియమించినట్లు గెజిట్ నోటిఫికేషన్ తెలిపింది. ల్యాండ్ పోర్టులు అట్టారీ రోడ్, డేరాబాబా నానక్ (రెండూ పంజాబ్), బన్‌బసా (ఉత్తర్‌ఖాండ్), చంగ్రబంధ, ఘోజదంగ, హరిదాస్‌పూర్, హిలి, జైగాం,లాల్‌గొలఘ, మహదిపూర్, ఫుల్బరీ, రాధికాపూర్, రాణిగంజ్, గెడె (అన్నీ పశ్చిమబెంగాల్), దాలు, దవకి (రెండూ మేఘాలయ), దర్రంగా, కరీంగంజ్, మన్‌కచర్, సుతార్‌కండి (అన్నీ అసోం) వద్ద ఏర్పాటయ్యాయి. ఇతర ల్యాండ్ పోర్టులు అగర్తలా, ధలైతఘాట్, కోవల్, మురిఘాట్, రాగ్నా, ఖైలాషహర్, సాబ్రూమ్, శ్రీమంతాపూర్,(అన్నీ త్రిపుర), గౌరీ ఫాంటా, రుపైదిహా, సోనౌలి ( అన్నీ ఉత్తర్‌ప్రదేశ్), జోగ్‌బని, రాక్సౌల్ (రెండూ బిహార్), మోరెహ్ (మణిపూర్), సాబ్‌రూం (దక్షిణ త్రిపుర), కావ్రుపుయిచ్చుహ, జొరిన్‌పుయి, జోఖావ్‌తార్ (అన్నీ మిజోరాం) వద్ద ఇమ్మిగ్రేషన్ పోస్టులను హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ గుర్తించింది..రైల్వే పోర్టులు మునాబావ్ (రాజస్థాన్), అట్టారీ (పంజాబ్), గెడె రైల్ మరియు రోడ్ చెక్‌పోస్ట్, పెట్రపోల్/ చిత్‌పూర్, హరిదాస్‌పూర్, న్యూ జల్‌పాయ్‌గురి రైల్వే స్టేషన్ (అన్నీ పశ్చిమబెంగాల్)వద్ద ఇమ్మిగ్రేషన్ కేంద్రాలు గుర్తించబడ్డాయి.

## బిజెపి రాష్ట్రాల్లో గిరిజనులకు రక్షణ ఏదీ?

### సిపిఐ సూటి ప్రశ్న...

### చత్తీస్‌గఢ్‌లో గిరిజన బాలికలపై దాడికి ఖండన



**న్యూఢిల్లీ:** బిజెపి పాలిత రాష్ట్రాల్లో గిరిజనులకు, మైనారిటీలకు భద్రత కరవు అయిందని సిపిఐ విమర్శించింది. మత దాడులను తీవ్రంగా ఖండించింది. ఇటీవల ఇద్దరు నన్స్‌తో కలిసి వెళుతున్న ముగ్గురు గిరిజన బాలికలపై జరిగిన దాడి వ్యవహారంలో తక్షణమే ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేయాలని బుధవారం ఒక ప్రకటనలో సిపిఐ డిమాండ్ చేసింది. చత్తీస్‌గఢ్‌లో గురువారం భారీ ధర్నా, నారాయణ్‌పూర్ కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చింది. బాలికలపై దాడి చేసిన నిందితులపై ఎఫ్‌ఐఆర్ నమోదు, న్యాయానికి రక్షణ కోసం డి మాండ్ చేస్తూ గవర్నర్ రమణ్ డేకాకు వినతిపత్రం అందజేయనుంది. నిరసనలో సిపిఐ ఎంపి పి.సంతోశ్ కుమార్ పాల్గొంటారని ప్రకటన పేర్కొంది. ఈఆందోళన ఆదివాసీలు, స్వాతంత్ర్యం, న్యాయం కోసం జరిగే పోరాటమని వెల్లడించింది. సంతోశ్‌కుమార్ స్పం దిస్తూ నన్స్, గిరిజన బాలికపై దాడికి పాల్పడిన వారి పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడానికి నిరసనగా ఈ ఆందోళన కార్యక్రమాన్ని సిపిఐ చేపడుతోందన్నారు. చత్తీస్‌గఢ్‌లో మైనారిటీలు, గిరిజనులపై మత హింస ఆగడం లేదని, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ గూండాలపై ఇప్పటివరకు ఒక్క ఎఫ్‌ఐఆర్ నమోదు చేయకపోగా, బాధితుల ను బెదిరింపులకు, అవమానాలకు గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. వారి బాధను అర్థం చేసుకోవడం మానేది మతం గురించి చత్తీస్‌గఢ్ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు ప్రశ్నించడం అక్షేపణీయమని సంతోశ్ కుమార్ అన్నారు. సంఘ్ పరివార్ సంఘాలతో అనుబంధం, యంత్రాంగంలో మత వివక్ష పాతుకోవడాని కి ఈపరిస్థితి అద్దం పట్టిందని ఎంపి వ్యాఖ్యానించారు. మత మార్పిడి కోసం బాలికలను తీసుకెళుతున్నట్లు సంఘ్ పరివార్ సంఘాలు ఆరోపించడంతో ఇద్దరు నన్స్ అరెస్టుకు గురయ్యారని గుర్తుచేశారు. అలాంటిదేమీ లేదని బాలికలు చెప్పినా వినకుండా వారిని నిర్బంధించారు. తర్వాత విడుదల చేశారని సంతోశ్ కుమార్ తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి, విహెచ్‌పి, బజరంగ్‌దళ్ ఐక్యంగా చత్తీస్‌గఢ్‌ను విద్వేషానికి ప్రయోగశాలగా మార్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎప్పటికప్పుడు బహిర్గతం చేయడానికి సిపిఐ కట్టుబడి ఉందన్నారు. ప్రజలతో కలిసి పోరాడటం ద్వారా ఇలాంటి ప్రతి ఒక్క చర్యను ప్రతిఘటించేందుకు కృతనిశ్చయంతో ఉందన్నారు. బెదిరింపులకు తలొగ్గబోమన్న స్పష్టమైన సందేశాన్ని సిపిఐ ఇస్తోందని సంతోశ్‌కుమార్ అన్నారు. మతం పేరితో వేధిస్తే సహించం. గూండాయిజాన్ని కొనసాగనివ్వం. న్యాయం, సమానత్వం, గిరిజనుల హక్కులు, గౌర వం, లౌకికవాదం పరిరక్షణ కోసం రాజీలేని పోరాటా లు కొనసాగిస్తామని సిపిఐ ఉద్ఘాటిస్తోందని సంతోశ్ కుమార్ వెల్లడించారు.

# మరాఠాలకు రిజర్వేషన్లు

### మరాఠా రిజర్వేషన్ల ఉద్యమ నేత జరంగే వెల్లడి



**ఛత్రపతి సంభాజీనగర్ :** మరఠ్వాడా, పశ్చిమ మరఠ్వాడాలోని మరాఠా సామాజిక వర్గానికి ఇప్పుడు రిజర్వేషన్లు లభిస్తాయని మరాఠా రిజర్వేషన్ల ఉద్యమ నేత జరంగే పేర్కొన్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై ఒబిసి నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. మహారాష్ట్ర మంత్రి, వెనుకబడిన తరగతుల (ఒబిసి)కు చెందిన ప్రముఖ నాయకుడు ఛగన్ భుజ్‌బాల్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి గైర్హాజరయ్యారు. తాము విజయం సాధించామని, ఈ ఘనత మరాఠా సామాజికవర్గానికి చెందుతుందని బుధవారం ఛత్రపతి సంభాజీనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జరంగే తెలిపారు. మద్దతుదారులు ప్రశాంతంగా ఉండాలని, తన నిర్ణయంపై నమ్మకం ఉంచాలని విజ్ఞప్తి చేశారు. నిరాహార దీక్ష ముగించిన తర్వాత ముంబయి నుండి తిరిగి వచ్చిన 43 ఏళ్ల కార్యకర్త, డీహైడ్రేషన్, తక్కువ బ్లడ్ షుగర్ కారణంగా ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య సంరక్షణ పొందుతున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు తమకు అనుకూలంగా ఒక్క వాక్యం కూడా రాయలేదని, 'జోకర్ తరహా' వ్యక్తులను ప్రజలు నమ్మకూడదన్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడేవారు మరాఠా సమాజానికి ఏమీ చేయలేదని జరంగే అన్నారు. అయితే, ముంబయిలో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరిగిందని పేర్కొంటూ... జరంగే ఐదు రోజుల ఆందోళనను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లలో చేసిన ఆరోపణలపై మరాఠా కోటా ఉద్యమనేత నుండి బాంబే హైకోర్టు స్పందన కోరింది. జరంగే తన నిరాహార దీక్షను ముగించిన తర్వాత దక్షిణ ముంబయిలోని రోడ్లపై, ఆజాద్ మైదాన్‌లో మిగిలిపోయిన చెత్త కుప్పలు, ఆహార పదార్థాలు, మినరల్ వాటర్ బాటిళ్లను తొలగించడానికి పౌర సిబ్బంది రాత్రంతా పనిచేశారు. ఐదు రోజుల పాటు జరిగిన మరాఠా కోటా ఆందోళన సందర్భంగా ఆజాద్ మైదాన్, పరిసర ప్రాంతాల నుండి 125 మెట్రిక్ టన్నులకు పైగా చెత్తను తొలగించినట్లు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ తెలిపింది. మరాఠా సమాజ ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం ఒక పరిష్కారాన్ని కనుగొన్నట్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మంగళవారం తెలిపారు. జరంగే తన డిమాండ్లలో ఎక్కువ భాగాన్ని ప్రభుత్వం ఆమోదించిన తర్వాత నిరసనను విరమించుకున్నారు. అందులో అర్హత కలిగిన మరాఠాలకు కున్బి కుల ధృవీకరణ పత్రాలను మంజూరు చేయడం ద్వారా వారికి బిసిల రిజర్వేషన్ ప్రయోజనాలకు అర్హులుగా చేస్తుంది. తమ సంఘం సభ్యులు చివరికి ఆందోళనను విరమించాలనే తన నిర్ణయాన్ని అర్థం చేసుకుంటారని జరంగే అన్నారు. మరాఠ్వాడ ప్రాంతంలోని ఏ మరాఠా కూడా కోటా నుండి నిష్క్రమించబోరన్నారు. మరాఠాలు తమ కున్బి వంశాన్ని స్థాపించడంలో సహాయపడటానికి గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, ఒబిసి కార్యకర్త లక్ష్మణ్ హాకే, మరాఠాలకు కున్బి కుల ధృవీకరణ పత్రాలు అందించాలనే డిమాండ్‌ను అంగీకరించే హక్కు ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఇతర వెనుకబడిన తరగతులు వీధుల్లోకి వస్తాయని హెచ్చరించారు. ఇతర వెనుకబడిన తరగతుల కోటా రద్దుకు సిద్ధంగా ఉంటే రాజకీయ నాయకులు వివరించాలని ఆయన అన్నారు.

## రూ.200కోట్లు స్వాహా.. ఎఎఐ అధికారి అరెస్ట్

**ముంబై:** ప్రభుత్వ రంగ సంస్థ నిధులను తారుమారు చేసిన కేసులో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) సీనియర్ మేనేజర్ రాహుల్ విజయ్‌ను అరెస్ట్ చేసినట్లు సిబిఐ అధికారులు తెలిపారు. రూ.232 కోట్లకు పైగా ప్రభుత్వ రంగ సంస్థ నిధులను తన వ్యక్తిగత ఖాతాలోకి మళ్లించారనే ఆరోపణలపై ఆయనపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. డెహ్రాడూన్ విమానాశ్రయంలో తన పోస్టింగ్ సమయంలో మూడు సంవత్సరాలలో ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో పనిచేసే రాహుల్ విజయ్ ఈ అక్రమాలకు పాల్పడ్డారు. బూటకపు అకౌంటింగ్ ఎంట్రీల ద్వారా సంస్థ సొమ్ములు తన వ్యక్తిగత ఖాతాల్లోకి బదిలీ చేశారని అధికారులు తెలిపారు. అధికారిక, ఎలక్ట్రానిక్ రికార్డులను తారుమారు చేయడం ద్వారా విజయ్ ఈ మోసానికి పాల్పడ్డారు. ఒక క్రమ పద్ధతిలో, ప్లాన్ ప్రకారం ఎఎఐ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. 'దర్యాప్తు సమయంలో, 201920 నుండి 2022–23 మధ్య కాలంలో, నిందితుడు డెహ్రాడూన్ విమానాశ్రయంలో విధులు నిర్వర్తిస్తుండగా ఈ మోసాలకు పాల్పడినట్టు తేల్చారు. నకిలీ, కల్పిత ఆస్తులను సృష్టించడంతో పాటూ ఎంట్రీలకు సున్నాలను జోడించడం ద్వారా ఎలక్ట్రానిక్ రికార్డులను తారుమారు చేసినట్లు తేలింది' అని ఆమె చెప్పారు. బ్యాంకు లావాదేవీల ప్రాథమిక విశ్లేషణలో తేలిన విషయం ఏంటంటే.. విజయ్ అలా జమ చేసిన నిధులను ట్రేడింగ్ ఖాతాలకు బదిలీ చేశారని, తద్వారా ప్రజా ధనాన్ని స్వాహా చేశారని సిబిఐ కనుగొంది.


SHRIRAM Finance వాహనముల బహిరంగ వేలం ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ క్రింది వాహనములు వాయిదాలు సకాలంలో చెల్లించని కారణంగా స్వాధీనపరుచుకున్న వాహనములు ఉన్నవి ఉన్నట్లుగా వేలం ద్వారా విక్రయించుటకు నిర్ణయించబడినది.

| S.No | VEHICLE NO | Customer Name | MAKE & MODEL | YEAR |
|---|---|---|---|---|
| 1 | TS03UC 1427 | Vallepu Ramesh | Mahindra 265 DI | 2017 |
| 2 | TS03UB 9298 | Suresh Podeti | Maruthi Szire Tour Diesel-P | 2017 |
| 3 | AP16TY 8555 | Rajesh Thothurla | Tata LPT 3118 Cummins FBT | 2011 |
| 4 | AP09CU 4698 | Karim Mohammed | Sunny XL D Diesel 5 Seater | 2013 |
| 5 | TS03UC 4321 | Raju Thoutam | Ape Pick UP Xtra LD SHRIRAM AUTOMALL INDIA LTD, MANCHERIAL | 2018 |

AUCTION DATE:06-09-2025

VENUE : SHRIRAM AUTOMALL INDIA LTD, PUNNEL CROSS ROAD, BOLLIKUNTA, WARANGAL

గమనిక : వేలం తేది ప్రకటన నుండి బండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును

SHRIRAM FINANCE LIMITED

D.No:5-11-503 & 504, Kandakatla Gateway 3rd floor, KUC X Road, Hanamkonda - 506009. Cell : 9666726222, 9573787776

# భారత్ విదేశాంగ విధానంలో మార్పు వస్తుందా?

భారత్ సాంప్రదాయక అలీన విదేశాంగ విధానానికి తిలోదకాలిచ్చి 'వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి' అంటూ అమెరికా వైపు పూర్తిగా మొగ్గిన ప్రధాని నరేంద్రమోదీ తాజాగా షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) అగ్రనాయక సమావేశంలో తీసుకున్న వైఖరులు భారత విదేశాంగ విధానంలో మార్పును సూచిస్తోందని కొందరు పండితులు వ్యాఖ్యానిస్తున్నారు. చైనాను బూచిగా చూస్తూ (కమ్యూనిజం పట్ల ద్వేషంతో) అమెరికాతో మోదీ బ్రహ్మముడిని చూచి మురిసిపోతున్న బిజెపి నాయకులకు ఇప్పుడు నోరు పెగలటం లేదు. "హౌడీ మోదీ" అని అమెరికాలో, 'నమస్తే ట్రంప్' అని అహ్మదాబాద్‌లో పరస్పర భజనలో మునిగితేలిన వారు వాస్తవ ప్రపంచంలోకి రావటం కష్టమైనా తప్పనిసరి అవసరమైంది. అందుకు అధ్యక్షుడు ట్రంప్ మొండితనం, మూర్ఖత్వం కారణం.

20 సంవత్సరాలుగా దౌత్య కృషి ద్వారా భారత్‌ను అమెరికాకు సన్నిహితంగా తీసుకువస్తే ఆ శ్రమనంతా ట్రంప్ నేలపాలు చేశాడని అమెరికాలోనే విమర్శలు వినిపిస్తున్నాయి. భారత్‌ను బెదిరించి లొంగదీసుకునేందుకై పాకిస్థాన్‌ను చేరదీయటం, భారత్‌పై 50శాతం దిగుమతి సుంకాలు విధించటం ట్రంప్ చేసిన పెద్ద తప్పు. భారతదేశ ఆత్మగౌరవాన్ని నిలపటమా లేక అమెరికాకు మోకరిల్లటమా అన్న సమస్య ఎదురైనప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ 'ప్రియమైన మిత్రుడు' ట్రంప్‌ను ధిక్కరించక తప్పలేదు. ఇంతలోనే అరుదెంచిన ఎస్‌సిఒ శిఖరాగ్ర సభకై చైనా వెళ్లటం, చైనా, రష్యాలతో మైత్రి, వాణిజ్య సంబంధాల పటిష్టతకు బాటలు వేయటం జరిగింది. 2002లో గాల్వాన్ ఘటనల నాటినుంచి చైనాతో చెదిరిన సంబంధాల సాధారణీకరణ, ప్రజల మధ్య సంబంధాలు, వాణిజ్యం, పెట్టుబడులపై చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చర్చించి, అంగీకారాలకు రావటం గమనార్హమైన మార్పు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చల్లో ఇరుదేశాల మధ్య చిరకాలంగా ఉన్న లోతైన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని నిర్ణయించారు. దీంతో రష్యా, ఇండియా, చైనా(ఆర్ఐసి) త్రికోణం పునరుద్ధరణకు బీజం పడింది. ముగ్గురు నేతలూ "బహుళపక్ష వ్యవస్థలు, సార్వభౌమత్వం, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి' గూర్చి మాట్లాడారు. ఈ మూడు పెద్ద దేశాల కూటమి 1990వ దశకంలో ఏర్పడినా అపోహలు, అపనమ్మకాలతో పనిచేయలేదు. ఎస్‌సిఒ సాధారణ కూటమి కాదు. ప్రపంచ జనాభాలో 40శాతం ఇందులో ఉన్నారు. ప్రపంచ జిడిపిలో నాల్గవవంతుకుపైన ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఇరాన్, సౌదీఅరేబియా కూడా చేరటంతో యూరోఆసియాపై దీని ప్రభావం ఉంటుంది. భద్రత విషయానికొస్తే చైనా, రష్యా, భారత్, పాకిస్థాన్ లు అణ్వస్త్ర దేశాలు. ఒకవైపు బ్రిక్స్, మరోవైపు ఎస్‌సిఒ ప్రపంచ ఆర్థిక వ్యవస్థల గమనాన్ని మలుపు తిప్పగల సామర్థ్యం గలవి. ట్రంప్ చింత కూడా అదే. ఈ దేశాలు సొంత కరెన్సీల్లో వాణిజ్యం మొదలుపెడితే డాలర్ ఆధిపత్యం కుప్పకూలుతుంది.

ప్రజాపక్షం
04-09-2025, గురువారం

ఈ నేపథ్యంలో ఎస్‌సిఒ డిక్లరేషన్‌ను సూక్ష్మంగా చూదాం. "ప్రపంచం గాఢమైన చారిత్రక మార్పులకు గురవుతున్నది. అవి రాజకీయ, సామాజిక–ఆర్థిక, సాంఘిక సంబంధాల్లోని అన్ని రంగాలను ప్రభావితం చేస్తున్నవి" అని ప్రారంభమైంది. గాజాలో కొనసాగుతున్న యుద్ధాన్ని, గాజా స్ట్రిప్‌ను ఆవహించిన వినాశకరమైన మానవ విషాదాన్ని పరిగణనలోకి తీసుకుం టూ, సభ్యదేశాలన్నీ అందుకు దారితీసిన పరిస్థితులను తీవ్రంగా ఖండించాయి.

పాలస్తీనా సమస్యకు సమగ్రమైన, న్యాయమైన పరిష్కారమే పశ్చిమాసియాలో శాంతి కి ఏకైక మార్గం అని డిక్లరేషన్ స్పష్టం చేసింది. ఇరాన్ అణు వసతులపై ఇజ్రాయిల్, అమెరికా సైనిక దాడులను ఇతర సభ్యదేశాలతోపాటు భారత్ కూడా తీవ్రంగా ఖండించింది. ఇరాన్‌పై ఆంక్షల ఎత్తివేతను కోరుతున్న భద్రతామండలి తీర్మానం 2231 ప్రాముఖ్యతను పునరుద్ఘాటించింది.

ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి, సుస్థిరత నిమిత్తం సమాజంలోని అన్ని జాతి–రాజకీయ గ్రూపుల ప్రాతినిధ్యంతో విశాల ప్రభుత్వం ఏర్పాటు అవసరాన్ని వక్కాణించింది. చైనా బెల్టు–రోడ్ చొరవను భారత్ మినహా ఇతర సభ్యులు బలపరిచారు. ఈ గ్రూపు సాధ్యమైనంత త్వరలో ఎస్‌సిఒ అభివృద్ధి బ్యాంక్ ఏర్పాటు చేసుకోవాలని జిన్‌పింగ్ కోరారు.

జాత్యహంకారం, విదేశీయుల పట్ల ద్వేషం, వారిపట్ల అసహనం ప్రస్తుత రూపాలను విస్తరిస్తున్న నాజీయి జం, నయానాజీయిజం, ఇతర పద్ధతులను కొనియాడటాన్ని తిప్పికొట్టాలన్న ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానా న్ని డిక్లరేషన్ స్వాగతించింది.

అదలావుంచితే, ప్రధాని మోదీ పరిస్థితుల ఒత్తిడివల్ల చైనా, రష్యాలతో సంబంధాలపై తాజా వైఖరి తీసుకున్నారని, ట్రంప్ గనుక సుంకాలు తగ్గిస్తే విదేశాంగ విధానాన్ని మళ్లీ అటు మళ్లిస్తారని సందేహాలు వ్యక్తం చేసేవారు లేకపోలేదు.

అమెరికాతో స్నేహ–సహకారా న్ని తెగతెంపులు చేసుకోవాలని భారతీయులెవరూ కోరుకోరు. భారత్ పేద దేశాల వాణిగా వ్యవహరించాలని మాత్రమే కోరుకుంటారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవటం పాలకులపై ఉంటుంది.




## సిపిఐ ప్రధాన కార్యదర్శులు

### ఎస్.ఎస్.మిరాజ్‌కార్


**బొంబాయి కమ్యూనిస్టు మేయర్**



శాంతారాం శావ్‌లారాం మిరాజ్‌కర్ మహారాష్ట్రలో 1899 ఫిబ్రవరి 8న జన్మించారు. మెట్రిక్ చదువుకున్నారు. బొంబాయిలో ఫ్యాక్టరీ కార్మికునిగా పనిచేశారు. ఎఐటియుసి, డబ్ల్యుపిపిలో పనిచేశారు. క్రాంతి (మరాఠీ) పత్రిక ఎడిటర్‌గా పనిచేశారు. సైమన్ కమిషన్ బహిష్కరణ ఆందోళనకు నాయకత్వం వహించారు. మీరట్ కుట్రకేసులో అరెస్టు అయినారు, శిక్ష విధించబడింది. 1933లో మీరట్ ఖైదీల విడుదల తదుపరి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అధికారి అరెస్టు తదుపరి మిరాజ్‌కర్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. 1934లో యంగ్ వర్కర్స్ లీగ్ ఏర్పాటు చేశారు. కొమింటర్న్ 7వ ప్రపంచ మహాసభలో పాల్గొనేందుకు మాస్కో వెళుతుండగా, సింగపూర్‌లో అరెస్టు చేశారు. 1940లో అరెస్టు చేసి దియోలీ క్యాంపులో నిర్బంధించారు. సంయుక్త మహారాష్ట్ర ఉద్యమంలో ప్రముఖ నాయకుల్లో ఆయన ఒకరు. గోవా విముక్తి ఉద్యమంలో పాల్గొన్నారు. 1958లో బొంబాయి మేయర్‌గా ఎన్నికైనారు. 1957 నుంచి 1973 వర కు ఎఐటియుసి అధ్యక్షుడిగా పనిచేశారు. 1980 ఫిబ్రవరి 15న మృతి చెందారు.

### సోమనాధ్ లాహిరి


**రాజ్యాంగ రచన సభలో సిపిఐ సభ్యుడు**



మీరట్ కుట్ర కేసులో ఖైదీల విడుదల తదుపరి, ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఎస్ఎస్ మిరాజ్‌కార్ అరెస్టు తదుపరి సోమనాధ్ లాహిరి కొద్దికాలం సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1909 సెప్టెంబర్ 1న బెంగాల్‌లో జన్మించారు. 1946లో కార్మికుల నియోజకవర్గం నుంచి ఎన్నుకోబడి, రాజ్యాంగ రచన సభలో కమ్యూనిస్టు సభ్యునిగా ప్రసిద్ధి పొందారు. ప్రెసిడెన్సీ కాలేజి, కలకత్తా నుంచి బిఎస్‌సి(హానర్స్) ఉత్తీర్ణత సాధించారు. భూపేంద్రనాధ్ దత్తా వంటి విప్లవకారులతో సంబంధాలు ఏర్పడ్డాయి. మార్క్సిస్టు అయినారు. 1931లో కరాచీ కాంగ్రెస్‌లో పాల్గొన్నారు. ఎఐఎస్ఎఫ్‌లో, ట్రేడ్ యూనియన్‌లలో పనిచేశారు. 1930వ దశకంలో కమ్యూనిస్టుల 'కలకత్తా కమిటీ'లో భాగస్వామి అయినారు. 1936 లో ఎఐసిసి సభ్యునిగా ఎన్నికైనారు. 'స్వాధీనత' బెంగాలీ పత్రికకు సంపాదకునిగా పనిచేశారు. బిటిఆర్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కాలం లో సోమనాధ్ చటర్జీ పొలిట్ బ్యూరోలో ఉన్నారు. 1957లో తొలిసారి బెంగాల్ అసెంబ్లీకి ఎన్నికైన సోమనాథ్ 1977 వరకు కొనసాగారు. 1967, 1969లో రాష్ట్ర మంత్రివర్గాల్లో మంత్రిగా పనిచేశారు. 1984 అక్టోబర్ 19న మరణించారు.

### కాన్పూర్ మహాసభ కన్వీనర్ సత్యభక్త

సత్యభక్త విప్లవకారుడు, కమ్యూనిస్టు, విప్లవ సాహిత్య ప్రచురణ కర్త. 1925లో కాన్పూర్‌లో జరిగిన తొలి కమ్యూనిస్టు (వ్యవస్థాపక) మహాసభ కన్వీనర్. అతడు వివాదాస్పదుడు కూడా. ఉత్తరోత్తరా ఉద్యమం నుండి వైదొలిగారు. అయితే చరిత్రలో అతని ప్రాముఖ్యత ఏ విధంగానూ తగ్గించదగింది కాదు. సిపిఐ వ్యవస్థాపనకు చొరవ తీసుకున్న ఖ్యాతి ఆయనకు దక్కుతుంది.



సత్యభక్త అసలు పేరు చకాన్ లాల్. 1897 ఏప్రిల్ 2న రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌లో జన్మించారు. అతడు విప్లవ పత్రికలు చదువుతూ పెరిగారు. దళిత స్త్రీని వివాహమాడారు. గణేశ్ శంకర్ విద్యార్థి నడిపే 'ప్రతాప్' పత్రిక ప్రభావం కిందకు వచ్చారు. 1912లో పిన్న వయస్సులోనే రహస్య విప్లవోద్యమంలో చేరారు. 1916లో హరిద్వార్ కుంభమేళాలో భారత్ సేవక్ సమాజ్ వాలంటీరుగా పనిచేశారు. గాంధీజీని కలుసుకున్నారు. అహింసా సిద్ధాంతంతో పూర్తిగా ఏకీభవించలేదు. 1918–1920లో సబర్మతి ఆశ్రమంలో ఉన్న సత్యభక్త కాంగ్రెస్ బొంబాయి సభకు హాజరైనారు. 1921లో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. రాజస్థాన్ సేవా సంఘ్‌లో పనిచేస్తుండగా కమ్యూనిస్టు భావాలతో సంబంధం ఏర్పడింది. సాహిత్యం చదవసాగాడు. రష్యన్ విప్లవం ఆకర్షించింది.

కమ్యూనిస్టుల అఖిల భారత మహాసభను పిలవటం గూర్చి ఆలోచించారు. బొంబాయి కమ్యూనిస్టు గ్రూపు కూడా అటువంటి ఆలోచనలో ఉంది. సత్యభక్త 1924 జులై 12న హిందీ దినపత్రిక 'ఆజ్'లో 'ఇండియన్ కమ్యూనిస్టు పార్టీ'ని ఏర్పాటు చేసే ఉద్దేశం ప్రకటించారు. పార్టీలో చేరాల్సిందిగా ఉద్యోగులు, రైతులు, కార్మికులకు విజ్ఞప్తి చేశారు. 'భారతీయ సామ్యవాది దళ్' కార్యదర్శిగా ఆ లేఖపై సంతకం చేశారు. ఇంగ్లీషు పత్రిక 'ఇండియన్ వరల్డ్'లో కూడా ఆయన ప్రకటన ప్రచురితమైంది.

ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ 'భవిష్యత్ కార్యక్రమం' శీర్షికతో (1925 జూన్ 18) సత్యభక్త విడుదల చేసిన కరపత్రంలో, 1925 చివర్లో కాన్పూర్‌లో కాంగ్రెస్ సభలు జరిగే సమయంలో భారత కమ్యూనిస్టుల మహాసభ జరుగుతుందని తొలిసారి ప్రస్తావించటం జరిగింది.

సత్యభక్త చొరవకు బొంబాయి, బెంగాల్ గ్రూపులనుండేగాక పంజాబ్, మద్రాసు గ్రూపులనుండి కూడా సానుకూల స్పందన వచ్చింది. కాన్పూర్ మహాసభలో సత్యభక్త 'ఇండియన్ కమ్యూనిస్టుపార్టీ' రద్దు చేయబడింది. కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) లాంఛనంగా ఏర్పడింది. మహాసభలో ఏర్పాటైన కేంద్ర కార్యవర్గ కమిటీకి సత్యభక్త ఎన్నికైనారు. అయితే త్వరలోనే పార్టీ అంతర్జాతీయతపై విభేదాలలో ఆయన సిఇసి నుంచి రాజీనామా చేశారు. ఆ తర్వాత పార్టీ నుంచి వైదొలిగారు. సానుభూతిపరుడైన జాతీయవాదిగా కొనసాగారు. 1985 డిసెంబర్ 3న 90 ఏళ్ల వయస్సులో అనాథలాగా ఆశ్రమంలో మరణించారు.

# భాగవత్ బలహీనతను ఎత్తిచూపిన ప్రకటన

**అరుణ్ శ్రీవాస్తవ**

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ మార్చినంత వేగంగా రంగులు మార్చడంలో ఊసరవెల్లి కూడా పోటీ పడలేదు. గతంలో కూడా ఆయన ఈ నైపుణ్యాన్ని నిస్సిగ్గుగా ప్రదర్శించారు. ఈ గుణం భాగవత్‌కు వారసత్వంగా లభించింది. అందులో అత్యంత అసాధారణమైన ఘటన – ఈ నెలలో 75 సంవత్సరాలు పూర్తయిన వెంటనే నరేంద్ర మోదీని ప్రధాని పదవి నుంచి తప్పుకోవాల్సిందిగా తాను ఎన్నడూ సూచించలేదనే ప్రకటన తాజాగా చోటు చేసుకుంది. ఈ ఏడాది జూలైలో ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో, ఆగస్టు 27న 'వందేళ్ళ సంఘ్ ప్రయాణం – నూతన దృక్కోణాలు' అనే మూడు రోజుల ప్రసంగాల పరంపరంలో భాగంగా స్వయంగా తాను చేసిన ప్రకటలకు విరుద్ధంగా మాట్లాడుతున్నారు.

2025 జూలై 9న భాగవత్ మాట్లాడుతూ "నీకు 75 ఏళ్ళు నిండగానే, నీవు ఆగిపోవాలని అర్థం చేసుకోవాలి. నీ స్థానాన్ని ఇతరుల కోసం వదిలేయాలి" అని అన్నారు. కానీ, 2025 ఆగస్టు 28న మాత్రం భాగవత్ తన ప్రకటన నుంచి వెనక్కి మళ్ళారు. తాను రిటైర్ అవుతాననో లేదా మరొకరు రిటైర్ అవుతారనో తానెన్నడూ అనలేదని, సంఘ్‌లో తమకు ఇష్టం ఉన్నా లేకున్నా ఒక బాధ్యత అప్పజెబుతారని ఆయన అన్నారు. జూలై ప్రకటన నుంచి వెనక్కు తగ్గాల్సిన కారణం ఏమిటి. ఆయన ఎవరికి భయపడుతున్నారు? ఆయన వెనుదిరగడానికి స్పష్టమైన కారణం ఏమిటంటే ఆయనకు పూర్తిగా నైతిక నిబద్ధతత, మోదీకి వ్యతిరేకంగా నిలబడి, పోరాడే ధైర్యం లేకపోవడమేని అర్థమవుతుంది.

జూలై 9న ఆయన ఏమి అన్నారో తెలుసుకోవడం తప్పనిసరి –"75 ఏళ్ల నిబంధన" ఎంపిక చేసిన కొందరిని పక్కకు తప్పించేందుకు మాత్రమే అమలవుతుంది. కానీ, పై స్థాయిలో వారికి అమలు కాదు" అని అన్నారు. కానీ, ఆగస్టు 28న "ఎవరైనా మీకు 75 ఏళ్ళ సందర్భంగా శాలువా కప్పితే, వారు పదవీ విరమణ గురించి ఆలోచించాలని మోరోపంత్‌జీ(సీనియర్ సంఘ్ నాయకుడు మోరేశ్వర్ నికాంత్ పింగ్లే / మోరోపంత్) చమత్కారంగా చెప్పిన మాటలనే తాను ఉటంకించాన"ని ఆయన అన్నారు.

ఆ రోజున ఆయన ఏమన్నారంటే "నేను రిటైర్ అవుతానని లేదా వేరొకరు రిటైర్‌కావాలని కానీ నేను ఎన్నడూ అనలేదు. సంఘ్‌లో మనకు ఇష్టం ఉన్నా లేకున్నా ఒక బాధ్యత అప్పజెబుతారు. నాకు 80 సంవత్సరాలు ఉన్నా, నన్ను వెళ్ళి 'శాఖ'ను నడపాలంటే నేను ఆ పని చేయాల్సిందే. సంఘ్ ఏ పని చేబితే మనం ఆ పని చేయాల్సిందే.. ఇది అందరి రిటైర్‌మెంట్ గురించి కాదు. సంఘ్ కోరినంత వరకు తాము రిటైర్ అవడానికైనా లేదా పని చేసేందుకైనా సిద్ధమే" అని భాగవత్ అన్నారు. ఇది ద్వంద్వ నాలుక ధోరణి కాదు, ఆయన పలాయన ధోరణిని ఇది సూచిస్తుంది.

కొంతమంది తమను 'దేవుడు పంపాడని' నమ్ముతారని, 'దేవుడు కావాలనిసైతం అనుకుంటారని' భాగవత్ జూలై 9న చెప్పిన మాటలను ప్రజలు ఇంకా మరిచిపోలేదు. ఒకటి మాత్రం స్పష్టం. ఆయన జూలై 9న చేసిన ప్రకటన స్వచ్ఛందంగానే తప్ప ఎలాంటి ఒత్తిడి మధ్య కాదు. కానీ, భయంతో ఆ ప్రకటన నుంచి బలవంతంగా వెనక్కి తగ్గాల్సి వచ్చింది. జూలై 9న ఆయన మోదీని హెచ్చరించాలని కోరుకున్నాడు. కానీ తాజాగా పూర్తి విరుద్ధంగా మాట్లాడడం ద్వారా లక్ష్మణ రేఖ దాటవద్దని ఆయనకు చెప్పినట్లు స్పష్టమైన సందేశం వచ్చింది.

ఆయన అంత బలహీనమైన వ్యక్తి అని, బెదిరింపులకు ఎదురు నిలవలేడని, సవాళ్ళను తిప్పికొట్టలేడని, తన అధికారాన్ని బలపరుచుకోరని ఎవరూ ఊహించలేదు. ఆయన వెనక్కి తగ్గడానికి మరో కారణమేమిటంటే, మోదీ అందించే భౌతిక ప్రయోజనాలు, విలాసాలను వదులుకునే ఉద్దేశ్యం లేదు. "ఆర్ఎస్ఎస్ అడిగినంత కాలం నేను కొనసాగుతాను"అని ప్రేక్షకులకు స్పష్టమైన పదాలలో తెలియజేశారు.






తీసిపారేసినట్లుగా ఆయన వెనుదిరగడం ఆత్మహత్యా సదృశ్యమే. ఇది మరింత ప్రమాదకరమైన ప్రభావాలకు దారి తీసే పరిస్థితులు బహిరంగంగానే కనిపడుతున్నాయి. ఆయన తిరోగమనం కాషాయ వ్యవస్థ మరింత నిర్దయగా హిందూత్వ ఎజెండాను పునరుద్ధరిస్తుందనే బలమైన సందేశం ఇచ్చింది. ఈ ఎజెండా తన ప్రత్యక్ష పర్యవేక్షణలో అమలు జరగాలని భాగవత్ కోరుకుంటున్నారు.

దేశం, ప్రజలు మరింత తీవ్రమైన మతతత్వ అవాంతరాలను ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి. ఆయన జూలై ప్రసంగం మోదీ పని చేయాలనే హెచ్చరికతో కూడిన అర్థం కనిపిస్తుంది. భాగవత్ ప్రసంగాలను విశ్లేషిస్తే ఆయన ఎన్నడూ నిజం మాట్లాడడనేది స్పష్టం. ఆయన చెప్పేది ఒకటి, చేసేది అందుకు పూర్తిగా విరుద్ధమైనదని గతంలో నిరూపితమైంది.

ఆర్ఎస్ఎస్ ఆదేశాల మేరకు ఎస్ఐఆర్‌ను ప్రవేశపెట్టారు. ఈ ప్రక్రియను సరి చేయాలని, దళితులు, కార్మికులు, మైనారిటీల ఓట్లు పోకుండా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ)తో ఇండియా కూటమి, ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా తలపడుతున్నాయి. తాజా పరిణామాలు, ఇసిఐ తిరస్కార ధోరణి చూస్తుంటే ప్రతిపక్షాల డిమాండ్ నెరవేరేలా లేదు. ఆర్ఎస్ఎస్ మిషన్‌ను సంపూర్ణం చేసేందుకు అన్ని రకాల త్యాగాలకు ఇసిఐ, సిఇసి జ్ఞానేశ్ కుమార్ సిద్ధంగా ఉన్నారు.

ఆర్ఎస్ఎస్ ప్రణాళికలు, కుట్రలను బైటపెట్టడం నిజంగా కష్టమైన పనే. గతంలో ప్రకటించిన రిటైర్‌మెంట్ వైఖరిని భాగవత్ వదులుకున్న సమయాన్ని ప్రతి ఒక్కరూ పరిశీలనగా చూడాలి. ప్రతిపక్షాలు మరింత ఐక్యమవుతున్న సమయంలో, ఎస్ఐఆర్ అమలు ఆటంకాలు ఎదుర్కొంటున్న తరుణంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ఇది ప్రతిపక్షాల, ప్రజల దృష్టి మళ్ళించేందుకు ఉద్దేశించిన ఎత్తుగడ మాత్రమే. నెమ్మదిగా ఎస్ఐఆర్ జాతీయ అంశం స్వభావాన్ని సంతరించుకుంటున్నప్పటి నుంచి ఆర్ఎస్ఎస్, బిజెపిల మధ్య సంబంధాలు దెబ్బతినడం భాగవత్‌కు ఇష్టం లేదు.

మోదీ, భాగవత్‌లు ఇద్దరూ అకస్మాత్తుగా దేశం ఎదుర్కొంటున్న జనాభాపరమైన అసమతుల్యత గురించి భయపడడం గమనార్హం. మతమార్పిడి, అక్రమ వలసలు జనాభాపరమైన అసమతుల్యతకు ప్రధాన కారణాలని, మనం అక్రమ వలసదారులకు ఉద్యోగాలు ఇవ్వొద్దని, ముస్లింలు సహా మన స్వంత ప్రజలకే ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన అన్నారు. 'మన స్వంత ప్రజలకే మనం ఉద్యోగాలు ఇవ్వాలి' అనడం ద్వారా ఆయన రాజకీయ జిమ్మిక్కులు చేస్తున్నారు. ఆయన ప్రబోధాలకు క్షేత్రస్థాయి వాస్తవాలు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశం ఇప్పుడు ఉన్నంతగా నిరుద్యోగాన్ని ఎన్నడూ చూడలేదు.

ఒక పరిణామంపై తీవ్రంగా దృష్టి సారించాల్సి ఉంది. సంఘ్ ఎన్నడూ మతపరమైన కారణాలతో ఇతరత్రా ఎవరిపైనా దాడులు చేయడాన్ని విశ్వసించదని, ఇస్లాం ఉండరాదని హిందూ ఆలోచన ధోరణి ఉండబోదని గత గురువారం భాగవత్ ఉద్ఘాటించారు. విశ్వాస రాహిత్యం కారణంగానే హిందువులు అభద్రతతో ఉంటారని, ఏ హిందువూ ఇస్లాం ఉండొద్దని భావించబోడని, మనమంతా మొదట ఒకే దేశం.. అని, మతపరమైన వైఖరితో సహా ఎవరిపైనైనా దాడులకు ఆర్ఎస్ఎస్ విశ్వసించదని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో రోడ్లు, ప్రాంతాలకు "దురాక్రమణదారుల" పేర్లు పెట్టొద్దని చెప్పడం మాత్రం ఆయన మరిచిపోలేదు. వాటికి ముస్లింల పేర్లు పెట్టొద్దని తాను అనడం లేదని, దురాక్రమదారుల పేర్లు మాత్రం పెట్టొదని అంటున్నట్లు చెప్పారు. హిందూ రాజ్యం అనే ఊహ ఎవరికో వ్యతిరేకంగానో లేదా ఎవరో విడిచిపెట్టి వెళ్ళిపోవాలనో ఉద్దేశించి కాదనే కీలకమైన వ్యాఖ్య చేశారాయన.

తమ స్వయం సేవకులను సంఘ్ 'రిమోట్ కంట్రోల్'తో నియంత్రించదని ఆయన అన్నారు. సంఘ్, స్వయం సేవకుల మధ్య నిరంతర సమాచార వ్యవస్థ ఉంటుందన్నారు. వారు నెమ్మదిగా స్వతంత్రంగా మారిపోతారని, వారికి సంఘ్ అవసరం ఉండదని అంటూనే వాస్తవంలో పార్టీ అధ్యక్షున్ని ఎంపిక చేయడం, మోదీ శైలి పనితీరును పెద్ద అంశంగా చేశారు.

న్యూఢిల్లీలో భాగవత్ ఆధ్వర్యంలో జరిగిన మూడు రోజుల కార్యక్రమంలో అందరి దృష్టి బిజెపి సంస్థాగత మార్పులు, నియామకాలపైనే నిలిచింది. ఆర్ఎస్ఎస్, బిజెపిలు ఉనికి సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది అనడంలో నిరాకరించేది ఏమీ లేదు. కాషాయ వ్యవస్థ కొనసాగేందుకు భాగవత్, మోదీలు తమ విబేధాలను కొంత కాలం పూడ్చిపెట్టడం అనివార్యమైంది. 'వందేళ్ళ ఆర్ఎస్ఎస్ ప్రయాణం – నూతన దృక్కోణం' అనే ఆర్ఎస్ఎస్ ఆలోచనకు భాగవత్ రూపకల్పన చేస్తూ, ఈ దిశగా అడుగు వేయడం విస్తృత ప్రాధాన్యం సంతరించుకుంది. ఆర్ఎస్ఎస్ శతాద్ధి ఉత్సవాలు దగ్గరపడుతున్న తరుణంలో స్వయం సమృద్ధి, సాంస్కృతిక విలువలు, పరిపాలన, భౌగోళిక 'ధార్మిక' వ్యవస్థలో భారత పాత్రను రూపొందించడంపై ఆర్ఎస్ఎస్ ఆలోచనను ఆయన వివరించారు. గత బుధవారం జరిగిన కార్యక్రమానికి 55 దేశాల దౌత్యవేతలు హాజరయ్యారు. అలాగే 30 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

తమ మధ్య సంబంధాలు మరింత క్షీణించడం కాషాయ పరివారానికి మంచిది కాదనే అవగాహన భాగవత్‌కు ఉంది. దురదృష్టవశాత్తు మోదీ ఈ దురవస్థను తనకు అనుకూలంగా మార్చుకొని భాగవత్‌ను మరింత అంచుకు నెట్టేశారు. ఆ ఒత్తిడితోనే భాగవత్ ఆర్ఎస్ఎస్, బిజెపి మధ్య మంచి సమన్వయం ఉందని పేర్కొన్నారు. "కొన్ని అభిప్రాయాలు ఉంటాయి. కానీ, మేము చర్చించి, ఒకరి అభిప్రాయానికి అనుకూలంగానో లేదా వ్యతిరేకంగానో ఏకాభిప్రాయంతో ఒక నిర్ణయానికి వస్తాం. తరువాత నేను సమష్టి నిర్ణయాన్ని అనుసరిస్తాను. ఆ స్వభావం ఉన్నట్లయితే, కొట్లాటలు ఉండవు. అభిప్రాయ బేధాలు ఉంటాయే తప్ప మనస్సు నొప్పించేవి ఉండబోవు. మనమంతా ఒకే దిశగా ముందుకు సాగాలే తప్ప, ఇతర మార్గాలలో కాదు" అని భాగవత్ అన్నారు.

తమకు అనుకూలమైన అధ్యక్షుడి కోసం మోదీ, భాగవత్‌లిరువురు ఏడాదిగా ఘర్షణ పడుతున్నారనేది అందరికీ తెలిసిన వాస్తవమే. కానీ, భాగవత్ తన వైఖరిని మార్చుకోవడం ద్వారా, ఆయనను మోదీ తన మార్గంలోకి తెచ్చుకోవడంలో సఫలమయ్యారు. ఎందుకంటే, పదవను ముంచేయాలని ఇప్పుడు భాగవత్ ఏమాత్రం అనుకోవడం లేదు. కొన్ని మంచి మాటల ద్వారా ముస్లింలకు ఉపశమనం కల్పించేందుకు భాగవత్ ప్రయత్నించినప్పటికీ, భవిష్యత్తు పరిణామాలపై వారికి సందేహాలు ఉన్నాయి. వారికి ఆందోళన కలిగించే విషయమేమిటంటే, భవిష్యత్తులో ఆర్ఎస్ఎస్ ఎలాంటి ఆందోళనలో పాలు పంచుకోదని చెప్పకపోవటం, కాశి, మథుర ఆందోళనలో పాల్గొనే విషయంలో వారి కార్యకర్తలకు సంపూర్ణ స్వేచ్ఛను ఇస్తున్నట్లుగా భాగవత్ ప్రకటించడం. "ఇది కేవలం మూడు ప్రదేశాలకు సంబంధించిన అంశం, దానిని చేపట్టండి.." అని అన్నారు. ముస్లింలు ఔదార్యాన్ని ప్రదర్శించి, తమ కార్యకర్తలకు, హిందూ దురభిమానులకు సహకరించాలని ఆయన కోరారు. వారణాసిలో జ్ఞానవాపి మసీదు, మథురలో ఈద్గాను హిందువులకు ఇవ్వాలనే డిమాండ్‌కు సంఘ్ మద్దతునిస్తున్నట్లు భాగవత్ సంకేతాలిచ్చారు.

(ఐపిఎ సర్వీస్)

# విద్యార్థుల గోసలు తీరేది ఎన్నడో?



కసిరెడ్డి మణికంఠ రెడ్డి
ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు
7569548477

ఎన్ని ప్రభుత్వాలు మారినా విద్యార్థుల కష్టాలు, బాధలు తీరడం లేదు. ప్రభుత్వాలు విద్య ను ఒక బాధ్యతగా మానవ వనరుగా చూడటం మర్చిపోయింది. ఎన్నికల హామీలుగా విద్యారంగ పథకాలను ప్రకటించడం, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించడం ఆనవాయితీగా మారింది. హామీల అమలుపై ఊసెత్తకపోవడం, విస్మరించడం సామాన్యమైంది. విద్యను పూర్తిగా ప్రభుత్వరంగం నుండి తప్పించడానికి ప్రైవేట్‌పరం చేయడానికి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థులు పడే పాట్లు అంతా ఇంతా కాదు. మౌలిక వసతుల సమస్యల కృషికి వాటికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయడంపై పాలకుల కు ధ్యాస ఉండటం లేదు. కానీ ఏ పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే ఆ ప్రభుత్వ సిఎం, మంత్రుల, ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు సుందరీకరణకు నిధులు ఇస్తారు త్వరితగతిన పనులు పూర్తి అవుతాయి. మరి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఉండే హాస్టళ్లకు మౌలిక సదుపాయాల కల్పనపై, వాటి అభివృద్ధిపై దృష్టిపెట్టరు. వారి సమస్యలు తెలుసుకోరు ఎందుకు సమస్య లు పరిష్కారం కావు? అనేక పోరాటాలు చేసిన ఫలితంగా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచిన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి చార్జీలు పెంచలేదు? మధ్యాహ్న భోజనం వంటకి కూడా చాలా పాఠశాలలల్లో ప్రత్యేక గదులు లేని పరిస్థితి. గురుకులాలు,మోడల్ స్కూళ్లు, కెజిబివిలల్లో నిత్యం విద్యార్థులకు నిత్యం ఫుడ్ పాయిజనింగ్ జరుగుతున్నాయి. దీంతో విద్యార్థులు అస్వస్థత కు, అనారోగ్యానికి గురవుతున్నారు. దానికి గల కారణం తాగునీరు కలుషితం, నాసిరకం ఆహార వస్తువుల వినియోగం వల్ల జరుగుతున్నాయి.

దీంతో గురుకులాల విద్యార్థులు, వారి తల్లితండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. విద్యార్థుల అన్నం సరిగా పెట్టండి అంటూ రోడ్డెక్కుతు ఉద్యమాలు చేస్తున్న పరిస్థితి తెలంగాణలో ఉంది. ప్రజాప్రతినిధులు గురుకులాల సందర్శన లేదు. ఫుడ్ పాయిజన్‌లకుగల కారణాలు తెలుసుకోవడం లేదు. యూనివర్సిటీలకు పూర్తిస్థాయి విసిలను నియామకం చేసిన ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేస్తేనే విద్య ప్రమాణాలు మెరుగుపడతాయి. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ప్రతిపక్షంలో మాట్లాడిన రేవంత్ రెడ్డి గారు నేడు అధికారం వచ్చాక విద్యాశాఖ తన వద్దే ఉన్న ప్రైవేట్ వారి ఫీజుల దోపిడీపై మాట్లాడటం లేదు. చర్యలు తీసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యార్థినులకు స్కూటీలు, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇస్తామని ప్రకటించారు. అన్ని హామీలను అమలుకు కృషి చేస్తున్నామని అంటున్నారు. మరి విద్యార్థుల హామీల అమలుపై ఎందుకు మాట్లాడటం లేదు? బడ్జెట్‌లో విద్యకు 15%నిధులు కేటాయిస్తామని ప్రకటించి మొదటి, రెండు బడ్జెట్‌లల్లో కేవలం 7% నిధులు మాత్రమే కేటాయించారు

ఫీజు రీయింబర్స్మెంట్ పథకం పేద విద్యార్థులకు ఎంతో ఆసరాగా ఉంటూ లక్షలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్య అందిస్తుంది. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్య చదువుకోవడానికి పైసలు లేక ఫీజు రీయింబర్స్మెంట్ పథకంపై ఆధారపడి ఉన్నత విద్య అభ్యసించాక విద్య పూర్తయి సర్టిఫికెట్లు తీసుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఫీజు బకాయిలు రాలేదని పైసలిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామంటూ యజమాన్యలు చెప్పడంతో పైసలు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోని వారు ఎందరో ఉన్నారు. 2020–21, 2021–22, 2022–23, 2023–24 విద్యా సంవత్సరానికి పెండింగ్ రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిల మొత్తం 8000 కోట్ల రూపాయల వరకు ఉన్నాయి.

ప్రస్తుత విద్యా సంవత్సరం 2025–26కూడా అడ్మిషన్లు పూర్తయి మళ్ళీ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు చేసుకునే గడువు రావస్తుంది. ఈ ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి నిధులు ఇవ్వకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ బాగాలేదు. కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు అంటూ వేలకోట్ల అప్పులు చేస్తు పరిపాలన చేస్తున్నామని మాట్లాడుతున్నారు. గత 18 నెలల్లో చేసిన అప్పుల్లో విద్యార్థుల చదువులకు నిధులు ఎందుకు ఇవ్వలేదు. సరే గత బిఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకుండా వేలకోట్ల రూపాయల భారం వేసింది. అవి ఒకేసారి విడుదల చేయడం సాధ్యంకాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం వారు అధికారంలోకి వచ్చిన నాటినుండి పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను అయినా విడుదల చేస్తే బాగుండేది.

ప్రభుత్వం ఓట్లు ఉన్నవారికి పెండింగ్ నిధులు విడుదల చేస్తూ ఓట్లు లేని విద్యార్థులకు ఫీజు బకాయి లు విడుదల చేయకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఫీజు బకాయిలు విడుదల చేయండి తమ చదువులకు ఇబ్బంది లేకుండా చూడండి అంటూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు రోడ్డెక్కి ఉద్యమిస్తున్న, సిబ్బందికి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు, భవన కిరాయిలు కట్టే పరిస్థితి లేదు అని తాము కళాశాలలు నడపలేము అంటూ ప్రైవేట్ డిగ్రీ, పిజి కళాశాలల వారు కొన్ని నెలలకింద నాలుగు రోజులు కళాశాలలు బంద్ చేసి సెమిస్టర్ పరీక్షలు బహిష్కరిస్తే నాలుగు రోజుల్లో విడుద ల చేస్తామన్నారు. ఇప్పటికీ విడుదల లేదు. ఫీజు బకాయిల విడుదల పట్ల ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యం వీడాలి, ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్ని నేటిప్రభుత్వం గుర్తుపెట్టుకోవాలి. రాష్ట్రంలో విద్యాశాఖ ముఖ్యమంత్రి వద్ద ఉన్న ఎందుకు విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావట్లేదు.

ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలపై సిఎం ఎందుకు మాట్లాడటం లేదు. సిఎం తన వద్ద విద్యాశాఖ ఎందుకు పెట్టుకున్నారు అనే సందేహం ఉంది. విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్న సిఎం విద్యాశాఖపై సమీక్షలు చేయకుండా కనీసం చదువుల వాటికి నిధులు ఎందుకు విడుదల చేస్తలేరు అనే ప్రశ్న విద్యార్థులకు కలుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖపై వెంటనే సమీక్ష నిర్వహించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేసి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను మొత్తం ఒకేసారి విడుదల చేసి విద్యార్థుల ఇబ్బందులు తీర్చి, రాష్ట్రంలో విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలి.

## నందిమల్లకు బిటి రోడ్డు వేయాలని నిరసన

**ప్రజాపక్షం/అమరచింత :** అమరచింత మండల పరిధిలోని నందిమల్ల గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పిడిసియూ ఆధ్వర్యంలో విద్యార్థులచే రోడ్డుపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత అనేక ఏండ్లుగా చంద్రఘడ్ క్రాస్ రోడ్డు నుంచి నందిమల్ల గ్రామానికి బీటీ రోడ్డు వేస్తామని గత ప్రభుత్వం కూడా హామీలు ఇచ్చి విస్మరించిన సందర్భం ఉందని పిడిసియూ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ తెలిపారు. వర్ష కాలంలో ఇతర ప్రాంతాలకు విద్యార్థులు, వృద్దులు అనేక మంది కచ్చ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. వర్షాకాలంలో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురై క్రాస్ రోడ్ వరకు నడుచుకుంటూ వెళ్లి అమరచింత, ఆత్మకూర్ ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి చంద్రఘడ్ క్రాస్ రోడ్ నుంచి నందిమల్ల క్యాంపు వరకు బీటీ రోడ్డును మంజూరు చేసి శంకుస్థాపన కూడా చేసి ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు పనులను చేపట్టలేదని తెలిపారు. తక్షణమే నందిమల్లకు బీటీ రోడ్డు పనులను చేపట్టి గ్రామస్తులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు రాజు, శివ, కళ్యాణి, స్వరూప, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి ఇద్దరు చిన్నారులు మృతి



**ప్రజాపక్షం/నారాయణపేట్:** ఉట్కూర్ మండల పరిధిలోని తిమిరెడ్డి పల్లె తండాకు చెందిన జయమ్మ, పునే నాయక్ దంపతులకు ఇద్దరు కుమారులు అభి, ఆకాష్ వీరి కుటుంబం హైదరాబాదుకు బతుకుతెరువు కోసం వెళ్లారు. వినాయక నిమజ్జనానికి అని ఊర్లోకి వచ్చారు. ఇంటి నిర్మాణం కోసం నీటి సంపును తవ్వగా అందులో వారిద్దరు కుమారులు అభి, ఆకాష్ జారిపడి చనిపోయినట్లు గ్రామస్తులు తెలియజేశారు. చిన్న వయసులో ఇద్దరు కుమారులు మరణించడంతో తల్లిదండ్రులు ఆవేదన రోదనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి



## నిత్యావసర వస్తువుల పంపిణీ

**ప్రజాపక్షం/మక్తల్:** లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో పూరి గూడిసెలు, మట్టిమిద్దెలలో నివసిస్తున్న వారికి ఇంటిపై కప్పుకునే విధంగా 36 మందికి తాడ్ పాల్లను పంపిణీ చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్య ఆంజనేయులు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో తాడ్పాళ్లతో స్టీల్ గిన్నెలు, వంట సామాన్లు, దుప్పట్లు తదితర వస్తువులను అందజేశామని అన్నారు. వర్షాకాలంలో మట్టి మిద్దెలు కారుతూ ఇంట్లోకి నీరు ప్రవేశిస్తున్న వారికి ఇబ్బంది లేకుండా ఇంటిపైన కప్పుకునే విధంగా తాడుపాల్లను అందించామన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి రెడ్ క్రాస్ ప్యాట్రన్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, ప్యాట్రన్ మెంబర్ బి.కొండయ్య ప్యాట్రన్ మెంబర్ వీరేశం, ప్యాట్రన్ మెంబర్ డాక్టర్ శ్రీరామ్, ప్యాట్రన్ మెంబర్ అనుగొండ శ్రీనివాస్ , లయన్స్ క్లబ్ సెక్రటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, సీనియర్ సభ్యులు కోళ్ల వెంకటేష్, కర్ని స్వామి, సుకన్య శేఖర్, నాగరాజు, గవినోళ్ల జైపాల్ రెడ్డి, కాకులారం అశోక్, సాయి జ్యోతి వెంకటయ్య, కట్టా వెంకటేష్, శరణప్ప, మణికంఠ గౌడ్, భార్గవ్ రాణా, వాకిటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వయోజన విద్యపై ప్రత్యేక శిక్షణ



**ప్రజాపక్షం/వీపనగండ్ల :** మండల కేంద్రంలోని ఎంఆర్‌సిలో బుధవారం నవ భారత్ సాక్షరత కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉల్లాస్ ... చదువుకుందాం రండి, చదువు నేర్పుదాం పదండి అనే పేరుతో వయోజన విద్యపై ఉపాధ్యాయులకు, మహిళా సమైక్య బుక్ కీపర్‌లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి నర్సింహ మాట్లాడుతూ 15 సంవత్సరాలు దాటిన ప్రతి వయోజనుడు విద్యను అభ్యసించి అక్షరాస్యులుగా మారాలని భారత ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఆ దిశగా తెలంగాణ ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని చేపట్టి వయోజనులను అక్షరాస్యులుగా చేయడం ప్రధాన లక్ష్యం అన్నారు. విద్య ద్వారా ప్రతి వయోజనుడు తన నిత్య జీవితంలో జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణా కార్యక్రమానికి శిక్షణ నిర్వాహకులు జితేందర్, రామచంద్రయ్య, ఏపిఎం మద్దిలేటి, సిఆర్‌పిలు వెంకటేష్, నాగరాజు, బుక్ కీపర్లు, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒ కార్యాలయం ముందు పారిశుద్ధ్య కార్మికుల ధర్నా



**ప్రజాపక్షం/పెబ్బేరు :** మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమ డిమాండ్ నెరవేర్చాలని పెబ్బేరు మండల ఇంచార్జీ ఎంపీడీఓ రోజారెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా పారిశుద్ధ్య కార్మికుల సంఘం అధ్యక్షుడు మహమ్మద్ అనీఫ్ మాట్లాడుతూ పెండింగ్ జీతాల బకాయిలను వెంటనే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి గ్రీన్ చానల్ ద్వారా పారిశుద్ధ్య కార్మికుల జీతాలను చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నూతన కమిటీకి ఘన సన్మానం

**ప్రజాపక్షం/జడ్చర్ల:** జడ్చర్ల మండల విద్యాధికారి మంజుల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. బుధవారం నాడు ఎంఆర్సి భవనంలో ఆమె నూతన కమిటీకి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నాడు జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ఆయన మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రెస్‌లో పనిచేస్తూ అనేక సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కరించిన విలేకరులకు సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ముమ్ముందు ఇంకా మరెన్నో మంచి వార్త రాసి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన విలేకరులను కోరారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు కలిసికట్టుగా ఉంటూ ముందుకు సాగాలని అవసరమైన సహాయ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విలేకరుల నూతన కమిటీ సంఘసభ్యులు కృష్ణ సుల్తాన్, శేఖర్, మల్లేష్, ప్రభాకర్ తాంబూలం శ్రీనివాస్, సంతోష్ లతో పాటు మాజీ జడ్పివైస్ చైర్మన్ కొడుగల్లు యాదయ్య, సుదర్శన్ గౌడ్, ప్రవీణ్, నాగిరెడ్డి, శ్రీకాంత్, రఘుపతిరెడ్డి, శ్రీను యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు

మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**ప్రజాపక్షం/జడ్చర్ల :** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే యూరియాను తెప్పించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. బుధవారం నాడు జడ్చర్ల పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా దొరకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి కారణమని తెలిపారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో యూరియా కొరత లేకుండా అందించామని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో కొన్ని ప్రాంతాలలో వైరల్ ఫీవర్ వల్ల అనేక మంది ఆసుపత్రి పాలయ్యారు. కెసిఆర్ కుమార్తె కవితను పార్టీ నుండి సస్పెండ్ చేయడం బాధాకరమైనదని అయినా పార్టీ నిబంధనలకు కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. సొంత కూతురైన సరే పార్టీ క్రమశిక్షణ తప్పితే సహించేది లేదని కేసీఆర్ నిరూపించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి విమర్శలు మానుకుని అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన మరోసారి హితవుపలికారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కోటిపల్లి యాదయ్య, రఘుపతిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, ప్రనిల్ చందర్, శివకుమార్, శ్రీనివాస్ యాదవ్, ఇంతియాజ్, లత తదితరులు పాల్గొన్నారు.

# స్థానికసంస్థల తుది జాబితా విడుదల



కలెక్టర్ బదావత్ సంతోష్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** స్థానికసంస్థల ఓటర్ల తుదిజాబితాను నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ మంగళవారం రాత్రి విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికలసంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటర్ల ముసాయిదాను ప్రకటించారు. అన్ని మండలాల్లో అధికారులు ఆయా జాబితాలను గ్రామపంచాయతీ బోర్డులపై అతికించి వాటిపై గత ఆగస్టు 30వరకు అభ్యంతరాలను స్వీకరించారు. 31న వాటిని పరిశీలించి మంగళవారం తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మంగళవారం ప్రకటించిన తుది ఓటర్ల జాబితా ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లాలో 460 గ్రామపంచాయతీలు, 4102 వార్డులు, 4102 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రకారం 6,47,342 ఓటర్లు ఉన్నారని, అందులో 3,23,016 మంది పురుషులు, 3,24315 మంది మహిళా ఓటర్లు, 11మంది ఇతరులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఎన్నికల ఓటర్ల గ్రామపంచాయతీలవారిగా జాబితా వివరాలు పొందుపర్చడం జరిగిందని జిల్లాలోని ఓటర్లు తమ ఓటువివరాలను జాబితాలో చూసుకోవచ్చని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 2025 గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలకు తుది ఓటరు జాబితా, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పర్యవేక్షణలో 20 మండలాల్లోని 460 గ్రామపంచాయతీలకు సంబంధించిన గ్రామవారి, వార్డు వారి ఓటర్ల వివరాలు, పోలింగ్‌కేంద్రాల జాబితా అధికారికంగాప్రకటించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం గ్రామపంచాయతీవారిగా వార్డు తుది ఓటరుజాబితాను ఆగస్టు 28, 2025న ప్రకటించింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో 20 మండలాలకు చెందిన 460 పంచాయతీల ఓటరు వివరాలను పిడిఎఫ్ రూపంలో అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు.

**వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా జరపండి**

భక్తులు వినాయక నిమజ్జనాన్ని నిరాటంకంగా, ఆనందోత్సవాలతో జరుపుకునేందుకు భక్తులు అధికారులు సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణ శివారులోని నాగనూల్ చెరువువద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువులో నీటిమట్టం పెరిగినందున, భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ కట్టుదిట్టమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాలను నిమజ్జనానికి తీసుకొచ్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు చేయకుండా చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఆర్‌డిఓ సురేష్‌బాబు, డిఎస్‌పి శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, తహసీల్దార్ తబితరాణి పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు

ఎస్పీ రావుల గిరిధర్

**ప్రజాపక్షం/పెబ్బేరు :** నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి , తిప్పాయిపల్లి, గ్రామాలలో గ్రామస్తులు, గ్రామ రైతు కమిటీ, మహిళ సంఘాల సహకారంతో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన 18 అధునాతన సీసీ కెమెరాలను పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి (12), తిప్పాయిపల్లి 6 గ్రామాలలో గ్రామ పంచాయతీ ప్రభుత్వ భవనాలలో సీసీ కెమెరాలను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పని చేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదనపు చేయడానికి పోలీసులతో పాటు ప్రజలను , స్వచ్ఛంద సంస్థలను, గ్రామ రైతు కమిటీ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తమ తమ నివాస ప్రదేశాల్లో అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో కొత్తకోటసీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తిప్పాయిపల్లి మాజీ సర్పంచ్ రమాదేవి, మహేశ్వర్ రెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ చెన్నయ్య, అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ గౌడ్ , అయ్యవారిపల్లి గ్రామ పోలీసు అధికారి, వెంకటేశ్వర్ రెడ్డి, తిప్పాయిపల్లి గ్రామ పోలీసు అధికారి, ఆంజనేయులు, గ్రామస్తులు, యువకులు, ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ అభివృద్ధిలో జగదీశ్వర్ రెడ్డిది ప్రధాన భూమిక



నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి

**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ :** మహబూబ్ నగర్ అభివృద్ధి కి కృషి చేసిన కొందరిలో స్వర్గీయ జగదీశ్వర్ రెడ్డి అగ్రగణ్యుడు అని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. రేపు జగదీశ్వర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మహబూబ్ నగర పట్టణంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో వారి విగ్రహాన్ని రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కెరీ మధుసూదన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అభిమానులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డి, ఆదర్శప్రాయుడు అని అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కెరి మధుసూదన్ రెడ్డి నివాసంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవితో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదీశ్వర్ రెడ్డి ఎంతో సౌమ్యుడని ఆయన చెప్పారు. ఆయనతో 2004 నుంచి కూడా వ్యక్తిగతంగా పరిచయం ఉందన్నారు. మహబూబ్‌నగర్ అభివృద్ధిలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారన్నారు. రేపు జరిగే స్వర్గీయ జగదీశ్వర్ రెడ్డి విగ్రహ విష్కరణ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్ట్ దగ్గర జగదీశ్వర్ రెడ్డి విగ్రహావిష్కరణ చేసే ప్రదేశాన్ని వారు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సిజె బెనహార్, అజ్మత్ అలీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు

డీఎస్పీ నల్లపు లింగయ్య

**ప్రజాపక్షం/నారాయణపేట్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని లైన్ వాడ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణనాథుడునీ డీఎస్పీ నల్లపు లింగయ్య దర్శించుకున్నారు. అనంతరం ఆర్గనైజర్స్ కి భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద తప్పకుండా ఆర్గనైజర్స్ అప్రమత్తంగా ఉండాలనీ పోలీస్‌లు పాయింట్ బుక్స్ తనిఖీ వచ్చినప్పుడు వారికి సహకరించాలని, అలాగే మండపాల దగ్గర దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని, సాయంత్రం వేళ గణేష్ లను వీక్షించడానికి వచ్చే సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, మండపాల దగ్గర వచ్చే మహిళల పట్ల గౌరవంతో ఉండాలని తెలిపారు. గణేష్ విగ్రహాల వద్ద శోభయాత్ర వద్ద డిజెలను నిషేధించడం జరిగిందని ఎవరు పెట్టరాదని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ బాక్స్‌లు బంద్ చేయాలని, చట్టుపక్కల కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని మంటప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. గణేష్ ఉత్సవాలను ప్రజలంతా సంతోషంగా, శాంతియుతంగా నిర్వహించుకోవాలని తెలిపారు.



# ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడానికి అవగాహన అవసరం



**ప్రజాపక్షం/వనపర్తి టౌన్ :** ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి అవగాహన అవసరమని మహిళా సాధికార శాఖ కేంద్రం స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిట్రసి సుమ అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ శక్తిలో బుధవారం వనపర్తి మండలంలోని అంకూర్ గ్రామంలో ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఆడ పిల్లలను చదివించాలని, ఆడ పిల్లల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు అందించే సుకన్య సమృద్ధి యోజన, ముద్ర, పిఎంకెవివై, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, పీఎం సురక్ష బీమా యోజన ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 11 శాతం దిగుమతి సుంకం రద్దును ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/కృష్ణ :** సంయుక్తా కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) పిలుపులో భాగంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ముడిపత్తి పై 11 శాతం దిగుమతి సుంకం రద్దును ఉపసంహరించుకోవాలని కృష్ణ మండల తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింగి. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం మక్తల్ డివిజన్ కార్యదర్శి డి. ఆనంద్ మాట్లాడుతూ ముడిపత్తి 11 శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేసి పత్తికి ఎంఎస్‌పి సి 2 ప్లస్ 50 శాతంతో క్వింటాకు రూ.10,075 చొప్పున ప్రకటించాలని, ఆత్మహత్య చేసుకున్న బాధిత రైతు కుటుంబానికి రూ. 25 లక్షలు చొప్పున పరిహారంగా ప్రకటించాలని, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ రంగానికి నష్టం చేసే ఫారెన్ ట్రేడ్ అగ్రిమెంట్ (ఎఫ్‌టిఎ)ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 1991 నుంచి వ్యవసాయాన్ని ప్రభావితం చేసే నవ ఉదారవాద సంస్కరణలు అమలు చేసిన తరువాత అప్పుల కారణంగా రైతుల ఆత్మహత్యలు సర్వ సాధారణగా మారాయని అన్నారు. ఇప్పటి వరకు 4.5 లక్షలకు పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. కానీ గత 11 ఏళ్లుగా మోడీ ప్రభుత్వం రైతులకు ఎటువంటి రుణమాఫీ పథకాన్ని అందించలేదని పేర్కొన్నారు. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో దేశీయ పత్తి ధర పై తీవ్రంగా ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి ధర తగ్గడంతో పెట్టిన పెట్టుబడులు రాక పోవడం వల్ల రైతులు మరిన్ని కష్టాలు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. పత్తి దిగుమతుల సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం పత్తి క్వింటాల్‌కు 10,075 చొప్పున మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ కరకు బసవరాజ్, రాజు, జ్ఞానప్ప తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య





**ప్రజాపక్షం/వెల్దండ :** కుటుంబ కలహాలకారణంగా ముగ్గురుపిల్లలతో బైక్‌పై బయటకువచ్చిన ఓ తండ్రి అనుమానాస్పదంగా మృతిచెందాడు. ఈవిషాదఘటన బుధవారం తెల్లవారుజామున వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామశివారులోని హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారి బూరకుంట సమీపంలో వెలుగు చూసింది. మృతుడు ప్రకాశం జిల్లా ఎర్రగుంటపాలెం మండలం బోయలపల్లి గ్రామానికి చెందిన గుత్త వెంకటేశ్వర్లు(35)గా గుర్తించారు. వెంకటేశ్వర్లు భార్య దీపికతో జరిగిన గొడవల నేపథ్యంలో పెద్ద కుమార్తె మోక్షిత (8), చిన్నకుమార్తె వర్షిణి (8), కుమారుడు శివధర్మ(4)లను తీసుకొని బైక్‌పై ఇంటిని వదిలివెళ్లాడు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా డిండిప్రాజెక్టు పరిసరాల్లో నాలుగురోజులుగా తిరుగుతున్నట్లు సిసిపుటేజిద్వారా గుర్తించారు. అతనివెంట ఉన్న ముగ్గురుపిల్లల ఆచూకి ఇప్పటివరకు తెలియలేదు. గత నాలుగు రోజులుగా హాజీపూర్, డిండి పరిసరాల్లోనే తిరిగినట్లు సిసి పుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు. కాగా బుధవారం తెల్లవారుజామున అనుమానస్పద స్థితిలో వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామశివారులో విగతజీవిగాపడి ఉండటం తన పక్కనే పురుగులమందు డబ్బా కనిపించడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లుగా ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. కాని తనవెంట వచ్చిన ముగ్గురు చిన్నారుల పరిస్థితి ఏంటని పోలీసులు ఆరా తీస్తున్నారు. మొదటగా చిన్న కుమార్తె, కుమారుడిని హాజీపూర్ వద్ద పెట్రోల్‌బంక్ సమీపంలో వదిలి పెట్రోల్ పోయించుకొని వస్తామంటూ విడిచి వెళ్లినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. కాని పెద్దకుమార్తె వెంటపెట్టుకొని వచ్చిన తాను కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వారికోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. భార్య దీపిక ఇచ్చిన ఫిర్యాదుమేరకు ప్రకాశం జిల్లా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. వెల్దండ పోలీసులు కూడా కేసు దర్యాప్తుచేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## మర్రి జనార్దన్‌రెడ్డి కాదు వెర్రి జనార్దన్‌రెడ్డి



మండల కాంగ్రెస్ అధ్యక్షులు మిద్దెరాములు

**ప్రజాపక్షం/బిజినేపల్లి :** నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి కాదు వెర్రి జనార్దన్‌రెడ్డి అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు మిద్దెరాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరువుల కొరతపై స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డిని వ్యక్తిగతంగా విమర్శించడంపై మండల కాంగ్రెస్ నాయకులు బిఆర్‌ఎస్ నాయకులను తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డిని తండ్రిచాటు కొడుకు అని సంబోధించడం పప్పా అని పిలవడం చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. గత దశాబ్దకాలంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మర్రిజనార్దన్‌రెడ్డికి ఎవరితో ఎలా మాట్లాడాలి ప్రజల మధ్యల ఇలా తిరిగి రాజకీయం చేయాలి అనే విషయాలపై నేటికి కూడా ఆయనకు స్పష్టత లేదన్నారు. వర్గాలను గ్రూపులను తయారుచేసే పార్టీ బిఆర్‌ఎస్ పార్టీ అన్నారు. గతంలో ఇదే కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి సహకారంతో గెలిచిన విషయాన్ని మర్రిజనార్దన్‌రెడ్డి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. జిల్లా లంబాడిహక్కుల పోరాటసమితి నాయకులు మాన్యనాయక్ మాట్లాడుతూ రాజకీయం చేయాలికాని వ్యక్తిగతంగా చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పరుషరాములు, మాజీసర్పంచులు అమృత్‌రెడ్డి, దేవరకొండ రామచందర్, బాలరాజు, తిరుపతయ్య, మండల సమన్వయకర్త తిరుపతయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నజీర్, బంగారి పర్వతాలు, మాజీ రైతు సమితి మండల అధ్యక్షులు వెంకటస్వామి, డిసిసిబి ఉపాధ్యక్షులు ముక్తార్, కాంగ్రెస్ మండల నాయకులు కత్తేఈశ్వర్, మాజీ ఎంపిపి ఎద్దులరాములు పాల్గొన్నారు.

## ఆరోగ్య తెలంగాణగా అభివృద్ధి



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా అభివృద్ధి చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ అర్బన్ మండలానికి చెందిన 79 మంది లబ్దిదారులకు 38 లక్షల రూపాయలు విలువైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయంలో ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, ఐఎన్‌టియుసి రాములు యాదవ్, ఏర్పుల నాగరాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, చిన్న మోసిన్, నాయకులు డీలర్ రఘు, కిషన్ నాయక్, అక్బర్, వెంకటలక్ష్మి , తదితరులు ఉన్నారు.

## డిజిటల్ యాప్ ద్వారా పంటకోత ప్రయోగాలు

రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**ప్రజాపక్షం/యాదాద్రి :** కలెక్టరేట్ సమావేశం మందిరంలో బుధవారం రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పంటకోత ప్రయోగాల డిజిటల్ ఆప్ పైన శిక్షణ తరగతులను ఎంపిఎస్ఓ, ఏఈఓలకు అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ మాట్లడుతూ ఎంపిఎస్ఓ, ఏఈఓలు వారికి కేటాయించిన గ్రామాలలో ఎటువంటి పొరపాటు లేకుండా పంటకోత ప్రయోగాలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సేకరించిన వివరాలను సమయానికి డిజిసిఈఎస్ యాప్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పంటకోత ప్రయోగములు నిర్వహిస్తున్నప్పుడు ప్రాథమిక కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సూచనలు తెలియచేసారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రమణ మాట్లడుతూ సేకరించిన వివరాలను సమయానికి డిజిసిఈఎస్ యాప్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ రమణ, జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణ, నీలిమ, యంపిఓలు, ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సమస్యల పరిష్కారం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి బుధవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్తో కలిసి ఆయన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులందరిని ఒక దగ్గరికి తీసుకొచ్చి ప్రజా



సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అధికారులు ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.

## క్రిస్టియన్ మైనార్టీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ (టిజిసిఎంఎఫ్సి) ద్వారా క్రిస్టియన్ మైనార్టీ నిరుద్యోగ యువతకు కౌంటర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ కోర్సులో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 సంవత్సరమునకు గాను అర్హత గల క్రిస్టియన్ మైనార్టీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఇంటర్ విద్యార్హతతోపాటు క్రిస్టియన్ మైనార్టీ బిసిసి సర్టిఫికెట్ లేదా బాప్టిజం సర్టిఫికెట్ కలిగి ఉండాలని, ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. అభ్యర్థి వయసు 18 నుండి 45 సంవత్సరాల లోపు ఉన్నవారు, పట్టణ ప్రాంతం వారికి ఆదాయం రూ.2లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.50లక్షల ఆదాయము కలిగి ఉండి ఆధాయ ధృవీకరణ పత్రం మీసేవా ద్వారా జారీ చేసింది ఉండాలని తెలిపారు. గతంలో ప్రభుత్వం నుండి ఏదైన వృత్తి విద్యలో శిక్షణ పొందిన వారు అనర్హులని స్పష్టం చేశారు. ఈనెల 8వ తేదీ లోపు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి వారి కార్యాలయంలో లేదా విన్సోల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, సూర్యాపేట (భూమిరెడ్డి హాస్పటల్) పక్కన దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9492611057, 9666499929లను సంప్రదించాలన్నారు

## శాంతించిన కృష్ణమ్మ...

సాగర్ ప్రాజెక్ట్ మొత్తం గేట్లు మూసివేత




**ప్రజాపక్షం/నందికొండ:** దాదాపు నెల రోజులకు పైగా తన ఉగ్రరూపాన్ని చూపిన కృష్ణమ్మ బుధవారం శాంతించింది ఇన్నిరోజులుగా శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 3 లక్షలకు పైగా కొనసాగి నఇన్ ఫ్లో నెమ్మదిగా తగ్గి 50 వేలకు చేరుకోవడంతో బుధవారం నాగార్జునసాగర్ జలాశయం గేట్లును పూర్తిగా మూసివేశారు. రిజర్వాయర్ పూర్తి స్థాయి గరిష్ట నీటిమట్టం 590 అడుగులకు 585.20 అడుగులుగా ఉండటంతో వస్తున్న 50 వేల క్యూసెక్కు ల ఇన్ ఫ్లో రిజర్వాయర్ పూర్తిస్థాయి గరిష్ట మట్టానికి చేరుకునేందుకు సరిపోనుండటంతో రిజర్వాయర్ గేట్లను పూర్తిగా మూసివేశారు.

సాగర్ రిజర్వాయర్ సమాచారం: నాగార్జున సాగర్ రిజర్వాయర్ పూర్తి స్థాయి గరిష్ట నీటిమట్టం 590 అడుగులకు బుధవారం సాయంత్రానికి 586.10అడుగులుగా ఉండి నీటి నిల్వ సామర్థం 312.0450 టిఎంసిలకు 300.8385 టీఎంసీలుగా ఉన్నది. కుడి కాలువ ద్వారా 10000 క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 5654 క్యూసెక్కులు, ఎస్ఎల్బిసి,ఏఎంఆర్పి ద్వారా 2400 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతూ ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33657 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ కు 52011 క్యూసెక్కుల నీరు ఇన్ఫ్లోగా వచ్చి చేరుతూ ఉంటే అంతే మొత్తాన్ని అవుట్ ఫ్లోగా దిగువకు విడుదలవుతుంది.

## ఆలేరు బీరప్ప గుడి వద్ద మిగిలిన స్థలాలు పేదలకు ఇవ్వాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేష్



**ప్రజాపక్షం/యాదాద్రి :** ఆలేరు బీరప్ప గుడి దగ్గర మిగిలిన స్థలాలు పేదలకు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఉప తాసిల్దార్ ప్రదీప్కు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్నా పేదల బతుకులు మారడంలేదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం పేదవానికి తిండి, గూడు, గుడ్డ ఉండాలన్నారు. అర్హులైన పేదలు చాలీచాలని బతుకులు బతుకుతూ అప్పుడప్పుడు ప్రభుత్వాలు అనేక ఆశలు చెప్పి ప్రజలను మోసం చేసి ఇవ్వలేదని చెప్పారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి ఇందిరమ్మ రాజ్యం వస్తే ఇంటింటికి మేనిఫెస్టో అని చెప్పి ఇప్పటికీ పేదలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కనకయ్య, రవి, ప్రవీణ్, సరళ, భవాని, ఆంజనేయులు, నీలమ్మ, శ్రీదేవి, యాదమ్మ, భాగ్యలక్ష్మి , సంధ్య అరుణ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగం మృతి సిపిఐకి తీరనిలోటు

**ప్రజాపక్షం/చివ్వెంల :** ఖమ్మంపాటి రామలింగం మరణించడం సిపిఐ మండల పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఖాసింపేట గ్రామంలో ఖమ్మంపాటి రామలింగం సంతాప సభ సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్నతనం నుండి సిపిఐలో ఉంటూ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నాయకులుగా, పార్టీ గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి ఆయన కృషి మరువలేనిదన్నారు. సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కెవిఎల్ మాట్లాడుతూ రామలింగం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఈ ప్రాంతంలో ఉద్యమాలు చేసిన ఘనత వారి కుటుంబానికి ఉన్నదని ఆయన మృతికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. రేగటి లింగయ్య అధ్యక్షతన జరిగిన సంతాప సభలో బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ నాయుడు, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, అనంతుల మల్లేశ్వరి, ఖమ్మంపాటి అంతయ్య, ఖమ్మంపాటి రాము, జి రాజారామ్, చిలక రాజు శ్రీను, ఎండి పాషా, దంతాల పద్మరేఖ, దేశగాని హేమలత, ఐతరాజు లింగయ్య పాల్గొన్నారు.



# మా భూముల్లో రోడ్డు వద్దే వద్దు

ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల డిమాండ్ : తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన..

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. త్రిపుల్ ఆర్ రోడ్ పేరుతో ఉన్న భూములను కోల్పోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మార్గాన్ని, కేంద్ర ప్రభుత్వం అలాట్మెంట్ మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ రహదారులు వేసేందుకు అనేక మార్గాలు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా పేద రైతుల భూముల నుంచి రోడ్లు వేయడం అసహనం కలిగిస్తుందని పేర్కొన్నారు. 2013 చట్టం ప్రకారం రైతు భూమి కోల్పోతే మూడు రెట్లు నష్టపరిహారం అందించే చట్టాలున్న వాటిని పరిగణలోకి తీసుకోకుండా ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని అన్నారు. లింగం వారి గూడెం, పుట్టపాక, సాయి గోని బావి, ఎర్రగుంట, దేవి రెడ్డి బంగ్లా రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థాన్ నారాయణపురం తహసిల్దార్ కే.శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల నాయకులు పల్లె శేఖర్ రెడ్డి, బూరుగు కృష్ణారెడ్డి, చిలువేరు అంజయ్య, దోనూరు నర్సిరెడ్డి, యాదిరెడ్డి, మాటూరి బాలరాజు, దొంతగాని పెద్దలు, భీమనపల్లి గాలయ్య, పుష్ప రెడ్డి, మహేందర్ రెడ్డి, బద్దుల వెంకటయ్య, సుధాకర్, పెంటయ్య, పద్మ, మహేందర్ రెడ్డి, రాములు, భాస్కర్, నరసింహ, సత్యనారాయణ, నాగార్జున, మల్లయ్య, భూ నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.



# భూ భారతి దరఖాస్తులకు ప్రాధాన్యత

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

దరఖాస్తులను పెండింగ్ ఉండొద్దు

**ప్రజాపక్షం/యాదాద్రి :** భూ భారతి రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చి న దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలన్నారు.



### అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా రెవెన్యూ సేవలు ప్రజల చెంతకు వెళ్ళేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్డిఓలు, తహశీల్దార్లతో వెబ్ఎక్స్ ద్వారా భూభారతి, ప్రజావాణి అర్జీలు, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, మీసేవ సర్టిఫికెట్ల పెండింగ్పై సమావేశం నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలపై రెవెన్యూ డివిజనల్ వారీగా సమీక్షిస్తూ చాలా రోజులుగా పరిష్కారం కానీ భూ సమస్యలకై భూభారతి చట్టం రూపొందించటం జరిగిందని, ఒకవేళ తిరస్కరణకు గురైన అర్జీలకు సరైన కారణాలతో వివరించాలని సూచించారు. ఆర్ఎస్ఆర్ అదనపు నమోదులు ఉన్న సర్వే నంబర్లను గ్రామాల వారీగా గుర్తించి, రికార్డులు పరిశీలించి, క్షేత్రస్థాయి పర్యటన చేసి భూమిలేని రైతులకు నోటీసులు జారీ చేసి తొలగించాలని అదేవిధంగా ఎవరికైతే ఆన్లైన్లో నమోదు కావాలో వారి పేర్లు నమోదు చేయాలన్నారు. రాష్ట్రస్థాయి ప్రజావాణి, జిల్లా ప్రజావాణిలలో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతం నుండి జిల్లా కేంద్రానికి వచ్చి వారి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఎంతో ఆశతో వచ్చి అర్జీలను సమర్పిస్తున్నారని అట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెవెన్యూ అధికారులు రైతులకు సహాయపడే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసిన లబ్ధిదారులకి ఆ రోజే రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఒకవేళ తహశీల్దార్ అందుబాటులో లేకపోతే డిప్యూటి తహశీల్దార్కు ఇంచార్జి ఇవ్వాలని, తహశీల్దార్ కార్యాలయంలో రోజువారి రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఒక రిజిష్టర్ నిర్వహించాలని, ఆయన గానీ, ఆర్డిఓలు గాని తనిఖీలు చేసినప్పుడు అట్టి రిజిస్టర్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. పేదవాని సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని వాటి నిర్మాణం కొరకు ఇసుక ఉచితంగా ప్రభుత్వం అందిస్తుంది కాబట్టి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎంపిడిఓలను సమన్వయం చేసుకుంటూ, పంచాయితీ కార్యదర్శుల ద్వారా గ్రామాల వారీగా సమాచారం తీసుకొని ప్రతి ఇంటికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.



## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య

తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ వెంకటేష్

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** పట్టణంలోని జెడ్పిహెచ్ పాఠశాలను తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారుకొండ వెంకటేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా బుధవారం ప్రభుత్వ పాఠశాల లోని 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు భవిష్యత్ జీవితంలో విజయం సాధించడానికి విద్యార్థి జీవితాన్ని ఎలా పునాదిగా ఉపయోగించుకోవాలో తెలియజేస్తూ వారు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా ప్రసంగించారు. దీనిని అందరూ అనుసరించాలని చెప్పారు. అనంతరం మండల స్థాయిలో ప్రధానోపాధ్యాయులకు ఇవ్వబడుతున్న స్వచ్ఛ విద్యాలయ్ హరిత విద్యాలయ్ ఓరియంటేషన్ హాల్ ను సందర్శించి ప్రధానోపాధ్యాయులతో ముచ్చటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్ కోసం ఇప్పటికే చాలా చేసిందని,బదిలీలు,పదోన్నతులు,నూతన టీచర్స్ రిక్రూట్మెంట్ ద్వారా టీచర్లను ప్రభుత్వం సంతృప్తి పరిచిందని, ఇక టీచర్స్ బాగా పనిచేసి ప్రభుత్వ బడులకు వచ్చే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా మరింత అంకిత భావంతో పనిచేయాలని ఆయన కోరారు. తెలంగాణలో పైలెట్ ప్రాజెక్టుగా 4 తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు ప్రస్తుత నిర్వహించడం జరుగుతున్నదన్నారు. రాబోవు కాలంలో నియోజకవర్గానికి 10 పాఠశాలలో ఏర్పాటు చేస్తామని చెప్పి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను భవిష్యత్తులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా మార్చేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలను సమర్పిస్తామని వారు తెలియజేశారు. వారి వెంట జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి,మండల విద్యాధికారి నరసింహ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. రాములు ఉన్నారు.

## ఆదర్శప్రాయుడు సురవరం సుధాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/ నాంపల్లి:** విద్యార్థి దశ నుండి ఉద్యమాలకు అంకితమై విద్యార్థి,యువజన సమస్యల పరిష్కారం కోసం, సమ సమాజ స్థాపన కోసం అలుపెరుగని పోరాటం చేసిన సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప ఆదర్శప్రాయుడు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాజీ ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ బుధవారం నిర్వహించారు.ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా జిల్లాలో సాగు,త్రాగునీరు కోసం, ఫ్లోరైడ్ పరిష్కారం కోసం కార్మికులు, రైతుల హక్కుల కోసం పార్లమెంట్ లోపల, బయట అనేక ఉద్యమాలు నిర్మించారని అన్నారు. చనిపోయిన తర్వాత తన బాడీని వైద్య విద్యార్థుల కోసం ఇచ్చి గొప్ప ఆదర్శప్రాయుడుగా నిలబడ్డారని అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ. గణేష్, శివ, ప్రవీణ్, అనిల్,అఖిల, పూజ, స్నేహ, నయోమి ఉన్నారు.



# రైతు ఆత్మహత్య బాధితులకు రూ.25లక్షల పరిహారం

రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజా రామచంద్రం డిమాండ్

**ప్రజాపక్షం/మునుగోడు:** రైతులు ఏ కారణం చేతనైనా ఆత్మహత్యకు పాల్పడితే కేంద్ర ప్రభుత్వం 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురజా రామచంద్రం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం దేశవ్యాపిత పిలుపులో భాగంగా బుధవారం మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రై సంఘం ఆధ్వర్యంలో మునుగోడు తహసీల్దార్కు రైతు సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు తదనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురజా రామచంద్రం మాట్లాడుతూ పత్తిపై 11 దిగుమతి సుంకాన్ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. పత్తి కి కనీసం మద్దతు ధర (ఎమ్. ఎస్. పి) క్వింటాలుకు 10075 పెంచాలని డిమాండ్ చేశారు.పత్తిని ఉత్పత్తి చేస్తున్న ఈ గొప్ప దేశం యొక్క సంపద సృష్టికి దోహదపడే రైతులను కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తూ అనేక చట్టాలను తీసుకొచ్చి రైతులను క్రమబద్ధంగా మోసం చేయడం పట్ల తీవ్రంగా రైతాంగానికి ఆగ్రహాన్ని తెప్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 19 న పత్తిపై11 దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది దీని ఫలితంగా



దేశ రైతుల ఖర్చులతో పత్తిని దిగుమతి చేసుకోవడానికి 0 సుంకం విధించబడుతుంది. ఈ విధాన తిరుగమనం కేంద్ర ప్రభుత్వ దొల్లతనం అని వారన్నారు. రాబోవు రోజుల్లో కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అన్ని సంఘాల కూడగట్టుకుని రైతులకు అన్ని విధాలుగా అండదండగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్షులు బండ మీది యాదయ్య, మండల కార్యవర్గ సభ్యులు బిలాలు,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దుబ్బ వెంకన్న,కురుమర్తి ముత్తయ్య,రాంబాబు, సత్తి రెడ్డి,నర్సిరెడ్డి తదితరు పాల్గొన్నారు.



## రోడ్డు వెడల్పు చేయాలని ధర్నా

**ప్రజాపక్షం/యాదాద్రి :** రాజపేట మండలం చెల్లూరు గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కట్ట పోచమ్మ చెరువు కట్ట పైన రోడ్డు వెడల్పు చేయాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుల లింగం మాట్లాడుతూ పొట్టి మరి నుండి చల్లూరుకు పోయే కట్ట పోచమ్మ చెరువు దగ్గర రోడ్డు 12 ఫీట్లు ఉండడం వలన పక్కనే చెరువు ఉండడం వలన ఈ దారిలో ఒక బస్సు వస్తే ఎదురుగా వచ్చే వాహనాలకు దారి లేక పక్కకుపోయే క్రమంలో చెరువులో పడి ఎంతోమంది ప్రాణాలు పోతున్నాయని అన్నారు. ఈ రోడ్డు వెడల్పు లేక ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు రోడ్డు వెడల్పు చేస్తానని ఓట్లు వేయించుకున్న నాయకులకు ఈ రోడ్డు కనబడతలేదా అని నిలదీశారు. పొట్టిమరి నుండి వీరారెడ్డిపల్లి చౌరస్తా వరకు డబల్ రోడ్డు చేసి బస్సు నడపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు మూల పోచయ్య మాట్లాడుతూ గజ్వేల్ నుండి బేగంపేట మీదుగా రాజపేట వరకు బస్సును పునరుద్ధించాలని అట్లాగే జగదేపూర్ నుండి వీరారెడ్డి పల్లి మీదుగా చల్లూరు ఆలేరు వరకు బస్సు నడపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కోట మల్లేశం, ఏఐటీయూసీ నాయకులు వీరయ్య, రాములు, సిహెచ్ రామకృష్ణ, బి.మహేందర్, బాలయ్య, మధుమధు, స్వామి పాల్గొన్నారు.

# ఓట్ చోరీ హటావో - ప్రజాస్వామ్యం బచావో

ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో ఎన్ఎస్యూఐ పోస్టు కార్డు కార్యక్రమం

**ప్రజాపక్షం/దేవరకొండ :** ఎన్ఎస్యుఐ తలపెట్టిన ఓట్ చోరీ హటావో ప్రజాస్వామ్యం బచావో పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా బుధవారం దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్రపతికి పోస్టు కార్డు రాశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యూఐ జాతీయ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బాలునాయక్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల కమిషన్ సహకారంతో ఓటు చోరి విధానాలు అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఒకే వ్యక్తికి అనేక చోట్ల ఓట్లు ఉండడం వంటి తీవ్రమైన లోపాలను ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇప్పటికే నిరూపించినప్పటికి, అధికార యంత్రాంగం దానిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే వ్యక్తికి ఒకే ఓటు అనే రాజ్యాంగ సూత్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్దేనని,



వెంటనే ఈ తప్పిదాలను సరిదిద్దాలని, ఓటు చోరి విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్రపతికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యం బతికి ఉండాలంటే ఓటు హక్కు ప్రధానమైన హక్కు అని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వెంకటయ్యగౌడ్, పట్టణ అధ్యక్షులు యూనుస్, వెంకటేశ్వర్లు, సైదులు, సాధిక్, రాంసింగ్, ప్రభు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## మూడు నెలల నుంచి అందని జీతాలు

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** బాధ్యతతో విధులు నిర్వహిస్తున్న సకాలంలో వేతనాలు రాక కుటుంబాలు గడపడం కష్టంగా మారిందని అవుట్ స్టోర్స్ ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఉండవెల్లి మండల పరిధిలోని అలంపూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న ఔట్సోర్సు ఉద్యోగస్తులు జీతాలు రాక మూడు నెలలు అవుతున్న ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. అధికారులకు జీతాలు వస్తున్న ఔట్సోర్సు వాళ్లకు తక్కువ జీతాలే ఇస్తున్న అవి కూడా రాకపోవడంతో కుటుంబాలను పోషించడం బయట అప్పులు తీర్చడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని వారు తెలిపారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న టెక్నికల్ సిబ్బంది కూడా రెండు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ లో కూడా జీతాలు లేక వాచర్లకు కూడా పనిచేసిన డబ్బులు రావడం లేదని వారు పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో చిన్నస్థాయి ఉద్యోగస్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నత అధికారులు స్పందించి వెంటనే జీతాలు విడుదల చేయాలని వారు కోరుతున్నారు.

# క్రీడ

## బుల్స్‌పై దబాంగ్ గెలుపు



**వైజాగ్ :** ప్రొ కబడ్డీ లీగ్ (పికెఎల్) సిజన్12లో దబాంగ్ ఢిల్లీ శుభారంభం చేసింది. మంగళ వారం విశాఖపట్నం పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో దబాంగ్ ఢిల్లీ 41–34 స్కోరుతో బెంగళూరు బుల్స్‌ను ఓడించింది. సీజన్‌లో తొలి మ్యాచ్ ఆడిన దబాంగ్ ఢిల్లీ ఆట గాళ్లు పూర్తిస్థాయిలో ఆధిపత్యాన్ని ప్రదర్శిం చారు. ప్రథమార్ధంలో బెంగళూరు బుల్స్‌ను వరుసగా రెండుసార్లు ఆలౌట్ చేశారు. దబాంగ్ రైడర్లను నిలువరించడంలో బుల్స్ డిఫెండర్లు విఫలమయ్యారు. దీంతో తొలి భాగంలో ఢిల్లీ 21–11 స్కోరుతో ఆధిక్యంలో ఉంది. ద్వితీయార్ధంలో బెంగళూరు అనూహ్యంగా పుంజుకుని పోటీనిచ్చింది. అయితే అప్పటికే పూర్తి ఆధిక్యంతో ఉన్న దబాంగ్ ఆటగాళ్లు మ్యాచ్ చివరి నిమిషాలలో వ్యూహాత్మకంగా ఆడి సీజన్‌లో తొలి విజయాన్ని నమోదు చేశారు. దబాంగ్ రైడర్లు ఆషు మాలిక్ 17 పాయింట్లు, నీరజ్ నర్వాల్ రెండు బోనస్‌లతో 7 పాయింట్లు రాబట్టారు. మరో మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ 39–36 పాయింట్ల తేడాతో పట్నా పైరేట్స్‌ను ఓడించింది.

## జకోవిచ్ శంఖారావం

రికార్డ్‌లో 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ గెలవడమే లక్ష్యంగా కొనసాగుతున్న సెర్బియా దిగ్గజం నోవాక్ జకోవిచ్ మరో ముందడుగు వేసాడు. ప్రతిష్టాత్మక యూఎస్ ఓపెన్ టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ 2025లో ఏడో సీడ్ నోవాక్ జకోవిచ్ అద్వితీయమైన ప్రదర్శనతో సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారు జామున జరిగిన ఈ మ్యాచ్‌లో జకోవిచ్ 6–3, 7–5, 3–6, 6–4 తేడాతో అమెరికా స్టార్, నాలుగో సీడ్ టేలర్ ఫ్రిట్జ్‌ను ఓడించాడు. రెండో సెట్‌లో ఫ్రిట్జ్ తీవ్ర పోటీ ఇచ్చినా.. మూడో సెట్ గెలిచి నాలుగో సెట్‌కు మ్యాచ్‌ను తీసుకెళ్లినా..జకోవిచ్ తన అనుభవంతో ఒత్తిడిని అధిగమించి విజయాన్ని కైవసం చేసుకున్నాడు. కీలకమైన బ్రేక్ పాయింట్‌లను సేవ్ చేసుకోవడం జకోవిచ్‌కు కలిసొచ్చింది. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ 12 ఏస్‌లు, 35 విన్నర్లు కొట్టి 29 అనవసర తప్పిదాలు చేశాడు. 4 డబుల్ ఫాల్ట్‌లతో పాటు 6 బ్రేక్ పాయింట్స్ సాధించాడు. మరో వైపు ఫ్రిట్జ్ 10 ఏస్‌లు, 46 విన్నర్లు కొట్టి 51 అనవసర తప్పిదాలు చేశాడు. ఇదే అతని కొంప ముంచింది.5 డబుల్ ఫాల్ట్‌లతో పాటు 2 బ్రేక్ పాయింట్స్ మాత్రమే సాధించాడు. అతనికి 13 బ్రేక్ పాయింట్ అవకాశాలు దక్కినా.. రెండింటిని మాత్రమే సద్వినియోగం చేసుకున్నాడు. ఇది మ్యాచ్ ఫలితంపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ గెలుపుతో ఫ్రిట్జ్‌తో ఉన్న ముఖాముఖి రికార్డ్‌ను జకోవిచ్ 11–0తో మరింత మెరుగుపర్చుకున్నాడు. శనివారం జరిగే సెమీఫైనల్లో జకోవిచ్ రెండో సీడ్.. కార్లోస్ అల్కరాజ్‌తో తలపడనున్నాడు. ఈ విజయానంతరం జకోవిచ్ శంఖారావం చేశాడు. తన కూతురు బర్త్‌డే కానుకగా ఈ విజయాన్ని అందించాడు. విజయం సాధించిన వెంటనే శంఖారావం చేస్తూ ఫోజిచ్చిన జకోవిచ్.. ఆ తర్వాత ఒళ్ళు పులకరిస్తూ..బ్రేక్ డ్యాన్స్ చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.




## బెంగళూరు తొక్కిసలాట.. మౌనం వీడిన విరాట్ కోహ్లి!



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సిబి) విజయోత్సవ వేడుక విషాదంగా ముగిసిన విషయం తెలిసిందే. 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత టైటిల్ గెలిచిన ఆర్‌సిబి.. బెంగళూరు వేదికగా విజయోత్సవ వేడుకలను ఏర్పా టు చేసింది. అయితే చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోగా.. 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం ఆర్‌సిబి ఫ్రాంచైజీతో పాటు ఆర్‌సిబి ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటన చేసింది. ఆర్‌సిబి కేర్స్ ద్వారా అభిమానులకు అండ గా ఉంటామని ప్రకటించింది. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించింది. 'జూన్ 4, 2025న మా గుండె పగిలింది. ఆ రోజు ఆర్‌సిబి కుటుంబంలోని 11 మంది సభ్యులను మేము కోల్పోయాం. వారంతా మాలో భాగమే. ఆర్‌సిబిని ప్రత్యేకంగా తీర్చిదిద్దడంలో వారిది కీలక పాత్ర. వారు లేని లోటు పూడ్చలేనిది. ప్రతీ ఒక్కరిలోనూ వారి జ్ఞాపకాలను చూసుకుంటాము. మా తొలి అడుగుగా వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు నష్టపరిహారంగా ఇచ్చాం. కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా భవిష్యత్తులో వారికి అన్ని విధాలుగా సపోర్ట్‌గా ఉంటాం. అందుకోసం ఆర్‌సిబి కేర్ పని చేస్తుంది.' అని ఆర్‌సిబి ఫ్రాంచైజీ ఓ ప్రకటనను విడుదల చేసింది.తొక్కిసలాట ఘటన అనంతరం ఇంగ్లాండ్ వెళ్లిపోయిన కోహ్లి.. తాజాగా విచారం వ్యక్తం చేశాడు. 'జూన్ 4న హృదయవిదారక ఘటన చోటు చేసుకుంది. జీవితంలో ఇలాంటి పరిస్థితి వస్తుందని ఊహించలేదు. మా ఫ్రాంచైజీ చరిత్రలోనే అత్యంత సంతోషకరమైన క్షణం విషాదంగా మారింది. ప్రాణాలు కోల్పోయిన అభిమానుల కుటుంబాల కోసం, గాయపడిన వారికి కోసం తీవ్రంగా ఆలోచిస్తున్నాం. వారి కోసం ప్రార్థిస్తున్నాం. మీకు కలిగిన నష్టం మాలో భాగం. ఇక నుంచి జాగ్రత్తగా.. గౌరవంగా, మరింత బాధ్యతతో కలిసికట్టుగా ముందుకు సాగుదాం.'అని విరాట్ కోహ్లి పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలను ఆర్‌సిబి షేర్ చేసింది.

# ఫోకస్





## చరిత్రకు దర్పణం.. ఈ మ్యూజియం



గిజా పిరమిడ్స్ సమీపంలో, నిర్మాణం దాదాపుగా పూర్తికావస్తున్న 'గ్రాండ్ ఈజిప్షియన్ మ్యూజియం' చరిత్రకు దర్పణంగా నిలవనుంది. చరిత్రను తెలుసుకోడం, భవిష్యత్తుకు మార్గాలు వేసుకోవడం ప్రతి తరానికీ అత్యవసరం. ఇదే లక్ష్యంతో, సుమారు ఒక బిలియన్ డాలర్లు (సుమారు రూ. 8,000 కోట్లు) పెట్టుబడితో నిర్మించిన ఈ మ్యూజియం, ఈ ఏడాది నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రజలకు సందర్శనార్థం అందుబాటులో ఉంటుంది. దీని నిర్మాణానికి రెండు దశాబ్దాల కాలం పట్టిందంటే, ఎంత జాగ్రత్తగా తీర్చిదిద్దుతున్నారో అర్థమవుతుంది. 'గ్రాండ్ ఈజిప్షియన్ మ్యూజియం' ఉన్న గిజా పిరమిడ్స్ ప్రాంతానికి చారిత్రక ప్రాధాన్యం ఉంది. సాధారణంగా ఆయా ప్రాంతాలతో సంబంధం లేకుండా, మ్యూజియంలు సుదూర ప్రాంతాల్లో ఉంటాయి. కానీ, గిజా వద్ద ప్రపంచంలోనే అతిపెద్ద మ్యూజియం నిర్మించడం ఓ అద్భుతం. ఇందులో 100,000కి పైగా పురావస్తు తవ్వకాల్లో లభించిన వస్తువులు, నిర్మాణాలు, ఆకృతులను ప్రదర్శించనున్నారు. ఇవి ఈజిప్ట్ జనరాల చరిత్ర, సంస్కృతి, జీవనవిధుల విశిష్టతను వివరిస్తాయి. ఈజిప్ట్ యువ రాజు టుటన్ఖామెన్ సమాధి నుండి లభించిన అన్ని అలంకరణలు, బంగా రు నగలు, పీఠాలు మొదలైనవి కూడా ప్రదర్శనలో ఉంటాయి. వీటిలో చాలా వాటిని ప్రజలు తొలిసారి చూస్తారు. ఆధునిక శిల్పకళతో, భారీ గ్లాస్ వాల్‌లు, ఇన్ఫినిటీ వ్యూ కలిగిన డిజైన్‌తో, ఇటుక, బాలువురు స్టోన్‌లను ఉపయోగించి నిర్మించారు. ఇందులో బొమ్మలు, ఫరావో మమ్మీలు, ఐడియోగ్రామ్స్, పురాతన ఎగిప్షియన్ విగ్రహాలు, చాపలు, మమ్మీలు, ఎగిప్షియన్ కళ సంకేతాలను చూడొచ్చు. వీటితో పాటు డిజిటల్ ప్రదర్శనలు, హాలోగ్రామ్ వ్యవస్థలతో, విజిటర్‌కు సృజనాత్మక అనుభూతి కలిగిస్తాయి. విద్యార్థులు, పరిశోధకులకు ప్రత్యేకంగా డ్రాంగ్ హాల్స్, లైబ్రరీలు కూడా ఉన్నాయి. ఇలాంటి పురావస్తు ప్రదర్శన శాన ప్రపంచంలో మరొకటి లేదనడం అతిశయోక్తి కానేకాదు. దీనికి పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుందని, ఈజిప్టుకు అధిక లాభాలు తెచ్చిపెడుతుందని అంచనా వేస్తున్నారు. అదే సమయంలో ఈజిప్టు నాగరికత గురించిన లోతైన అధ్యయనాలు జరుగుతాయి. విస్తృతమైన సమాచారం ప్రపంచానికి తెలుస్తుంది. ప్రపంచాన్ని ఆకట్టుకునే ఈజిప్ట్ సంస్కృతి, చరిత్ర, శిల్పకళను ఒకేచోట చూపే ఓ అరుదైన కేంద్రంగా ఇది తన ప్రత్యేకతను చాటుకుటుంది. 'గ్రాండ్ ఈజిప్షియన్ మ్యూజియం' ఆధునికత, చరిత్ర ప్రాముఖ్యతను ఒకే చోట కలిపిన అద్భుత ప్రపంచ వారసత్వ కేంద్రంగా చెప్పుకోవచ్చు.




## పోర్చుగల్‌లో పురాతన కట్టడాలు



రోమన్ సామాజ్యం పరఢవిల్లిన కాలంలో, నేటి పోర్చుగల్ ప్రాంతంపై రోమన్లు క్రీస్తు పూర్వం 19వ శతాబ్దంలో దాడి చేసి, వశపరచుకున్నారు. ఆ తర్వాత అక్కడి ప్రాంతంలో నాగరికత విలసిల్లిందనే వాదన ప్రాచుర్యంలో ఉంది. అయితే, ఆ అభిప్రాయం తప్పని, పోర్చుగల్‌లో నాగరికత అంతకంటే ముందుకాలంలోనే విరాజిల్లిందని కొత్త అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. వాయువ్య పోర్చుగల్‌లోని సిటానియా డీ బ్రిటెరోనా పర్వతంపైన ఉన్న కోట, దాని చుట్టుపక్కల గల ఇతర నిర్మాణాలు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. ప్రాచీన కాస్ట్రో సంస్కృతికి కూడా ఈ ప్రాంతం ఒక కీలకమైన కేంద్రంగా నిలిచిందని పరిశోధకులు పేర్కొంటున్నారు. వారి తాజా అధ్యయనాన్ని అనుసరించి, ఇక్కడ నివసించిన వారు ఆ కాలంలోనే ఆధునిక నిర్మాణ కళ, ఇంజనీరింగ్‌లలో విశేష నైపుణ్యాలు ప్రదర్శించారు. ముఖ్యంగా, ఇక్కడ ప్రజల చేత నిర్మితమైన ప్రాచీన స్నానశాల ఉంది. ఈ స్నానశాల సమాజ గ్రామీణ జీవితం, సంస్కృతిలో ముఖ్య పాత్ర పోషించింది. దీనిని కట్టడం కోసం విశాలమైన రాతి పలకలను, నీటి నిర్వహణ వ్యవస్థను ఉపయోగించారు. రోమన్ ఆక్రమణ తరువాత కూడా, అక్కడి ప్రాంతీయ స్వాతంత్ర్యం చెక్కుచెదరలేదు. రోమన్ల ప్రభావం ఎక్కువగానే ఉన్నప్పటికీ, ఈ ప్రాంతంలో ప్రజలు తమ సంస్కృతీ సంప్రదాయాలను కొనసాగించారని అక్కడ గుర్తించిన పలు కట్టడాలు నిరూపిస్తున్నాయి. 'కాస్ట్రో సంస్కృతి'కి సిటానియా డీ బ్రిటెరోజ్ పట్టణం నిలయంగా కనిపిస్తున్నది. అక్కడి నిర్మాణాలు, కళలలో కాస్ట్రో సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. ప్రస్తుత పరిశోధన ద్వారా ఈ ప్రదేశం ఆ భావాలను, ఆ కాలపు జీవనశైలిని తెలుసుకోవడానికి అవకాసం కల్పించింది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ ప్రదేశం పోర్చుగల్‌లోని పూర్వకాలిక సాంస్కృతిక, పూర్వరోమన్ చరిత్రకు గొప్ప సాక్ష్యం. ఇది పురాతత్వవేత్తలు, సందర్శకులకు అందుబాటులో ఉండి ఆ కాలం జీవన విధానాన్ని నేరుగా అనుభవించడానికి అవకాశం కల్పిస్తున్నది. ప్రపంచ గొప్ప పర్యాటక కేంద్రాల్లో ఒకటిగా ఎదుగుతున్నది.



## పత్తిపై దిగుమతి సుంకాన్ని ఎత్తేయాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి సురేష్‌కుమార్



**ప్రజాపక్షం/కొడంగల్:** కేంద్ర ప్రభుత్వ విధానాలు పత్తి రైతుల జీవనోపాధికి వినాశకరంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం పార్టీ కార్యకర్తలతో కలిసి రైతులకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలనే పలు డిమాండ్‌లతో తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పత్తిపై 11 శాతం దిగుమతి సుంకాన్ని రద్దు చేసే నోటిఫికేషన్‌ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. 50 శాతం వరకు దిగుమతి సుంకాన్ని తిరిగి విధించాలని కోరారు. రైతులకు అనుకూలంగా ఉండే చట్టపరమైన చట్టాలను తీసుకురావాలని సూచించారు. పత్తి రైతులకు న్యాయం చేయాలంటే పత్తి కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యొక్క తక్షణ పునర్నిర్మాణం చేసి చెల్లింపుతో తగిన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ఆత్మహత్యల వల్ల ప్రభావితమైన కుటుంబాలకు ప్రత్యేకమైన సహాయ ఫ్యాకేజిని ప్రారంబించడం వల్ల 25 లక్షల రూపాయల పరిహారం అందుతుందన్నారు. రైతుల పిల్లలకు పూర్తి విద్య సహాయం జీవనోపాధి కల్పించాలన్నారు. రైతులను అదుకునేందుకు పంట రుణాలు, వ్యవసాయ పరికరాలు, యంత్ర రుణాలు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బాబ్యానాయక్, శంకర్‌నాయక్, లోక్యనాయక్, మోహన్‌నాయక్, జైపాల్, శివకుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నా

## కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్



**ప్రజాపక్షం/జైనూర్ :** రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. జైనూర్ సిహెచ్‌సి హాస్పటల్‌లో గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు బుధవారం తాత్కాలికంగా సమ్మెను విరమించుకున్నారు. ఆస్పటల్ సూపరింటెండెంట్ అశోక్ ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ గణేష్, ఎఐటియుసి నాయకులతో చర్చలు జరిగాయి. చర్చల్లో సెప్టెంబర్ 20లోపు పెండింగ్‌లో ఉన్న ఇపిఎఫ్, ఇఎస్ఐ కార్డులు, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమణ చేసినట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా టివివిపి, డిఎంఇ పరిధిలో పనిచేస్తున్న మెడికల్ కాలేజీల సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నాలుగు నెలలుగా వేతనాలు అందక కుటుంబ పోషణ కష్టమైందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు చిరంజీవి, కార్మికులు మారుతి, దేవురావు, సందీపు, పరమేశ్వర్, రాహుల్ రంభ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు పోరాటాలు

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య



**ప్రజాపక్షం/నల్లగొండ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలు చేయాలని, ఈ నెల 8న జిల్లా కలెక్టర్ కార్యాలయాలు, మండల తహసీల్దార్ కార్యాలయాల ఎదుట చేపట్టే ధర్నాలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య పిలుపునిచ్చారు. బుధవారం నల్లగొండలోని సిపిఐ జిల్లా కార్యాలయం మగ్దుమ్ భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి కాంతయ్య హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి రూ.2లక్షల 70వేల కోట్లు కేటాయించి, కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి, రోజువారి వేతనం 700 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతంలోని మున్సిపాలిటీలో కూడా ఉపాధి హామీ పనిని విస్తరించాలని, పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. కేంద్రం వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని కోరారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి బలహీన వర్గాలపై, మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు జరిపి వ్యవసాయ కార్మిక కుటుంబాలకు రూ.12 వేలు ఇవ్వాలని ఆయన కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ఆసరా పెన్షన్ పెంచాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ రూ.6000 ఇవ్వాలని, మహిళలకు గృహలక్ష్మి పథకం అమలు జరిపి నెలకు రూ.2500 ఇవ్వాలన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని, స్థలాలు లేనివారికి స్థలాలిచ్చి ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. వ్యవసాయ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ ఉషయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.వెంగళయ్య, నాయకులు వేముల బుచ్చయ్య, ఎండి జానీ మియా, ఉప్పునూతల రమేష్, శంకర్‌నాయక్, లాలయ్య, ఇంజమూరు నరసింహ, వల్లపు పెంటయ్య, జి.పెద్ద నరసింహ, దొటి బిక్షం పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు ఉధృతం

### ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్

**ప్రజాపక్షం/చేర్యాల :** విద్యారంగం సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు ఉదృతం చేస్తామని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెరిపోతుల జనార్ధన్ పేర్కొన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య 90వ వారోత్సవాల ముగింపు సందర్భంగా పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఎంఆర్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో ఎఐఎస్‌ఎఫ్ పతాకాన్ని సమాఖ్య మాజీ రాష్ట్ర నాయకులు మంద పవన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిండెట్ రామగాళ్ల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, గర్ల్స్ కన్వీనర్ శిరీష, చేర్యాల మండల కార్యదర్శి యాసీన్, మాజీ విద్యార్థి నాయకులు అందె అశోక్, ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఆర్థిక సంక్షోభంలో పత్తి రైతులు



**ప్రజాపక్షం/నర్సంపేట :** కేంద్ర ప్రభుత్వ దివాలా కోరు విధానాలతో దేశీయ పత్తి రైతులు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడున్నారని సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) జిల్లా కన్వీనర్ కుసుంబా బాబురావు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) పిలుపుమేరకు రైతు సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి కార్యాలయ అధికారికి వినతిపత్రం అందించారు. ఎస్‌కెఎం డివిజన్ కన్వీనర్ కోరబోయిన కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఆందోళనలో జిల్లా కన్వీనర్ కుసుంబ బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పంటలకు కనీసం మద్దతు ధర కల్పించాల్సింది పోయి కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు, దళారులకు, మార్కెట్ వ్యవస్థను ధారధత్తం చేసి రైతులు వ్యవసాయం చేయలేని స్థితికి నెట్టివేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తక్షణమే పత్తి దిగుమతులపై ఎత్తివేసిన సుంకాలను రద్దుచేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా పత్తికి కనీస మద్దతు ధరను నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతులకు సంపూర్ణ రుణ మాఫీ చేయాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు కనీసం రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌కెఎం డివిజన్ కన్వీనర్ కేశెట్టి సదానందం, యుపిఎన్‌ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, రైతు సంఘం జిల్లా డివిజన్ నాయకులు నాగెల్లి కొమురయ్య, అయిత యాకయ్య, ఎస్‌కె.అన్వర్, కట్కూరి శ్రీనివాసరెడ్డి, కర్నే సాంబయ్య, అనుమాల రమేష్, పిట్టల సతీష్, పాత్కాల సుధాకర్, జిలకర సుదర్శన్, నీరటి బాల కొమురు, బానోతు సమ్మయ్య, గౌరబోయిన అశోక్, వెంకన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న పాలకులు

### దేశ సమగ్రత, విద్యారంగ సమస్యలపై ఉద్యమాలు
### నవంబరులో ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు
### ఎఐఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్‌వి.స్టాలిన్
### ఆహ్వాన సంఘ సన్నాహాక సమావేశం




**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** ఏ సమాజానికైనా అవసరమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, వైజ్ఞానిక, మానవీయ విలువలు ఇచ్చే సాధనం విద్యని, ఆ విద్యనే నేటి పాలకులు భ్రష్టు పట్టిస్తున్నారని ఎఐఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్‌వి స్టాలిన్ విమర్శించారు. బుధవారం స్థానిక హరిత ఇందూర్ ఇన్ సమావేశ మందిరంలో నగరంలోని విద్యావేత్తల, పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు, ఎఐఎస్‌ఎఫ్ పూర్వ నాయకులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులతో, మేధావులు తదితర అన్ని వర్గాల వారితో ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభల సన్నాహాక సమావేశాన్ని సభాధ్యక్షుడిగా ఎస్సెస్సార్ విద్యాసంస్థల అధినేత మారయ్యగౌడ్, కార్యవర్గ సభ్యులు రఘురాం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై స్టాలిన్ మాట్లాడుతూ సమస్యల సుడిగుండంలో, సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేని నిస్సహాయక స్థితిలో పాలకవర్గాలు ఉన్నాయన్నారు. దేశ సమగ్రతపై విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్‌ఎఫ్ అని, జిల్లాలో నవంబర్ 20–22 తేదీలలో మూడు రోజుల పాటు ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు జరగనున్నాయని, ఈ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్రలను అమలు చేస్తున్నారని, దానిలో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం 2020 పేరుతో విద్యా కార్పొరేటీకరణ, విద్యా కేంద్రీకరణ, కాషాయీకరణ చేయాలని చూస్తుందన్నారు. విద్యారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం స్వాగతం పలుకుతోందని , పాలకులు ప్రపంచ బ్యాంకు సలహాలపై ఆధారపడి ప్రభుత్వాలు భాగస్వామ్యమనే పద్ధతిలో విద్యా వ్యాపారానికి పచ్చజెండా ఊపాయన్నారు. రాష్ట్రంలో అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేని దుస్థితిలో ఉందన్నారు. ఇప్పటికే వివిధ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల కాకపోవటంతో కళాశాల నుంచి సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని తద్వారా వారు చదువులు ముందుకు సాగడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు వేదిక కానున్నాయని, ఈ మహాసభలు మూడు రోజుల పాటు జిల్లాలో నిర్వహించుకోవడం సంతోషకరమని, మహాసభల విజయవంతానికి ప్రతిఒక్కరూ సహకరించి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎఐఎస్‌ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకురాలు పశ్య పద్మ మాట్లాడుతూ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాతంత్ర్యం మా జన్మ హక్కు అని 1936 ఆగస్టు 12 ఉత్తరప్రదేశ్ లక్నోలో ఎఐఎస్‌ఎఫ్ ఆవిర్భవించి 90 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై ప్రభుత్వ విద్య పరిరక్షణకు విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఎఐఎస్‌ఎఫ్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిఫ్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు సుధాకర్, భూమయ్య, ఓమయ్య, రామరావు, మారయ్యగౌడ్, రజనీకాంత్, ప్రవీన్, శ్రీకాంత్, అనిల్, రాజుగౌడ్, శ్యాంబాబు, రాజశేఖర్, భానుప్రసాద్, కిరణ్, రామకృష్ణ, నాగజ్యోతి, రమేష్, కైలాష్, సుబోధ్ కుషాల్, బాధ్యులు పాల్గొన్నారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## గుంతలు లేని రహదార్లుగా తీర్చిదిద్దాలి : కార్పొరేటర్



ప్రజాపక్షం/మల్కాజిగిరి : వినాయక నిమజ్జనం సందర్భంగా చెరువులకు వెళ్లే వాహనాల రహదారిలో రోడ్ల మరమ్మత్తు, ప్యాచ్ వర్కులను జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ ఇఇ లక్ష్మణ్, డిఇ మహేష్, ఎఇ నవీన్‌లతో కల్సి మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ బుధవారం పరిశీలించారు. ఎలాంటి ప్రమాదాలు వాటిల్లకుండా గుంతలులేని రహదార్లుగా తీర్చి దిద్దాలని, పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను కోరారు.



## ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు

ప్రజాపక్షం/నవాబుపేట్ : వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ నారాయణ రెడ్డిని సిపిఐ వికారాబాద్ జిల్లా నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగిందని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు ఇందూర్పటి గోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు జిల్లా కమిటి సభ్యులు ఎం.వెంకటేష్, రాంచంద్రయ్య, యాదయ్య, నజీర్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




## నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన అదనపు కలెక్టర్

ప్రజాపక్షం/నాగారం: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను అదనపు కలెక్టర్, మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి రాధికాగుప్తా గత మూడు రోజుల నుండి వచ్చే గణేష్ విగ్రహాల నిమజ్జనంనిర్వహిస్తుండడంతో పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమాలు సజావుగా, సురక్షితంగా జరిగేలా ప్రజల సౌకర్యాలు, రహదారి రవాణా, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భాస్కర్‌రెడ్డి, ఆర్‌ఒ బి నాగేశ్వర్‌రావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీకి అభినందనలు

ప్రజాపక్షం/నాగారం: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని హెచ్‌ఎంటి సూర్యనగర్‌లో నూతనంగా అసోసియేషన్‌ను ఏర్పాటు చేసి కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు రోడ్ల మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కుంచం కృష్ణ, ప్రధాన కార్యదర్శి కోట రామినాయుడు, జాయింట్ సెక్రెటరీ పిట్టల రాజు, ట్రెజరర్‌గా నోముల ఆంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్‌లను మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అనిల్‌రాజ్, శశికాంత్‌రెడ్డి, సోను అన్సారీ, ఆచారి, రఘుమాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

ప్రజాపక్షం/మల్కాజిగిరి : రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానన్న హామీని చట్టసభలో తీర్మానం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గౌతం నగర్ డివిజన్‌లోని అన్నపూర్ణ సొసైటీ భవన్‌లో బుధవారం నిర్వహించిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం సాధించిన అనంతరం పదేళ్లపాటు పాలించిన బిఆర్‌ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధికి కానీ, ఉపాధికి కానీ నోచుకోలేక పోవటంతో పాటు ఆ పార్టీని నమ్మిన ప్రజానీకం మోసపోయారన్నారు. రెండోసారి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను అమలు చేయటమేకాక పదేళ్లపాటు ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డులకోసం ఎదురుచూస్తున్న వారందరికి మంజూరు చేసి నిత్యావసర వస్తువులను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్, పార్టీ శ్రేణులు గజ్జెల లక్ష్మీ కాంతరెడ్డి, వెంకటేష్ యాదవ్, బికె శ్రీనివాస్, చంద్రశేఖర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

### టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

ప్రజాపక్షం/కూకట్‌పల్లి: యాంత్రిక జీవనానికి అలవాటుపడిన ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత పొందుతారని టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. బుధవారం వినాయక నవరాత్రులను పురస్కరించుకుని కూకట్‌పల్లి, ఆల్లాపూర్ డివిజన్‌లలోని పలు ఉత్సవ కమిటీలు, సంక్షేమ సంఘాలు వివిధ మండపాలలో ప్రతిష్టించిన వినాయకుల మండపాలను సందర్శించి స్థానిక వాసులతో కలిసి సత్యం శ్రీరంగం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేశుని చతుర్థి ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకలని, కులమతాలకు అతీతంగా ఈ ఉత్సవాల్లో అందరూ పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మస్తాన్‌రెడ్డి దేవరింటి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, పులిగోళ్ళ శ్రీనివాస్ యాదవ్, కూకట్‌పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనానికి భారీ భద్రతా ఏర్పాట్లు

### నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్



ప్రజాపక్షం/హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో వినాయక నవరాత్రుల పండుగ ముగింపు సందర్భంగా ఈ నెల 6న జరగబోయే గణేశ్ నిమజ్జనానికి భారీగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు హైదరాబాద్ పోలీసు కమిషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్ణన్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, అదనపు కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ జోయల్ డేవిడ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరితో కలిసి బాలాపూర్ గణేశ్ నిమజ్జన శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించారు. బాలాపూర్, చార్మినార్ సర్కిల్, మోజంజాహి మార్కెట్, తెలుగు తల్లి ఫ్లైఓవర్ వంటి ముఖ్యమైన ప్రాంతాలను పరిశీలించిన ఆనంద్ విగ్రహాల ఎత్తు ఆధారంగా వాహనాలపై పలు సూచనలు చేశారు. నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా దగ్గర నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనం కోసం ప్రతి ఏటా ఏర్పాటు చేసే విగ్రహాల ఊరేగింపులు, పోలీసు బందోబస్తు, వ్యర్థాల తొలగింపు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, అత్యవసర వైద్య సేవలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సి.వి. ఆనంద్ మాట్లాడుతూ గణేశ్ శోభాయాత్ర ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరిగేలా 30వేల మంది పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్, బాలాపూర్ విఘ్నేశ్వరుల శోభాయాత్ర సకాలంలో పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని తెలిపారు. సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఏవైనా పనులు పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేసేలా చూస్తామన్నారు.

**72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం : జిహెచ్ఎంసి కమిషనర్**

జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20 ప్రధాన లేక్స్‌తో పాటు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలోని అన్ని ప్రధాన చెరువులలో 134 స్థిర క్రేన్‌లు, 259 మొబైల్ క్రేన్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే 56,187 తాత్కాలిక లైట్లు ఏర్పాటు చేశామన్నారు. హైడ్రా, పర్యాటకశాఖ సమన్వయంతో హుస్సేన్ సాగర్‌లో 9 బోట్లను, డిఆర్‌ఎఫ్ బృందాలను, 200 మంది గజ ఈతగాళ్లను సిద్ధం చేశామన్నారు. పోలీసు సహకారంతో 13 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని, 303.3 కిలోమీటర్ల మేర ప్రధాన ఊరేగింపు మార్గంలో గణేశ్ విగ్రహాల నిమజ్జనం సాఫీగా జరిగేందుకు 160 గణేశ్ యాక్షన్ టీంలను సిద్ధం చేశామన్నారు. ఈ వేడుకల్లో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేసేలా 14,486 మంది పారిశుద్ధ్య కార్మికులు మూడు షిఫ్టులలో రోజుకు 24 గంటలు పని చేస్తున్నారని తెలిపారు. ఈ నెల 2వ తేదీ వరకు నగర వ్యాప్తంగా 1,21,905 గణేశ్ విగ్రహాల నిమజ్జనం జరిగింద ని, ఈ నెల 6న సుమారు 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అంచనా వేస్తున్నామని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కమిషనర్ కర్ణన్ వివరించారు.

**బాలాపూర్ గణేష్‌ను దర్శించుకున్న అధికారులు**

గణేశ్ నిమజ్జనం శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించే ముందు సిపి ఆనంద్‌తో పాటు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, రాచకొండ సుధీర్ బాబు, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిడ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరిలు బాలాపూర్ గణేశ్ విగ్రహాన్ని సందర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. వీరికి బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, కమిటీ సభ్యులు స్వాగతం పలికి కండువా, ప్రసాదం అందజేశారు.

**గణేష్ నిమజ్జనం రూట్ మ్యాప్**

కట్ట మైసమ్మ దేవాలయం→కేశవగిరి → చంద్రాయణగుట్ట ఎక్స్‌రోడ్→మహబూబ్ నగర్ ఎక్స్ రోడ్→ఇంజన్ బౌలి→అలియాబాద్→ నాగుల్చింత జంక్షన్→హిమ్మత్‌పురా→ చార్మినార్ → మదీనా ఎక్స్ రోడ్→ అఫ్జల్ గుంజ్ →ఎంజే మార్కెట్ →అబిడ్స్ జిపిఒ→ బిజెఆర్ విగ్రహం→ బషీర్‌బాగ్ ఎక్స్ రోడ్→ లిబర్టీ→ అంబేద్కర్ విగ్రహం → హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బాండ్).

**ఖైరతాబాద్ గణేష్ రూట్ మ్యాప్:**

బడా గణేశ్ → పాత పిఎస్ సైఫాబాద్ → ఇక్బాల్ మినార్ → తెలుగు తల్లి → అంబేద్కర్ విగ్రహం → హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బాండ్).

### సమస్యలమయం...

## కీసర ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల

- ✻ వర్షం వస్తే తరగతి గదుల్లోకి నీరు
- ✻ లైబ్రరీలో పుస్తకాల కొరత, ఆటవస్తువుల లేమి
- ✻ కోతుల బెడద






ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి : గత కొద్దికాలంగా జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలను సందర్శిస్తూ తనిఖీలు చేస్తున్న జిల్లా కలెక్టర్‌కు ఎప్పటిలాగే సమస్యలమయంగా ఉన్న పరిస్థితులు కనిపించాయి. బుధవారం కీసరలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు., జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన సందర్భంలో విద్యార్థులను సమస్యల ఏవైనా ఉన్నాయా అని ప్రశ్నించగానే తమకు తరగతి గదులు సరిపడే విధంగా లేకపోవటం, గోడ కప్పులు సరిగాలేక తరగతి గదుల్లోకి వర్షం నీరు రావటం, గోడలు చెమ్మగిల్లటం, తాగటానికి నీరు సైతం లేక పోవటం, గ్రంథాలయంలో పుస్తకాలు, ఆట వస్తువులు సరిపడే విధంగా లేవంటూ విద్యార్థులు ముక్తకంఠంతో చెప్పుకొచ్చారు.

అనంతరం కలెక్టర్ స్పందిస్తూ అవసరమైన ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపాల్ నర్సింలును ఆదేశించగా కోతుల బెడద తీవ్రంగా ఉన్నందున గ్రిల్స్ డోర్లు కావాలని కోరారు.

కావల్సినవన్నీ సమకూరుస్తా కానీ చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## రుణమాఫీ రాక నానా ఇబ్బందులు



ప్రజాపక్షం/ ఘట్‌కేసర్ : ఉమ్మడి మండల్ పరిధిలోని రైతులకు తెలంగాణ ప్రభుత్వం నుండి రివాల్సిన రైతు రుణమాఫీ పథకం రాక మండల రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని మేడ్చల్ బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. అఖిలపక్షం పార్టీలు బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్,బిజెపి ఏనుగు సుదర్శన్ రెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ పార్టీలకు చెందిన నాయకులు రైతులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నివాసంలో కలిసి రైతులకు రుణమాఫీ అయ్యేవిధంగా చూడాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రామోజీ,బ్యాంక్ డైరెక్టర్ ధర్మారెడ్డి,గట్టుపల్లి మల్లేష్ మహేష్ గౌడ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన సాంకేతిక కేంద్రానికి శంకుస్థాపన

### మంత్రి వివేక్ వెంకట్‌స్వామి



ప్రజాపక్షం/కొడంగల్ : కొడంగల్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవీ భాధ్యతలు స్వీకరించడం కొడంగల్ ప్రజల అదృష్టమని రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల మంత్రి వివేక్ వెంకట్‌స్వామి అన్నారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండల పరిధిలోని హకీంపేట గ్రామ శివారులో అధునాతన సాంకేతిక కేంద్రా(ఎటిసి)నికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతిరెడ్డి సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశంతో ఎటిసిలను ఏర్పాటు చేయడం ఎంతో హర్షణీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4 వేల కోట్ల రూపాయలతో ఎటిసి ఐటిఐలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఒక మంచి నిర్ణయం తీసుకుందని తెలిపారు. దాదాపు 7 కోట్ల 20 లక్షల నిధులతో హకీంపేటలో చేపట్టిన అధునాతన సాంకేతిక కేంద్రం ద్వారా యువత భవిష్యత్తును మార్చే విధంగా ఉంటుందని అన్నారు. కేవలం భవన నిర్మాణాలే కాకుండా మరింత నిధులతో యంత్రాల కొనుగోలు చేపట్టేందుకుగాను 36 కోట్ల రూపాయలను వెచ్చించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామీణ యువతకు అందుబాటులో ఉండే విధంగా ఎటిసిలను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో శుభపరిణామమన్నారు. సాంకేతిక రంగాల్లో యువతకు అన్ని రంగాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ, సాంఘిక రంగాన్ని అందిపుచ్చుకున్నట్లయితే ఉద్యోగాలు పొందడం చాలా సులభతరమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్‌ప్రసాద్, కడ ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ శేరి రాజేష్‌రెడ్డి, ఇండస్ట్రీస్ జోనల్ మెనేజర్ కవిత, ఏటీసీ ప్రిన్సిపల్ కన్వీనర్ నరేంద్రబాబు, ఏటీసీ ప్రిన్సిపల్ శ్యాంసుందర్, తహశీల్దార్ కిషన్‌లతో పాటు ఆయా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

**షాదిఖానాకు శంకుస్థాపన :** ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థకు చేరిన ముస్లింల షాదిఖానాకు సిఎం రేవంత్‌రెడ్డి కృషితో తెరపడింది. బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు ఆనాడు తెలుగుదేశం పార్టీ ఉన్న నేపథ్యంలో దివంగత ఎంఎల్‌ఏ నందారం సూర్యనారాయణ హయాంలో ప్రభుత్వం భూమిలో పేదలకు ఇండ్లు ఇస్తున్న క్రమంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి కొరకు కొంత స్థలాన్ని కేటాయించి షాదిఖానాను నిర్మించడం జరిగింది. అయితే రేవంత్‌రెడ్డి 2009లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తరుణంలో నిధుల కోసం పలు మార్లు సిఎంలకు నివేదికలు అందించినా అవి కాస్తా చెత్తాబుట్టలోకే వెళ్లేవని చెప్పుకొచ్చా రు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కూడా కెసిఆర్ హయాంలో అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలికిన ఆనాటి నేతలు కేవలం ఓట్ల రాజకీయం చేశారే తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. కాని ప్రస్తుతం మన ఎమ్మెల్యేనే ముఖ్యమంత్రి హోదాలో ఉండటం మనకు కావాల్సిన పనులు చేయించుకునే అదృష్టం మనకు దక్కడం ఎంతో సంతోషకరమన్నారు. దాదాపు 2.50 కోట్లతో నూతనంగా షాదిఖానాను నిర్మించుకోవడం జరుగుతుందని అవసరం అయితే మరింత నిధులు పెంచుకోవడానికి సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. చదువుకున్న యువతీ యువకులకు ల్యాప్‌ట్యాప్‌లను అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఐసిసి కార్యవర్గ సభ్యులు మహ్మద్ యూసుఫ్, మాజీ ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్, మండల పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆసీఫ్ ఆలీ, మల్లికార్జున్, యూత్ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు, మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ నయ్యూంలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



## పంటనష్టం పరిశీలించిన సిపిఐ బృందం

ప్రజాపక్షం/పరిగి : పరిగి మండలం ఆకాల వర్షాలతో పంటనష్టం జరిగిన గ్రామాలలో సిపిఐ బృదం పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పండించిన పంటలు అకాల వర్షాలతో పత్తి, మొక్కజొన్న,పెసర,కంది పంటలకు భారీ నష్టం జరిగింది. రాష్ట ప్రభుత్వం వ్యవసాయ అధికారులుచే పరిశీలన చేయించి రైతులకు పంట నష్టం అంచనవేసి, పతిరైతుకు రూ.30వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాంచంద్రయ్య, యాదయ్య, నజీర్ ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## నష్టపరిహారం ఇచ్చి రైతు కుటుంబాలను ఆదుకోవాలి : రాష్ట్ర రైతు సంఘం

ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి: ఆత్మహత్యలు చేసుకొన్న రైతుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు బుధవారం రైతుసంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ అధ్యక్షుడు డి. జంగయ్య, కార్యదర్శి నిమ్మల నరసింహల ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కల్సి 15 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడి పత్తి రైతులు, భారత వాణిజ్య విధానం , ఇతర సమస్యలపై భారత రైతుల ప్రయోజనాల మేరకు పత్తి దిగుమతి సుంకం రద్దు, మద్దతు ధర పెంపులాంటి పలు సమస్యలను వినతిపత్రం ద్వారా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి వెంకటాచారి, రైతు సంఘం నాయకులు పెరుమాండ్ల నరసింహ, గున్నాల నరసింహాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం : కమిషనర్ పంజాల

ప్రజాపక్షం/ఘట్‌కేసర్ : పర్యావరణ పరిరక్షణలో మనమందరం భాగస్వామ్యం కావాలని ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేష్ అన్నారు. బుధవారం స్ఫూర్తి ఆర్గజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కుంటోళ్ళ యాదయ్య సామాజిక మార్పు కోసం మనం కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పర్యావరణాన్ని పదిల పరుద్దాం భవిష్యత్తుకు భరోసా నిద్దాం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేష్,ఆర్గజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కుంటోళ్ళ యాదయ్య కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలని ప్రతి పౌరుడు బాధ్యతగా ప్రతిజ్ఞ తీసుకోని ముందుకు సాగినప్పుడే ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ సతీష్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి ,కంది సత్యనారాయణ,సభ్యులు వరికుప్పల లింగస్వామి, పరుశురాం, మున్సిపల్ అధికారులు,విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### ఎంపిడిఒ గ్యామా ఆదేశం

ప్రజాపక్షం/దోమ : విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపిడిఒ గ్యామా సూచించారు. దోమ మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలను ఎంపిడిఒ గ్యామా సందర్శంచివంట గదిని, ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వంట గది పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యారుథలు పాల్గోన్నారు.

## వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఎస్‌జిటిలకేనా ?

ప్రజాపక్షం/కుల్కచర్ల : వర్క్ అడ్జస్ట్మెంట్ అనేది కేవలం ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న కుట్రగా భావించవచ్చు, అని పిఎస్‌హెచ్‌ఎంఎ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు తుప్పలి అనంద్ కుమార్ అన్నారు. ఉన్నత పాఠశాలకు లేని రూల్స్ మనకెందుకు, ప్రతి సంవత్స రం డిప్యూటేషన్ విషయంలో ఆందోళన పడవలసి వస్తుంది అని అన్నారు. ఉన్నత పాఠశాలల్లో 20మంది విద్యార్థులు ఉన్నచోట కూడా పదిమంది ఉపాధ్యాయులు ఉన్నప్పుడు, ప్రాథమిక పాఠశాలలో 50మంది విద్యార్థులు ఉన్నచోట ఒక ప్రధానోపాధ్యాయులు, నలుగురు ఉపాధ్యాయులు ఉండకూడదా అని అన్నారు. విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తితో సంబంధం లేకుండా హైస్కూల్లో మాదిరిగా ఒక ప్రధానోపాధ్యాయుడు, నాలుగు సబ్జెక్టులకు నలుగురు టీచర్స్ స్థిరంగా ఉండేటట్లు చూడాలని డిమాండ్ చేశారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## గృహప్రవేశాలకు సిద్ధమవుతున్న ఇందరమ్మ ఇండ్లు

6న మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి రాక

**ప్రజాపక్షం/కొత్తూరు:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించేందుకు రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతున్నట్లు నందిగామ ఎంపిడిఒ సుమతి తెలిపారు. బుధవారం నందిగామ మండల పరిధిలోని అప్పారెడ్డి గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పూర్తి అయిన వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సుమతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకొని నిర్మాణాలను పూర్తి చేస్తుందని, అదే తరహాలో బిల్లులు సైతం లబ్దిదారులకు అందిస్తున్నారని వివరించాచు. ఈనెల 6వ తేదిన అప్పారెడ్డిగూడ గ్రామానికి మంత్రి పోగులేటి శ్రీనివాస్‌రెడ్డి వస్తున్నారని, విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సైతం పాల్గొంటారని వివరించారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన



**ప్రజాపక్షం/షాబాద్:** రెండు బస్తాల యూరియా కోసం రెండు రోజులుగా రోడ్డుపై క్యూ కడుతున్నా రాష్ట, కేంద్ర ప్రభుత్వాలకు రైతుల పై కనికరం కలగడం లేదని షాబాద్ మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మండల కేంద్రంలో ఉదయం నుండి రైతులు ప్రధమిక సహకార సంఘం కార్యాలయం ముందు నుండి రోడ్డు పై వరకు వందల మంది యూరియా కోసం క్యూలో నిలబడి ఒక రైతుకు కేవలం రెండు బస్తాలు మాత్రమే పంపిణీ చేశారు. ఈ విషయంపై అధికారులను నిలదీసిన ఎలాంటి సమాధానం చెప్పడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగా రెడ్డి జిల్లాలో కేవలం షాబాద్ మండలానికి మాత్రమే ఎరువుల కొరత ఎక్కువగా ఉందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నత అధికారులు స్పందించి వెంటనే యూరియా సమస్య పరిష్కరించాలని మండల రైతులు కోరుతున్నారు.

### వెంటనే పంపిణీ చేయాలి : పాలమాకుల శ్రీశైలం

షాబాద్ మండల రైతులకు సరిపడు యూరియా పంపిణీ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 15 రోజులుగా నిరంతరం కురుస్తున్న వర్షాలకు చేతికి వచ్చిన పత్తి, మొక్క జొన్న, వరి పంటలకు అధికంగా యూరియా అవసరం ఉందన్నారు. యూరియా కోసం రైతులు రోడ్డు పై ధర్నా , నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరికాదన్నారు. వ్యవసాయ అధికారులు స్పందించి వెంటనే యూరియా అందించాలన్నారు.

## ఓపెన్ జిమ్‌తో కాలనీవాసులకు ఎంతో ఉపయోగం



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని నార్త్ వైదేహి నగర్ కాలనీలోని వైదేహి నగర్ రోడ్డు నెంబరు 12లో పార్కు స్థలంలో ఓపెన్ జిమ్ పనులు ప్రారంభించడంతో నార్త్ వైదేహి నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు బుధవారం పార్కులో జరగుతున్న జిమ్ పనులను పరిశీలించడంతో జిమ్ ద్వారా కాలనీ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని నార్త్ వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు అన్నారు. పార్కు అభివృద్ధికి సహకరించిన ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్, బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, సభ్యులు నాగరాజు, వేణుగోపాల్, చక్రధర్, వెంకటేష్ గౌడ్, ఈమని కృష్ణ, పిడివి ప్రసాద్, కోటేశ్వరయ్య, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓనస్ ఆసుపత్రి వైద్యుల ఘనత

మే-థర్నర్ సింద్రోమ్‌తో ఎడమకాలి రక్తగడ్డ సమస్యకు విజయవంతంగా చికిత్స




**ప్రజాపక్షం/సరూర్‌నగర్ :** ఎడమకాలి రక్తం గడ్డ కట్టి తీవ్ర ఇబ్బందులతో బాదపడుతున్న ఓ మహిళకు అత్యాధిక సాంకేతిక వైద్యవిధానాలతో అరుదైన వైద్యం అందించినట్లు ఓనస్ రోబోటిక్ హస్పిటల్ యం.డి డాక్టర్ యం.బాల రాజ్‌నాయుడు తెలిపారు. మంగళవారం చంపాపేటలోని ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎడమకాలి రక్తం గడ్డ వాపుతో తీవ్ర ఇబ్బందితో 58 సంవత్సరాల గోపమ్మ ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. మా ఆసుపత్రి వైద్యనిపుణులు గోపమ్మకు డాప్లర్ స్కాన్, సిటీ వెనోగ్రామ్ పరిక్షలతో మేథర్నర్ సింద్రోమ్ కారణంగా ఏర్పడిన డీప్ వెయిన్ థ్రాంబోసిస్ అని గుర్తించారు. ఈ వ్యాది ప్రాణానికి ముప్పు కలిగించేదని, చాలా దీర్ఘకాలిక సమస్యలైన పోస్ట్ థ్రాబోటిక్ సింద్రోమ్‌కి దారి తీయవచ్చన్నారు. మా వైద్య బృంధం అత్యవసరంగా ఎండోవాస్కులర్ చికిత్స అందించారన్నారు. రక్త గడ్డ కరిగించడం, ఇలాయాక్ వెయిన్ వద్ద స్టెంట్ అమర్చడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియ అసమానంగా చాలా విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బృందం పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక గణేష్ నవరాత్రి వేడుకలు



**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** మతసామరస్యానికి ప్రతీక గణేష్ నవరాత్రి వేడుకలని, వినాయక నవరాత్రి వేడుకలకు, భారత స్వాతంత్ర్య పోరాటానికి విడదీయలేని బంధం ఉందని స్వాతంత్ర్య సమరయోధులు ప్రేమయ్య కుమారుడు నాగులపల్లి రాజేశ్వర్ అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో సిద్ధి వినాయక వినాయక మంటపంలో స్వాతంత్ర్య సమరయోధులు ప్రేమయ్య కుమారుడు నాగులపల్లి రాజేశ్వర్, కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లల్లోనే జరుపుకునే పండగను వీధుల్లోకి తెచ్చి, ప్రజలను ఏకం చేసిన ఘనత జాతీయోద్యమనిదే నేత బాల గంగాధర్ తిలక్‌దని ఆయన గుర్తు చేశారు. బ్రిటిష్ వారు విభజించు పాలించు సూత్రంతో దేశ ప్రజలను కులాలు, వర్గాలుగా విడదీయాలని చూశారని, దీనికి విరుగుడుగా సార్వజనిక్ గణేష్ ఉత్సవ్‌ను తిలక్ ప్రారంభించారని రాజేశ్వర్ వివరించారు. కార్యక్రమంలో రాచర్ల శివకుమార్, గౌరీ శంకర్, మందీప్, మహేందర్, కిషోర్, మనీష్, మనోజ్, వినయ్ తోపాటు సిద్ధి వినాయక యూత్ సభ్యులు రావులపల్లి రాజేశ్వర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మురుగునీటి సమస్య పరిష్కారానికి.. జలమండలి, జిహెచ్‌ఎంసి అధికారుల సమన్వయం

### జలమండలి ఎండి అశోక్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మురుగునీటి సమస్య పరిష్కారానికి జలమండలి, జిహెచ్‌ఎంసి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జలమండలి ఎం.డి. అశోక్ రెడ్డి అన్నారు. వర్షపు నీటి కాలువలో మురుగునీరు కలవకుండా ప్రత్యేక పైప్‌లైన్లు నిర్మించాలని సూచించారు. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి జూబ్లీ హిల్స్ పరిధిలోని వెంకటగిరి, కృష్ణ నగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీలలో పర్యటించి అక్కడి సమస్యలను పరిశీలించారు. వర్షం పడినప్పుడు నీరు నిలిచిపోవడం, పాత సీవరేజ్ లైన్లు పూడికకు గురికావడం వంటి సమస్యలపై ఆయన అధికారులతో చర్చించారు. డీసిల్టింగ్ పనులను ఎండీ పరిశీలించారు. ఏళ్లనాటి సీవరేజ్ లైన్లు పూడికతో నిండిపోవడం వల్ల మురుగునీరు రోడ్లపైకి వస్తున్నట్లు అధికారులు వివరించారు. దీనికి తాత్కాలిక పరిష్కారంగా పూడికతీత పనులు వేగవంతం చేయాలని ఎండి ఆదేశించారు. శాశ్వత పరిష్కారంగా రోడ్డుకు సమాంతరంగా మ్యాన్ హోళ్లను పునర్నిర్మించాలని, సీవరేజ్ మాస్టర్ ప్లాన్‌ను



రూపొందించాలని సూచించారు. ఇక్కడ కూడా మురుగునీటి సమస్యలను ఎండి గమనించారు. శాశ్వత పరిష్కారాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, తాత్కాలికంగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా కొన్ని తాగునీటి వాల్వ్ చాంబర్లు పాడైపోవడాన్ని ఎండీ గమనించారు. ఇది కలుషిత నీరు సరఫరా అయ్యేందుకు కారణమవుతుందని గుర్తించారు. ఈ సమస్యను నివారించడానికి, పాడైన వాల్వ్ చాంబర్లను



వెంటనే గుర్తించి రోడ్డుకు సమాంతరంగా పునర్నిర్మించాలని ఏఎంఎస్ ఏజెన్సీని ఆదేశించారు. కలుషిత నీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిరుపయోగంగా ఉన్న చేతి పంపులను గుర్తించి, వాటిని ఇంజెక్షన్ బోర్ వెల్స్‌గా మార్చాలని ఆదేశించారు. భూగర్భ జలాల పరిరక్షణకు ఈ చర్యలు దోహదపడతాయని తెలిపారు. ఈ పర్యటనలో ఎండితో పాటు సిజిఎం ప్రభు, జిఎం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### తాగునీటి వృథాకు జరిమానా

బంజారా హిల్స్‌లో తాగునీటిని వృథా చేసిన ఇద్దరికి జలమండలి అధికారులు జరిమానా విధించారు. జలమండలి ఎండి అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12లో రోడ్డుపై నీరు ప్రవహించడాన్ని ఎండి అశోక్ రెడ్డి గమనించారు. విచారణ జరపగా, ఒక వ్యక్తి తాగునీటిని కార్, బైక్ కడగడానికి ఉపయోగించినట్లు తేలింది. దీంతో ఆగ్రహించిన ఎండి, అతనికి రూ.10,000 జరిమానా విధించాలని ఆదేశించారు. అదే ప్రాంతంలో మరో వ్యక్తి తన ఇంటిలోని తాగునీటి సంపు నిండినప్పటికీ పట్టించుకోకపోవడంతో నీరు పొంగిపొర్లి దాదాపు కిలోమీటరు దూరం రోడ్డుపై వృథాగా ప్రవహించింది. నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను అతనికి రూ.5,000 జరిమానా విధించారు. జలమండలి సరఫరా చేసే తాగునీటిని ఇలా ఇతర అవసరాలకు ఉపయోగించవద్దని, అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎండి అశోక్ రెడ్డి హెచ్చరించారు.

## సియేట్ మారుతి హిల్స్ కాలనీ బాధితుల ఆందోళన




**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** తాము కష్టార్జితంతో కొన్న ప్లాట్లను తమకు దక్కకుండా చేయడం అన్యాయమని సియేట్ మారుతి హిల్స్ కాలనీ బాధితులు ఆందోళన వ్యక్తంచేశారు. బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కాలనీ బాధితులు డాక్టర్ సదానందం, ఓరుగంటి రాజేంద్రప్రసాద్, నాగేందర్ కుమార్, ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, గుట్టల బేగంపేటలోని సర్వే నం.12,13 లో సియేట్ మారుతి హిల్స్ కాలనీ నివాసితుల పాట్లు ఉన్నాయని తెలిపారు. అయితే, తమ పాట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మండలం, అల్లాపూర్ గ్రామం సర్వే నం.30లోని సున్నంచెరువులో ఉన్నాయంటూ పేర్కొనడం అన్యాయమన్నారు. వేర్వేరు ప్రాంతాలైనా తమ ప్లాట్లు ఎఫ్‌టిఎల్‌లో ఎలా ఉంటాయని ప్రశ్నించారు. హైడ్రా తమ ప్లాట్లను కూల్చడం అన్యాయమన్నారు. రెండు దశబ్దాల క్రితం తాము ప్లాట్లు కొన్నప్పుడు అక్కడ ఎలాంటి ఎఫ్‌టిఎల్ కానీ, బఫర్‌జోన్ కానీ లేదని స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని తమ ప్లాట్లు తమకు దక్కేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బాధితులు డాక్టర్ సాంబశివరావు, కుద్దుస్, కృష్ణమూర్తి, ఎస్.జయశ్రీ పాల్గొన్నారు.

# జిపిఒలుగా 271మంది ఎంపిక

### కలెక్టర్ నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** గ్రామ పాలన అధికారి(జిపిఒ)లుగా జిల్లా నుండి 271 మంది ఎంపికైనట్లుగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ముఖ్యమంత్రి కార్యక్రమంతోపాటు గణేశ్ నిమజ్జనం, వనమహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లు, ఫీవర్ సర్వేపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి 271 మంది జిపిఒలుగా ఎంపికయ్యారని, వీరిని 5న హైదరాబాద్‌కు 8ప్రత్యేక బస్సులలో తరలించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. జిపిఒ అభ్యర్థులు ప్రత్యేక బస్సులలో వారిని హైదరాబాద్ కు తీసుకెళ్లడం జరుగుతుందని, ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారి, కానిస్టేబుల్‌ను నియమించాలని, కార్యక్రమం జరిగే ప్రాంతంలో మన జిల్లాకు కేటాయించిన చోటనే జిపిఒ అభ్యర్థులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.

### ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒ లు తమ పరిధిలోని చెరువుల వద్ద ఏర్పాట్లకు సంబంధించి మరోసారి సందర్శించి పరిశీలించాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. చెరువుల వద్ద పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని, క్రేన్‌లు, గజ ఈతగాళ్లు, వైద్య బృందాలు, తాగు




నీటి వసతి ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లపై సమీక్షిస్తూ ఇండ్లు లేని నిజమైన నిరుపేదలను గుర్తించాలని, వారు ఇండ్లు నిర్మించుకునేలా చూడాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రతిగ్రామంలో, మున్సిపాలిటీల పరిధిలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించి జ్వరం వచ్చిన వారికి మందులు అందించాలని, మందులను అందించడం వలన వ్యాధులను తగ్గించేందుకు వీలుంటుందని తెలిపారు. వనమహోత్సవం లక్ష్యాలను వంద శాతం పూర్తి చేస్తూ, వారంలోపు మండలాలు, మున్సిపాలిటిల వారిగా మొక్కలు నాటడంతో పాటు జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓలు చంద్రకళ, జగదీశ్వర్‌రెడ్డి, డిపిఒ సురేష్ మోహన్, డిఆర్‌డిఎ పిడి శ్రీలత, హౌసింగ్ పిడి డి ఛాంప్లానాయక్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వనజాతతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతను అందించే బాధ్యత విద్యార్థులదే

-మహేంద్ర అండ్ మహేంద్ర
సీనియర్ జిఎం అనిల్ కుమార్ మహేంద్రకర్

**ప్రజాపక్షం/గండిపేట:** ప్రపంచానికి ఆధునిక సాంకేతికతలను అందించే బాధ్యత విద్యార్థులదేనని మహేంద్ర అండ్ మహేంద్ర సీనియర్ జిఎం అనిల్ కుమార్ మహేంద్రకర్ అన్నారు. గండిపేట్ మండల పరిధిలోని మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజిఐటీ) కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం మాజిస్టెక్'2025 ప్రారంభమైంది. ఎంజిఐటి ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యార్థుల విభాగం ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్తంగా ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం సెప్టెంబర్ 3,4, 2025న ఈ సింపోజియంను నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిథి మహీంద్రా మహీంద్రా సీనియర్ జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ మహేంద్రకర్, గౌరవ అతిథిగా శాస్త్రవేత్త మాజీ డైరెక్టర్ జనరల్, నావల్ సైన్సెస్ అండ్ మెటీరియల్స్ డిఆర్‌డిఓ డా వై. శ్రీనివాస రావు, కీలకోపన్యాసకులు, టెక్నికల్ డైరెక్టర్ 7ఎస్ టెక్నాలజీస్ డా పి చంద్రశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫసర్ కె. సుధాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ




సందర్భంగా అనిల్ కుమార్ మహేంద్రకర్ మాట్లాడుతూ సమకాలీన సామాజిక అవసరాలకు పరిష్కారాలు అందించే వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమాలలో పోస్టర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్ పో,టెక్ క్విజ్, డ్రోన్ రోబోటిక్స్, అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటో క్విజ్, ప్రాంప్ట్ ప్రాడిజీ, సర్క్యూట్ రిలే, ఎలక్ట్రిక్ కాష్, సర్క్యూట్ అమెండింగ్, కోడ్ స్క్రేంబుల్,డిస్టర్బ్ కోడ్, గెస్ ది అవుట్‌పుట్, బైట్ క్వెస్ట్, ఎఐ టూల్స్ ఉపయోగించి ఫ్రంటెండ్ డిజైన్/డెవలప్‌మెంట్, కాన్‌స్ట్రక్చర్ గేట్‌క్రాషర్,ప్రాంప్ట్‌క్రాఫ్ట్ వంటివి ఉన్నాయి.

## పద్మశ్రీ శోవన నారాయణ్‌కు 'మీనాక్షి అమ్మ' పురస్కారం

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** శ్రీసాయి నటరాజ అకాడమీ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ గురు కళాశ్రీ ప్రొఫెసర్ పి.రమాదేవి మాతృమూర్తి 'మీనాక్షి అమ్మ పురస్కారం– 2025'ను పద్మశ్రీ గ్రహీత గురు శోవన నారాయణ్ అందుకొన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమానికి రిటైర్డ్ ఐఎఎస్ ఎల్.వి.సుబ్రహ్మణ్యం, తెలుగు వర్సిటీ రిజిస్ట్రర్ కోట్ల హనుమంతరావు, ఎస్ఎన్ఎ అవార్డు గ్రహీత కళాకృష్ణ, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత భాగవతుల సేతురామ్, కూచిపూడి నాట్యగురు భారతి హాజరై మీనాక్షి పురస్కారం అందుకొన్న శోవన నారాయణ్‌ను అభినందించారు.



## భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ఆందోళన

బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో హెచ్‌ఎండబ్ల్యు కార్యాలయం ముట్టడి

**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** కొంతకాలంగా బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లో శివారు కాలనీలకు భూగర్భ డ్రైనేజీ మెయిన్ పైప్‌లైన్ లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుకుంటున్న ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం దారుణమని, ఫారెస్టు అడవి ప్రాంతం ఉండడంతో అందుల్లో నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేయడంతో దాదాపు 23 కాలనీలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం నాగార్జున సాగర్ జాతీయ రహదారి, హెచ్‌ఎండబ్ల్యూ, ఎస్ఎస్‌బి కార్యాలయం ముందు బిజెపి నాయకులు, స్థానిక కార్పొరేటర్ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బైటాయించి నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా జలమండలి అధికారులను కలిసిన ప్రయోజనం లేకపోవడంలో సమస్యలను పరిస్కారం కోసం ధర్నా నిర్వహించే పరిస్థితి నెలకొందన్నారు. భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కారం చేయడం ద్వారా 23 కాలనీలకు ఉపశమనం కలుగుతుందన్నారు. ధర్నా నిర్వహిస్తున్న బిజెపి నాయకులను వనస్థలిపురం పోలీసులు అరెస్టు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో పార్టీ అర్బన్ అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కాంటెస్టెడ్ ఎంఎల్ఏ సామ రంగారెడ్డి, కాలనీ వాసులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తా





### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రజాపక్షం/షాద్‌నగర్ :** షాద్‌నగర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 2,18వ వార్డులో రూ.2.16కోట్ల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటిలోని అన్ని వార్డుల్లో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నామని, ఇందుకు ప్రజలందరు సహకరించాలని పేర్కొన్నారు.

### షాద్‌నగర్ డివిజన్‌కు 30అంగన్‌వాడీ కేంద్రాలు మంజూరు

డివిజన్‌లోని ఆరు మండలాలకు 30అంగన్‌వాడీ కేంద్రాలు మంజూరు కావడంతోపాటు కొందుర్గు మండలంలో వివిధ గ్రామాల్లో నిర్మించనున్న బ్రిడ్జిలకు రూ.30కోట్లు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు రూ.200కోట్లు, స్టేడియం నిర్మాణానికి రూ.10కోట్లు, నాలుగు లైన్ల రహదారి, త్రిబుల్‌ఆర్ రోడ్డు, రూ.5.60కోట్ల నిధులతో రోడ్లను నిర్మించేందుకు నిధులు తీసుకువచ్చినట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. దాంతో కొందుర్గు మండల కాంగ్రెస్ నేతలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

### పదేళ్ల అవినీతి చరిత్ర రాష్ట్ర ప్రజలందరికీ తెలిసింది

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని కప్పి పుచ్చుకునేందుకే బిఆర్‌ఎస్ శ్రేణులు న్యాయస్థానాలను ఆశ్రయించడమే కాకుండా ఆందోళనలు చేయడం సిగ్గుచేటని తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మెన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో లక్షకోట్ల అవినీతి జరిగిందని కన్న కూతురే బట్టబయలు చేశాక ఇంకేముంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు హరీష్‌రావు, కెటిఆర్‌ను విశ్వప్రయత్నాలు చేస్తున్నారన్నారు. పదేళ్ళ కాలంలో ఇష్టం వచ్చినట్లు దొచుకోవడం పనిగా పెట్టుకున్నారే తప్పా ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పటి యుపిఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ఇస్తే తెరచాటు రాజకీయాలు చేసి ఎన్నో ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించేందుకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కృషి చేస్తే అడ్డుకున్నారన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రద్దు చేసి ఎలాంటి అనుమతులు లేకుండానే టెక్నికల్ ఇబ్బందులు ఉనాన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం రిజర్వాయర్లు గోదావరి నదిలలో కొట్టుకుపోయాయన్నారు. దక్షణ తెలంగాణ ప్రాంతాన్ని కెసిఆర్ పూర్తిగా విస్మరించారని, రూ.38వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాలకు సాగునీరు అంధించలేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేయడమే కాకుండా అందినకాడికి దోచుకున్నారన్నారు. కార్యక్రమాలలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, కమీషనర్ సునీత, డైరెక్టర్ కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, నేతలు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, పురుషోత్తం రెడ్డి, కృష్ణారెడ్డి, జితేందర్‌రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, జకారం చంద్రశేఖర్, లింగారెడ్డిగూడ అశోక్, సీతారాములు, కత్తి చంద్రశేఖర్ అప్ప, శంకరయ్య, చందులాల్, హన్మంత్‌రెడ్డి, రహీం తదితరులు పాల్గొన్నారు.

# రీల్



## చినజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్న పూరి

ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్ , హీరోయిన్ ఛార్మి ఇద్దరు కలసి సినిమాలు తీస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్య వీరిద్దరూ కలసి తీసిన సినిమాలు ఏవి కలసి రాలేదు. బాక్సాఫీస్ వద్ద బోల్తా పడ్డాయి. ఈ నేపథ్యంలో చిన జీయర్ స్వామిని కలిసి పూరి జగన్నాథ్, ఛార్మి ఆశీర్వాదం తీసుకున్నారు. రమణిజ చర్య విగ్రహాన్ని కూడా సందర్శించారు.చిన జీయర్ తో కొద్ది సేపు మాట్లాడారు. ఈసారి మీకు మంచే జరుగుతుంది అని జీయర్ స్వామి ఆశీర్వదించినట్టు తెలుస్తోంది. తమిళ నటుడు విజయ్ సేతుపతితో పూరి జగన్నాథ్ సినిమా చేస్తున్నారు.

## 'మిరాయ్'లో శ్రియ పోస్టర్ రిలీజ్



తేజ సజ్జా హీరోగా కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం మిరాయ్. ఈ సినిమాలో నటి శ్రీయ శరన్ ఓ కీలక పాత్ర పోషిస్తోంది. ఈమెకు సంబధించిన పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సినిమాలో శ్రీయ అంబికాగా తల్లి పాత్రలో నటించారు. సినిమాలో ఇది అత్యంత కీలమైన పాత్రగా దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని చెప్పున్నారు. విడుదలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో సినిమా పబ్లిసిటీలో భాగంగా శ్రీయ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ చిత్రంలో తేజ సజ్జ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా నటిస్తోంది. జగపతిబాబు మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందించారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. గౌర హరి సంగీతం, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సుజిత్ కుమార్ కొల్లి పని చేస్తున్నారు. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 12న పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.

## సెప్టెంబర్ 4 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో 'కన్నప్ప' స్ట్రీమింగ్



డైనమిక్ హీరో విష్ణు మంచు 'కన్నప్ప'తో అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. థియేటర్లలో దూసుకుపోయిన ఈ 'కన్నప్ప' చిత్రం ప్రస్తుతం ఓటీటీలోకి రాబోతోంది. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చిన ఈ చారిత్రక చిత్రం సెప్టెంబర్ 4 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది.'కన్నప్ప' చిత్రం విష్ణు మంచు కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. తిన్నడు పాత్రలో ఓ గిరిజన యోధుడిగా ఆయన పోషించిన పాత్ర అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంది. ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలను సైతం అందుకుంది. అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌లపై పద్మశ్రీ డా. మోహన్ బాబు నిర్మించగా.. దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ అద్భుతంగా తెరకెక్కించారు. న్యూజిలాండ్‌లోని అందమైన ప్రకృతి దృశ్యాలలో చిత్రీకరించబడిన ఈ చిత్రం విజువల్ వండర్‌గా నిలిచింది. ఈ సినిమాలో మోహన్ బాబు, శరత్‌కుమార్, మోహన్ లాల్, అర్పిత్ రాంకా, ప్రీతి ముకుందన్ వంటి తారాగణం కీలక పాత్రల్లో నటించారు. ప్రభాస్, అక్షయ్ కుమార్ ప్రత్యేక పాత్రలు పోషించడం వల్ల ఈ చిత్రం మరింత ఆకర్షణీయంగా మారింది. వీరి స్పెషల్ అప్పియరెన్స్ సినిమాను అందరి దగ్గరకు తీసుకు వెళ్లింది. కాజల్ అగర్వాల్, మధుబాలా ఇతర ముఖ్యమైన పాత్రలను పోషించారు.విష్ణు మంచు కుమారుడు అవ్రామ్ మంచు నటుడిగా అరంగేట్రం చేయడం, అతని కుమార్తెలు అరియానా, వివియానా ఓ పాటలో నటించడంతో మరింత స్పెషల్‌గా మారింది. స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందరి హృదయాల్ని తాకింది. 'శివా శివా శంకరా' అనే పాట అగ్రస్థానంలో నిలిచింది.

## మూవీ చూస్తుంటే కాలేజ్ డేస్ గుర్తొస్తాయి



శివానీ నాగరం

'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం. తాజాగా శివాని నటించిన సినిమా లిటిల్ హార్ట్స్ ఈ నెల 5వ తేదీన విడుదల అవుతున్న సందర్భంగా శివాని మీడియాతో చిట్ చాట్ చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి నా చిన్నప్పటి స్నేహితుడు. ఆయన ద్వారా 'లిటిల్ హార్ట్స్' ప్రాజెక్ట్ నా దగ్గరకు వచ్చింది. మంచి స్టోరీ ఉంది. విను అని సింజిత్ చెప్పాడు. డైరెక్టర్ సాయి మార్తాండ కథ చెప్పినప్పుడు చాలా బాగా అనిపించింది. ప్రతి క్యారెక్టర్‌ను డిజైన్ చేసిన తీరు బాగా నచ్చింది. అంబాజీపేట మ్యారేజి బ్యాండు మూవీ తర్వాత కొన్ని ఆఫర్స్ వచ్చాయి. కానీ సెలెక్టివ్‌గా వెళ్లాలని వెయిట్ చేశాను. సినిమాను థియేటర్ దాకా వెళ్లి చూడాలంటే అందులో మంచి కంటెంట్ ఉండటం లేదు. అలా కంటెంట్ ఉన్న మూవీ చేయాలనే టైమ్ తీసుకున్నా. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సినిమాలో లవ్ స్టోరీతో పాటు ఎమోషనల్ కంటెంట్ ఉంటుంది. 'లిటిల్ హార్ట్స్' లో అలా కాదు. ఇది కంప్లీట్ లైట్ హార్టెడ్ మూవీ. కాలేజ్ డేస్‌లో ఉండే ఫన్‌తో సాగుతుంది.'లిటిల్ హార్ట్స్' లో కాత్యాయని అనే క్యారెక్టర్‌లో నటించాను. ఈ పాత్ర కోసం ప్రత్యేకంగా సిద్ధమవ్వలేదు. కాత్యాయని క్యారెక్టర్ ప్రేక్షకులు తమతో తాము పోల్చుకునేలా ఉంటుంది. అఖిల్, కాత్యాయని స్నేహం, ప్రేమ చూస్తుంటే మీకు మీ కాలేజ్ డేస్ గుర్తొస్తాయి. మేమూ ఇలాగే ఉండేవాళ్లం అనిపిస్తుంది. కాత్యాయని క్యారెక్టర్ నా లైఫ్ లో కూడా రిలేటబుల్‌గా ఉంది. నేనూ కాలేజ్‌లో యావరేజ్ స్టూడెంట్ నే. స్టూడెంట్ లైఫ్‌లో మనం చేసిన పనులన్నీ 'లిటిల్ హార్ట్స్' చూస్తుంటే గుర్తొస్తాయి. వంశీ నందిపాటి, బన్నీవాస్ ఎంటర్ అయ్యాక, బిగ్గర్ స్కేల్ రిలీజ్ కు తీసుకెళ్తున్నారు. ఓవర్సీస్ లో కూడా మా మూవీ బాగా రిలీజ్ అవుతోంది. నేను డైరెక్ట్‌గా మూవీస్‌లోకి వచ్చాను, నేను వాళ్లలా సోషల్ మీడియాలో దూకుడుగా ఉండలేను. 'లిటిల్ హార్ట్స్' సినిమా ఎంత ఫన్‌గా ఉందో, షూటింగ్ చేసేప్పుడు కూడా అంతే హ్యాపీగా చేశాం. ఎక్కువమంది సేమ్ ఏజ్ గ్రూప్ కాబట్టి అంతా ఫ్రెండ్స్ లా కలిసిపోయాం.'లిటిల్ హార్ట్స్' సినిమాతో నాకు స్కూల్, కాలేజ్ డేస్ గుర్తొచ్చాయి. సమ్మర్ క్యాంప్‌కు వెళ్లిన ఫీల్ కలిగింది. 'లిటిల్ హార్ట్స్' లో మ్యూజిక్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. రాజాగాడికి పాట నా ఫేవరేట్ సాంగ్. ఈ పాటలో నేను, మౌళి కలిసి ఒక హుక్ స్టెప్ చేశాం.ఈ మధ్యలో కొత్త హీరోయిన్స్ చాలా మంది వచ్చి ఉండొచ్చు. అయితే నేను అవన్నీ ప్లాన్ చేసుకోని చూడను. నా దగ్గరకు మంచి అవకాశం వస్తే చేస్తా. థియేటర్, ఓటీటీ అనే తేడాలు చూడాలనుకోవడం లేదు. ఎంత పెద్ద సినిమా అయినా ఓటీటీలోకి రావాల్సిందే. ఓటీటీలో వెబ్ సిరీస్ అవకాశాలు వచ్చినా చేసేందుకు రెడీగా ఉన్నాను. నా మొదటి చిత్రంలో బాగా ఏడ్చేశాను. రెండో సినిమా 'లిటిల్ హార్ట్స్' లో మంచి ఫన్ ఉన్న నవ్వించే క్యారెక్టర్ దొరికింది. ఒక రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ మూవీ చేయాలని అనుకుంటున్నా. నెక్ట్స్ సుహాస్‌తో హే భగవాన్ అనే మూవీలో నటిస్తున్నా. ఇదొక కంప్లీట్ హిలేరియస్ ఎంటర్ టైనర్. ఇప్పటికే గ్లింప్స్ రిలీజ్ చేశాం. షూటింగ్ తుది దశకు చేరుకుంది. ఇవి కాకుండా మరో రెండు చిత్రాలు లైనప్‌లో ఉన్నాయి.

## మార్క్' టైటిల్ గ్లింప్స్ రిలీజ్

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటిస్తున్న 47వ చిత్రానికి 'మార్క్' టైటిల్ ఖరారు చేశారు. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. 'మార్క్' చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్యజ్యోతి ఫిలింస్, కిచ్చా క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సెంథిల్, త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. భారీ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు విజయ్ కార్తికేయా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'మార్క్' సినిమా ఈ క్రిస్మస్ పండగకు పాన్ ఇండియా స్థాయిలో థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. 'మార్క్' సినిమా టైటిల్ గ్లింప్స్ పవర్ ఫుల్ గా ఉండి ఆకట్టుకుంటోంది. మ్యాడ ఆటిట్యూడ రూత్ లెస్, కింగ్...అంటూ మార్క్ పేరులోని అక్షరాలకు డెఫనేషన్ ఇచ్చారు. ఈ గ్లింప్స్ లో అజయ్ మార్కండేయ పాత్రలో కిచ్చా సుదీప్ ను పరిచయం చేశారు. ఆయన క్యారెక్టర్ పేరుతోనే టైటిల్ 'మార్క్' ఉంది. ఈ గ్లింప్స్ కు అజనీష్ లోకనాథ్ అందించిన బీజీఎం ఆకర్షణగా నిలుస్తోంది. కిచ్చా సుదీప్ కెరీర్ లో బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందుతోంది. కిచ్చా సుదీప్, విక్రాంత్, నవీన్ చంద్ర, దీప్షిక, రోహిణీ ప్రకాష్, తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి డీవోపీ శేఖర్ చంద్ర, ఎడిటర్ ఎస్ఆర్ గణేష్ బాబు, కొరియోగ్రాఫీ శోభి పాల్ రాజ్, యాక్షన్ సుప్రీమ్ సుందర్, కెవిన్ కుమార్, సంగీతం అజనీష్ లోకనాథ్.




## కిష్కింధపురి ట్రైలర్ ఆవిష్కరణ

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ చిత్రం థ్రిల్లర్ 'కిష్కింధపురి.' అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్ లాంచ్ చేశారు. 'ఊరికి ఉత్తరాన, దారికి దక్షిణాన పశ్చిమ దిక్కున ప్రేతాత్మలన్నీ పేరు వినగానే తూర్పుకు తిరిగే ప్రదేశం' అనే డైలాగులతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. హీరో, హీరోయిన్ సహా కొంతమంది స్నేహితుల ఆత్మలని అన్వేషిస్తూ సువర్ణ మాయ ఇంటిలోకి వెళ్తారు. అక్కడ వారు ఊహించని భయంకరమైన పరిస్థితులు ఎదురుకావడం మైండ్ బ్లోయింగ్ థ్రిల్ ని అందించాయి. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి ఒక యూనిక్ హారర్ థ్రిల్లర్ ని ప్రజెంట్ చేశారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అదరగొట్టారు. ట్రైలర్ క్లైమాక్స్‌లో అనుపమ పరమేశ్వరన్ కనిపించిన తీరు హైలెట్ గా నిలిచింది.చిన్మయ్ సలాస్కర్ సినిమాటోగ్రఫీ, చైతన్య భరద్వాజ్ సంగీతం థ్రిల్ ని మరింతగా పెంచాయి. సెట్స్ గ్రాండ గా వున్నాయి. విజువల్స్ ఎఫెకట్స్ అద్భుతంగా వున్నాయి. నిరంజన్ దేవరమానే ఎడిటింగ్ షార్ప్ గా వుంది. ఈ చిత్రానికి జి. కనిష్క క్రియేటివ్ హెడ్ దరహాస్ పాలకొల్లు కోరైటర్. మొత్తంమీద ట్రైలర్ కిష్కింధపురిపై అంచనాలని మరింతగా పెంచింది.



# విపత్తుగా ప్రకటించాలి

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నాయి. ఇది ఆకస్మిక విపత్తు కాదని వెల్లడించాయి. వర్షాలువరదలతో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, వచ్చే సీజన్లలో సాగుపై ఈ పరిస్థితి ప్రభావముంటుందని సిపిఐ తెలిపింది. పంజాబ్ కోసం క్రమంగా జరిగే కేటాయింపులకు మించి సహాయ నిధిని అదనంగా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నష్టపోయిన రైతులకు, కుటుంబాలకు సముచిత ప్యాకేజి ప్రకటించాలని కోరింది. జరిగిన నష్టానికి న్యాయం జరిగేలా పరిహారం ఇవ్వాలని సూచించింది. రాబోయే సాగు సీజన్లపై దుష్ప్రభావం తగ్గించేలా తగు చర్యలను తక్షణమే తీసుకోవాలని, విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని, ఇన్‌పుట్ సబ్సిడీ రేట్లు ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఆరోగ్య సేవలను మెరుగు పర్చాలని, వైద్య సామర్థ్యం పెంచాలని, విద్యా సంస్థలు పునరుద్ధరించాలని, సర్వం కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేసింది. ఆపద సమయంతో పంజాబ్ రాష్ట్ర ప్రజలకు అండగా నిలుస్తామని సిపిఐ హామీనిచ్చింది. ముంపుకు గురైన రాష్ట్రాల ప్రజలకు ధైర్యం ఇచ్చేందుకుగాను యుద్ధప్రతిపదికన చర్యలను తీసుకోవాలని, దయతో వ్యవహరించాలని కేంద్రాన్ని సిపిఐ కోరింది. సిపిఐ (ఎంఎల్) కూడా పంజాబ్, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో పరిస్థితిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేసింది. సముచిత పరిహారం, పునరావాసానికి హామీనివ్వాలని, సమగ్ర వరద సహాయ ప్యాకేజి ప్రకటించాలని కోరింది. హిమాచల్ ప్రదేశ్ సహా హిమాలయ రాష్ట్రాల్లో పరిస్థితి ప్రమాదకరంగా మారిందని, జమ్మూలో తావి నది ఉధృతంగా ప్రవహిస్తోందని సిపిఐ(ఎంఎల్) పేర్కొంది. పర్యావరణంలో మార్పులు, మంచు పర్వతాలు కరిగి వరదలు రావడం, తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, ముందస్తు ప్రణాళికలు లేని మౌలిక వసతుల ప్రాజెక్టులు వంటి వాటి ప్రభావాన్ని అధ్యయనం చేయడం కోసం ఉన్నత స్థాయి శాస్త్రీయ కమిషన్ ఏర్పాటు చేయాలని, సుస్థిర ప్రణాళికలు తక్షణమే రూపొందించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. పంజాబ్‌లో 23 జిల్లాలు ముంపునకు గురయ్యాయని, 14 లక్షల మంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఆహార కొరత, సరఫరా గొలుసులకు ఆటంకాలు, ద్రవ్యోల్బణంపై ఒత్తిడి లేకుండా ఉండేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్) డిమాండ్ చేసింది.

### విపత్తుల (సవరణ) చట్టం వెనక్కి : ఎఐకెఎస్

రాజ్యాంగబద్ధ విధులను బీజేపీ ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేస్తుండటం సిగ్గుచేటని అఖిలభారత కిసాన్ సభ (ఏఐకేఎస్) అధ్యక్షుడు రాజన్ క్షీర సాగర్, ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. ఉత్తర రాష్ట్రాలను వరదలు ముంచెత్తడంపై ఆందోళన వ్యక్తంచేశారు. ఈ పరిస్థితిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముంపు ప్రాంతాల్లో సముచిత సహాయక చర్యలు లేకపోవడాన్ని దుయ్యబట్టారు. చట్టబద్ధంగా బాధితులకు సముచిత పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విపత్తు నివారణ (సవరణ) చట్టం 2025ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, బాధిత రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయింపులు సముచితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిహారానికి సంబంధించిన నిబంధనలను సవరించాలని, మరణాలకు రూ.25 లక్షలు, ప్రతి హెక్టారు పంట నష్టానికి రూ.50వేలు చొప్పున, వ్యవసాయ సామగ్రికి సముచితంగా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈర్షావాది, వయనాడ్, జోషిమఠ్, ధరాలీ సహా గతంలో విపత్తులప్పుడు బాధితులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని, విపత్తుల సమయంలో సమర్థ సేవలు అందించేలా స్థానిక ప్రభుత్వ వ్యవస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ధి కోసం జాతీయ విపత్తులను వాడుకోవడాన్ని మోదీ ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు. రాజకీయ పార్టీలతో అనుబంధానికి అతీతంగా పౌరులందరినీ కాపాడే రాజ్యాంబద్ధ ధర్మానికి కట్టుబడ లేకపోతే మానవాళి కష్టాలు పట్టవని, ప్రజల సంక్షేమం కంటే కార్పొరేట్ ప్రయోజనాకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తేలిపోతుందని రాజన్ క్షీరసాగర్, రావుల వెంకయ్య పేర్కొన్నారు.

## విధుల్లో చేరిన లెఫ్టినెంట్ జనరల్ హార్పల్ సింగ్



ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల శాఖా సలహాదారుడిగా నియమితులైన లెఫ్టినెంట్ జనరల్ కల్నల్ హార్పల్ సింగ్ బుధవారం విధుల్లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసేందుకు రూపొందించిన ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ నిమిత్తం బుధవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి అదిత్యా దాస్ నాథ్,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్ లతో పాటు ఇ. ఎన్.సి లు అంజద్ హుస్సేన్, శ్రీనివాస్, రమేష్ బాబు లను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. సివిల్ ఇంజినీరింగ్ లో పట్టభద్రుడైన లెఫ్టినెంట్ జనరల్ హార్పల్ సింగ్ టన్నెల్ నిర్మాణ రంగంలో అపార అనుభవం గడించిన దృష్ట్యా ఆయనను ఈ శాఖలో నియమించిన విషయం విదితమే.

## అమలులోకి (మొదటి పేజీ తరువాయి)

5 శాతం జిఎస్‌టి వసూలు చేస్తారు. అన్నిరకాల వ్యక్తిగత, ఆరోగ్య ,టర్మ్ జీవితబీమా పాలసీలపై జిఎస్‌టి నుండి మినహాయింపు లభించింది. అదేవిధంగా 33 ప్రాణాధార ఔషధాలపై జిఎస్‌టిని మినహాయించి శూన్యస్థానానికి తెచ్చారు. రెండురోజులు జరిగే ఈ కౌన్సిల్ సమావేశంలో బుధవారం మొదటిరోజు సుదీర్ఘంగా పదిన్నర గంటలసేపు చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. కౌన్సిల్ ఛైర్మన్, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ పత్రికాగోష్ఠిలో ఈ విషయం చెప్పారు. రైతులు,పేదలు,సామాన్యులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం చేశామన్నారు. జిఎస్‌టి దాఖలు విధానాన్ని కూడా సరళతరం చేస్తామన్నారు. జిఎస్‌టి పన్నుల హేతుబద్ధీకరణకు అన్ని రాష్ట్రాల ప్రతినిధుల ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకున్నట్లు జిఎస్‌టి కౌన్సిల్ మంత్రుల కమిటీ ఛైర్మన్, బీహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌధురి చెప్పారు. ప్రస్తుతం అమలులో ఉన్న 5,12,18,28 శాతాల శ్లాబులస్థానంలో సెప్టెంబరు 22 నుండి 5 శాతం, 18 శాతం పన్నులు అమలులోకి వస్తాయి. షాంపూలు, టాల్కం పౌడర్లు, టూత్‌పేస్టులు, టూత్ బ్రష్షులు, ముఖానికి రాసుకునే పౌడర్లు, సబ్బులు, తలకు రాసుకునే నూనెలు వంటి వస్తులపై ప్రస్తుతం వసూలు చేస్తున్న 18 శాతం పన్నును కూడా ఐదూశాతం పన్ను కేటగిరీలోకి చేర్చే అవకాశాలున్నాయి. పేదలు, సామాన్యులు నిత్యం ఉపయోగించే వస్తువులపై ఐదూశాతం పన్ను ఉంటుందని, చాలా వరకూ వీరు వాడేవస్తులకు ఎక్కువ మినహాయింపులు ఇచ్చామని చెప్పారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గుట్కా,పాన్‌మసాలా, సిగరెట్ వంటివాటిపైన, 350 సిసి దాటిన వాహనాలు సహా ఇత ర విలాస వస్తువులపైన 40 శాతం జిఎస్‌టి విధించినట్లు చె ప్పారు. త్రిచక్ర వాహనాలపైన, 350 సిసికి కంటే తక్కువ సామర్థ్యం ఉన్న వాహనాలపైన 18 శాతం వసూలు చేస్తారు. సంస్కరణల త ర్వాత కూడా రాష్ట్రాల ఆదాయాలకు రక్ష ణ ఇవ్వాలని ఆర్థికమంత్రులు కేంద్రాన్ని కోరారు. పశ్చిమ బెంగాల్ ఆర్థికమంత్రి చంద్రిమా భట్టాచార్య మాట్లాడుతూ, జిఎస్‌టి పన్నుల హేతుబద్ధీకరణవల్ల రూ.47,700 కోట్లు నష్టం రాష్ట్రాలకు ఆదాయ నష్టం జరుగుతుందని చెప్పారు. ఉత్తర ప్రదేశ్ ఆర్థికమంత్రి సురేశ్ ఖన్నా మాట్లాడుతూ, తక్కు వ ధరలున్న నిత్యావసర వస్తువులపై తక్కువ పన్ను వసూలు చేస్తారన్నారు. సాధారణంగా ప్రజలు రోజువారీ ఎక్కువగా ఉపయోగించే వస్తువులపై పన్నుల్లో కోతవిధించాలన్న ప్రతిపాదనపై దృష్టిసారించి నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం, పాలు, నె య్యి, ఫ్రూట్ జెల్లీలు, జామ్, మాంసం, 20 లీటర్ల త్రాగునీరు డబ్బాలు, చిరుతిళ్ళు, కొబ్బరినీళు, బెబరేజ్ మిల్క్, ఐస్‌క్రీమ్, బిస్కట్లు, కార్న్‌ఫ్లాక్స్ వంటి వస్తువులు, ఔషధాలు దగ్గర నుండి దుస్తులు, కొన్నిరకాల చెప్పుల ధరలు తగ్గుతాయి. వీటి దేశీయ కొనుగోళ్ళు భారీగా పెరగడంతోపా టు అమెరికా సుంకాల దెబ్బ నుండి ఆర్థికవ్యవస్థకు ఉపశమ నం కలిగించే ప్రయత్నాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్న ట్లు నిర్మలాసీతారామన్ చెప్పారు. ఈ నిర్ణయం ప్రకారం పైన పేర్కొన్న నిత్యావసర వస్తువులను ప్రస్తుతం ఉన్న 18 శాతం నుండి ఐదూశాతం శ్లాబుకు తగ్గింది. రూ.2,500ల ఖరీలు వరకూ ఉండే చెప్పులు, దుస్తులను ఐదూశాతం జిఎస్‌టి కేటగిరీలోకి వచ్చాయి. ప్రస్తుతం రూ.1000 వరకు ధర పలికే దుస్తులు, చెప్పులపై మాత్రమే ఐదూశాతం పన్ను వసూలు చేస్తున్నారు. రూ.1000 దాటితే 12 శాతం జిఎస్‌టి పడుతోంది. టూత్‌పేస్ట్, పిల్లలు పాలుతాగే బాటిల్స్, టేబుల్‌పై పెట్టుకునే చిన్న వస్తువులు, వంటింటి సామాగ్రి, గొడుగులు, వంటసామ్రతలు, సైకిళ్ళు, వెదురుతో తయారు చేసిన ఇంటి సామాగ్రి, దువ్వెనలు వంటివాటిపై ఇప్పటివరకూ వసూలు చేస్తున్న 12 శాతం పన్నును తగ్గించి వాటిని ఐదూశాతం పన్ను కేటగిరీలోకి చేరాయి. అదేవిధంగా పెట్రోలు, ఎల్‌పిజి, 1200 సిసి కంటే తక్కువ సామర్థ్యం ఉన్న సిఎన్‌జివాహనాలకు, 4000 మిమీ పొడుగుకంటే తక్కువ, 40000 మి.మీ పొడుగు ఉండే 1500 సిసి గల డీజిలు వాహనాలకు ప్రస్తుతం వసూలు చేస్తున్న 28 శాతం పన్నును 18 శాతం కేటగిరీలోకి తెచ్చారు. 350 సిసిలోపు ఉన్న మోటారు సైకిళ్ళతోపాటు ఎ.సి, డిష్‌వాషర్స్, టీవీలు వంటి ఎలక్ట్రానిక్ వినియో గ వస్తువులు 18 శాతం పన్ను కేటగిరీలోకి వచ్చాయి. 1200,1500 సిసి కంటే ఎక్కువగా ఉండే, 4000 మి.మీ కంటే ఎక్కువ పొడవు ఉండే అన్ని పెట్రోలు, డీజిలు ఆటోమొబైల్స్ పైన, 350 సిసి కంటే ఎక్కువ సామర్థ్యంగల మోటారు బైక్స్, వ్యక్తిగతంగా ఉపయోగించుకునే చి న్న విహార నౌకలు, వ్యక్తిగతంగా ఉపయోగించుకునే ఎయిర్‌క్రాఫ్టులు, స్టేషన్ వేగన్స్, రేసింగ్ కార్లు, స్మోకింగ్ పైపులు వంటి అనేక విలాస వస్తువులపై ఇకమీదట 40 శాతం పన్ను విధిస్తారు.

## మమ్మల్ని చంపుతోంది (మొదటి పేజీ తరువాయి)

బుధవారం ట్రంప్ 'ద స్కాట్ జెన్నింగ్స్ రేడియో షో'కు టెలిఫోన్ ద్వారా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు మూడూ అనేక సంవత్సరాలుగా అధిక సుంకాలభారం మోపి అమెరికా నుండి ధనాన్ని పిండుకుంటున్నాయని, అమెరికాను చంపుకుతింటున్నాయని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇతర దేశాలకంటే టారిఫ్‌లే ఉత్తమమని, వాటిని విధించడంవల్లనే దేశాలు లొంగివచ్చాయన్నారు. ''ప్రపంచంలో ఏ మానవుడికంటే కూడా టారిఫ్‌లే ఉత్తమమైనవి, ఇప్పు డు మేం సుంకాలు విధించడంవల్ల, వారు సుంకాలు తగ్గించుకుంటున్నారు, ప్రపంచంలో అత్యధికంగా సుంకాలు విధించేది భారతదేశమే, ఇంకా మీకు తెలుసా? వారు ఇప్పుడు సుంకాలు లేవంటున్నారు, ఇంకెంతమా త్రం సుంకాలు ఉండబోవని నాకు ఆఫర్ ఇస్తున్నారు, అందువల్ల మేం ఇకమీదట ఆర్థికంగా చాలా బలోపేతం అవుతాం'' అని చెప్పారు. వివిధ దేశాలపై ఇష్టానుసారంగా సుంకాలు విధించే చట్టబద్ధ అధికారం ట్రంప్‌కు లేదని, అది న్యాయవిరుద్ధమని ఫెడరల్ అప్పీల్ కోర్టు ఇటీవల జారీ చేసిన ఉత్తర్వు గురించి ప్రశ్నించినప్పుడు, ట్రం ప్ తనను సమర్థించుకుంటూ, ఈ కోర్టు కేసును ఇతర దేశాలు ప్రేరేపించినవే ఎందుకంటే వారు న్యాయస్థానాన్ని ఒక అవకాశంగా తీసుకుని మా నుండి ప్రయోజం పొందాలనుకుంటున్నారు, ఇంకెంతమా త్రం వారు మానుండి ప్రయోజనాలు పొందలేరు'' అని ట్రంప్ హెచ్చరించారు. ఆ తర్వాత ఆయన వైట్‌హౌస్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ, ''భారతదేశంలో అమెరికా చాలా బాగా కలిసిపోతోంది, ఆ దేశంతో సంబంధాలు బాగున్నాయి, కానీ, మా రెండు దేశాల మధ్య సం బంధాలు అనేక సంవత్సరాలుగా ఏకపక్షంగానే ఉన్నాయి, నేను అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా మార్పులు వచ్చాయి, భారీగా సుంకాలు విధించాను, ఇప్పుడు మేం భారతదేశంలో బాగా కలిసిపోయాం'' అని టారిఫ్‌లపై ఒక ప్రశ్నకు సమాధానంగా ట్రంప్ చెప్పారు. అనేక సంవత్సరాలుగా భారత్—అమెరికా మధ్య వాణిజ్య సంబంధాలు ఏకపక్షంగా కొనసాగుతున్నాయి, వారు మా నుండి భారీగా సుంకాలు వసూలు చేసుకుంటున్నారు, వారే మా దేశానికి భారీ ఎత్తున ఎగుమతులు చేసి లాభం పొం దుతున్నారు తప్ప, మేం భారతదేశంలో చేస్తున్న వ్యాపా రం చాలా తక్కువ, ఆ దేశానికి అమెరికా చేస్తున్న ఎగుమతులు చాలా చాలా తక్కువ, వారు మా వస్తువులను దిగుమతి చేసుకున్నందుకుగాను భారీగా సుంకాలు వసూలు చేస్తున్నారు, ప్రపంచంలో అన్నిదేశాలకంటే ఈ సుంకాలు చాలా ఎక్కువ, మేం వారితో తక్కువ వ్యాపారం చేసినాగానీ వారు మాతో వ్యాపారం కొనసాగిస్తున్నారు ఎందుకంటే మేం ఇప్పటివరకూ తెలివితక్కువవాళ్ళలాగా ఉండిపోయి వాళ్ళ దగ్గర నుండి ఎక్కువ టారిఫ్‌లు వసూ లు చేయలేదు కాబట్టే'' అని ట్రంప్ విమర్శించారు. భారతదేశం మానుండి నూటికి నూరుశాతం టారిఫ్‌లు వసూ లు చేస్తోంది'' అన్నారు. భారతదేశం ఇప్పుడు సుం కాల్లో కోతలు విధించి అమెరికాకు ఆఫర్ ఇచ్చిందని సోమవారంనాడు ట్రంప్ చెప్పారు. కానీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రం అమెరికాతో తాము రాజీపడే ప్రశ్నేలేదని అంటున్నారు. రైతులు, చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల విషయంలో రాజీపడేదిలేదని మోదీ అంటున్నారు.




Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com